సమావేశము - II
వాల్యూము - IV
నెం. 6

వెల : రూ. 11-50
28నవంబరు,2014
శుక్రవారము,
(శక సం. 1936,
అగ్రహాయనం - 7)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### విషయ సూచిక

1. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు ... 01

2. 2014, తెలంగాణ ద్రవ్య వినియోగ బిల్లు (2014/ ఎల్. ఎ.బిల్లు నెం. 3) ... 01
(ఆమోదించబడినది)

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

### [రెండవ సమావేశము - పదునెనిమిదవ రోజు]

శుక్రవారము, నవంబరు 28, 2014

[సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది]

[గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు]

MR. SPEAKER: All the Papers are deemed to have been laid on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు**

(1) A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Fiscal Responsibility and Budget Management Act, 2005.

(2) A copy of the Report of the Comptroller and Auditor General of India (General and Social Sector) Report No.1 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(3) A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) Report No.2 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(4) A copy of the Report of the Comptroller and Auditor General of India (Economic Sector) Report No.3 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(5) A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) Report No.4 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(6) A copy of the Report of the Comptroller and Auditor General of India (Public Sector Undertakings) Report No.5 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

(7) A copy of the Report of the Comptroller and Auditor General of India (Local Bodies) Report No.6 of 2014 as required under Article 151(2) of the Constitution of India.

**ప్రభుత్వ బిల్లు**

**2014, తెలంగాణ ద్రవ్య వినియోగ బిల్లు**
**(2014/ఎల్.ఎ.బిల్లు నెం.3)**
**(ఆమోదించబడినది)**

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE AND PLANNING): Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2014."

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2014."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SRI EATALA RAJENDER (MINISTER FOR FINANCE AND PLANNING): Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2014 be taken into consideration."

MR. SPEAKER: Motion moved.

Now discussion on the Bill.

మిస్టర్ స్పీకర్: ఈ రోజు సభా వ్యవహారాలను సజావుగా నడిపించుకోవాలి. అన్ని పార్టీలు కూడా సమయ పాలన పాటించాలి. కాంగ్రెస్ పార్టీకి 40నిమిషాలు, టిడిపి పార్టీకి 30 నిమిషాలు, టిఆర్ఎస్ పార్టీకి 20, బిజెపి పార్టీకి 15 నిమిషాలు, వైఎస్ఆర్ పార్టీకి 10నిమిషాలు, సిపిఎం పార్టీకి 5 నిమిషాల సమయం, ఈ విధంగా జరిగితేనే అనుకున్న విధంగా బిజినెస్‌ను కంప్లీట్ చేసుకోగలము. అన్ని పార్టీలు కూడా సమయ పాలన పాటించి వలసిందిగా గౌరవసభ్యులకు, గౌరవపార్టీలకు సూచన.

శ్రీ ఈ. దయాకర్ రావు (పాలకుర్తి): అధ్యక్షా, మాకు బడ్జెట్‌లో మాట్లాడే అవకాశం కల్పించలేదు, కావున ఈ విషయంలో అయినా మాకు గంటన్నర సమయం కేటాయించే ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను.

శ్రీ టి. హరీశ్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి): బడ్జెట్‌లో తెలుగుదేశం పార్టీ లేకపోవడం, ఆ పార్టీ తమకు తాముగా పాల్గొనకపోవడం అది వారి ఇష్టం మీద ఆధారపడుతుంది, నిన్న రాత్రి 1.30 సమయం వరకు సభ జరిగింది, ప్రతి సభ్యుడికి, అనుమానాలు నివృత్తిచేసే విధంగా మంత్రులందరూ ఉండి రాత్రి 1.00 వరకు సభ జరిగింది. సభ జరగొద్దనేది మా ఉద్దేశ్యం కాదు, మరల మధ్యాహ్నం 2.00 గంటలకు కౌన్సిల్‌లో కూడా అప్రాపియేషన్ బిల్లును పాస్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈ రోజు 12.00 గంటల వరకు సభలో మనం మాట్లాడం, 12.00 గంటలనుండి 1.00 వరకు ప్రభుత్వ సమాధానాలు, 1.00 గంటల నుండి 1.30 వరకు క్లారిఫికేషన్లు చేసుకున్నట్లయితే మళ్లీ మధ్యాహ్నం రెండు గంటలకు కౌన్సిల్ బిల్లును పాస్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వం ఎంత భాగా చర్చిస్తుందన్న విషయం నిన్న రాత్రి 1.00 వరకు చర్చ జరిగిన దానిని బట్టి తెలుసుకోవచ్చు. నాకు వేరే ఉద్దేశ్యం ఏమీ లేదు, కనుక గౌరవ సభ్యులందరూ మధ్యాహ్నం12.00 వరకు సభ ముగిసే విధంగా కోఆపరేట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దయాకర్ గారూ మీకు సమయం ఇస్తాము, ఈ బిల్లు ప్రాధాన్యత, రెండవ సభకు వెళ్లవలిసిన అవసరం....

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, ఒకటే విషయం భేషజాలు అవసరం లేదు. ఈ రోజు ఎట్టి పరిస్థితులలో సాయంత్రం 4.00 –5.00 గంటలల లోపు ఈ బిల్లు కౌన్సిల్‌లో పాస్ చేసుకొని, గవర్నర్ గారికి సమర్పించాలి, ఇది కాన్స్టిట్యూషనల్ మ్యాండేటరి. రేపు కూడా చర్చించుకునే సమయం ఉంది, మధ్య రాత్రి వరకు కూర్చోని చర్చించండి. ఈ రోజు చివరి రోజని మీరే బిఎసిలో నిర్ణయించడం జరిగింది అధ్యక్షా. ఈరోజే ఖచ్చితంగా బిల్లు కౌన్సిల్‌కు వెళ్లాల్సిన అవసరం ఉన్నది. వీలైనంతవరకు సమయాన్ని అడ్జస్ట్ చేయండి. Let us continue with the dicscussion.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూర్‌నగర్): అధ్యక్షా, నూతనంగా ఏర్పడిన తెలంగాణాలో మొట్టమొదటి బడ్జెట్ సమావేశాలలో అప్రాపియేషన్ బిల్లు పై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యావాదాలు. ఇది ఒక చారిత్రాత్మక ఘట్టం. తెలంగాణా నూతన బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు గారికి, ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ గారికి శుభాకాంక్షలు. అప్రాపియేషన్ బిల్లు అయినా ఫైనాన్స్ బిల్లు అయినా ఆర్థిక అంశాలతో సమన్వయం కలిగి ఉంటాయి.

తెలంగాణ రాష్ట్ర బిల్లులో, తెలంగాణా ఏర్పాటులో కొన్ని కీలకమైన ఫైనాన్షియల్ విషయాలు ఉన్నందున వాటిని మొదటగా సభ దృష్టికి తెస్తాను. ప్రత్యేక తెలంగాణా రాష్ట్రఏర్పాటులో కీలకపాత్ర వహించిన ఆనాటి కాంగ్రెస్ అధ్యక్షురాలు, యూపిఏ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ గారు నేను చెప్పే ఈ చారిత్రాత్మక అంశాలలో కీలకపాత్ర వహించారు. తెలంగాణా బిల్లు, డ్రాఫ్ట్ రూపొందించే సంప్రదింపుల కమిటీ విషయంలో ప్రత్యక్షంగా పాల్గొన్నాను. హైదరాబాద్ విషయంలో ఎటువంటి ఆర్థిక ఆంక్షలు లేకుండా తెలంగాణా ఏర్పాటుకు తుది నిర్ణయం శ్రీమతి సోనియా గాంధీ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ నగరం, చుట్టుప్రక్కల ప్రాంతాలు మాత్రమే అభివృద్ధి జరిగినందున హైదరాబాద్‌ను తెలంగాణాకు ఇవ్వడం భావ్యం కాదని సీమాంధ్రులు ఎంతగానో అడిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టుప్రక్కల

ప్రాంతాల నుంచే వచ్చే వాటానే అధికంగా ఉన్నదని, సింహ భాగముని ఎంత తీవ్రంగా వినిపించినా, ఉమ్మడి రాజధాని ఉన్నంతకాలం హైదరాబాద్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ఉంచాలని విజ్ఞప్తి చేసినా, హైదరాబాద్ నగరానికి ఎటువంటి ఆర్థిక ఆంక్షలు లేకుండా తెలంగాణాకు కేటాయించిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగారిదే అని సభకు సవినయంగా తెలియజేస్తున్నాను.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఒక పొలిటికల్ క్యాపిటల్, ఇండస్ట్రియల్ క్యాపిటల్, ఎడ్యుకేషనల్ క్యాపిటల్, బిజినెస్ క్యాపిటల్. హైదరాబాద్ సిటి ఒక గ్రోత్ విజన్. మనందరికి తెలుసు హైదరాబాద్ ప్రపంచంలోనే ఫైనాన్షియల్‌పవర్ హౌస్. శ్రీమతి సోనియా గాంధీ గారు హైదరాబాద్ చుట్టు ప్రక్కల ప్రాంతాల రెవిన్యు పూర్తిగా హైదరాబాద్‌కు చెందే విధంగా చేశారు. ఈ రోజు మన తెలంగాణా ప్రభుత్వం లక్షకోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టడానికి హైదరాబాద్ తెలంగాణాలో ఉండటమే కారణం. 13 జిల్లాల సీమాంధ్రులు తీవ్రంగా తెలంగాణను వ్యతిరేకించినప్పటికి కాంగ్రెస్ పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. ఆస్తుల, అప్పుల విషయంలో జనాభ ప్రాతిపదికన ఆంధ్రకు 58శాతం, తెలంగాణ కు 48శాతం కేటాయించింది. విద్యుత్ విషయంలో ఏ, ఏప్రాంతంలో వినియోగం ఎంతఉన్నదనే ఆలోచనతో చివరి 5రోజుల్లో వినియోగాన్ని ఏవరేజ్‌గా తీసుకొని తెలంగాణాకు ఇబ్బందులు కలుగకూడదని తెలంగాణకు 54శాతం, ఆంధ్రకు 46శాతం విద్యుత్‌ను కేటాయించిన విషయం సభ్యులందరికి మరొకసారి గుర్తుచేస్తున్నాను. స్వతంత్ర భారతదేశంలో ఎన్నో రాష్ట్రాలు విడిపోయాయి. కానీ, ఒక రాష్ట్రంలో ఉత్పత్తి జరిగే విద్యుత్‌ను వేరే రాష్ట్రానికి కేటాయించడం ఇదే మొదటిసారి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రభుత్వ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల నుంచి, ప్రభుత్వంతో పిపిఏలు కుదుర్చుకున్న విద్యుత్ సంస్థల నుండి, సెంట్రల్ జనరేటింగ్‌లో వచ్చే వాటా విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడున్న చట్టపరంగా తెలంగాణకు 54శాతం వచ్చే హక్కును తెలంగాణ బిల్లులో ముందు చూపుతో పొందుపర్చడం జరిగింది. ఈ విధంగా ఏర్పాటుచేసినప్పటికి తెలంగాణాలో విద్యుత్ సమస్యలు వస్తే వారు సొంతంగా విద్యుత్ యూనిట్‌లను స్థాపించడం కష్టం అవుతుందనే భావనతో బిల్లులోనే ఎన్‌టిపిసి ద్వారా తెలంగాణాలో రూ.20వేల కోట్ల పెట్టుబడితో 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలని చేయడానికి చట్టసార్థకత కలిపించిన ఘనత మా కాంగ్రెస్ పార్టీదే అని మనవి చేస్తున్నాను. తెలంగాణా బిల్లులో 13వ షెడ్యూల్‌లో కేంద్రం డబ్బుతో తెలంగాణాలో ఒక ట్రైబల్ యూనివర్సిటి, ఒక హార్టికల్చర్ యూనివర్సిటిని ఏర్పాటుచేయాలని పొందుపర్చడం జరిగింది.

ఖమ్మం జిల్లాలో సెయిల్ ద్వారా ఒక ఇంటిగ్రేటడ్ స్టీలు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని, రైల్వే ద్వారా తెలంగాణాలో ఒక రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేయాలని, తెలంగాణలో రైల్ కన్టెక్టివిటిని పెంచాలని, ఎన్‌హెచ్ఏఐ ద్వారా తెలంగాణాలో మరియు తెలంగాణనుండి వేరే రాష్ట్రాలకు రోడ్ కన్టెక్టివిటిని మెరుగుపరచాలని బిల్లులో పేర్కొనడం జరిగింది. తెలంగాణా బిల్లులోని 19వ షెడ్యూల్‌లో ఇండస్ట్రీలకు ఫైనాన్షియల్ ఇన్సెంటివ్స్, ఇతర ప్రోత్సాహకాలు ఇవ్వాలని పొందుపర్చడంవల్లనే నిన్నటి ఇండస్ట్రియల్ బిల్లులో తెలంగాణాలోని ఇండస్ట్రీస్‌కు 100శాతం ఇన్‌కమ్ టాక్స్ , సెంట్రల్ ఎక్సైజ్ బెనిఫిట్, ఇన్వెస్ట్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వడం జరిగింది. అప్రాప్రియేషన్ బిల్లుపై గౌరవ ఫైనాన్స్ మంత్రిగారికి ఒక రిక్వెస్ట్ ఏమనగా మీరు గత సంవత్సరం గణాంకాలు ఏమీ కూడా ఇవ్వలేదు. There is no basis for us to compare the early year figures. రాష్ట్రం విడిపోయినందు వలన ఏప్రిల్-మే మాసాల్లో మీకు ఇబ్బంది ఉండవచ్చు. కానీ, ట్రెజరీస్ పూర్తయిన తరువాత ఈ రోజు నవంబర్ 8వ తేది, మీరు గత నెల వరకైనా ఎంత మన రెవిన్యు, బారోయింగ్, సెంట్రల్‌రెవిన్యు వివరాలు ఇచ్చినట్లయితే ఈ చర్చ ఇంకా బాగుండేదని భావిస్తున్నాను.

ఈ రోజు ప్రవేశ పెట్టిన అప్రాపియేషన్ బిల్లును కాంగ్రెస్ శాసనసభా పక్షం వ్యతిరేకిస్తుంది. రూ. ఒక లక్ష కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికి ముఖ్యమంత్రిగారు గానీ, ఆర్థికమంత్రి గారు గానీ, దానిపైన రియాలిస్టిక్‌గా, లోతుగా పరిశీలించినట్లు నాకు అనిపించడం లేదు. మీరు బడ్జెట్‌లో ప్రవేశపెట్టిన కొన్ని అంకెల గురించి మాట్లాడుతాను. మీరు 1,00,637కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెడితే ప్లాన్ ఎక్స్‌పెండీచర్ కింద రూ.48,600కోట్లు, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండీచర్ కింద సుమారు 52వేల కోట్లు కేటాయించినట్లు తెలియజేశారు. రెవిన్యు సైడ్‌లో టాక్స్ మరియు నాన్ టాక్స్ రెవిన్యు 10నెలలకు 48వేలకోట్లు వస్తాయాని అంచనా వేశారు. సెంట్రల్ టాక్స్‌లో షేర్ ద్వారా రూ.9700కోట్లు వస్తుందని అంచనా వేశారు. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్-ఇన్-ఏయిడ్ సుమారు రూ.21వేల కోట్లు వస్తుందని మీరు చూపడం జరిగింది.

**10.15 ఉ.** కేంద్రం నుంచి కూడా గ్రాంటు-ఇన్-ఎయిడ్ సుమారు, రూ. 21 వేల కోట్లు చూపారు. పెద్ద స్థాయిలో ఫిస్కల్ డెఫిసిట్ పెట్టుకుంటూ, ఎస్టిమేట్ వేశారు. 4.79 పర్సెంటు పెట్టుకుని

17390 ఫైనాన్సియల్ డెఫిషిట్ ఈ బిల్లులో వుంది. గౌరవ ఆర్థిక మంత్రిగారు గ్రాంటు-ఇన్-ఎయిడ్ ఈ లెక్కలు అర్థం కాలేదు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 2012-13లో 7600 కోట్లు , ఉమ్మడి రాష్ట్రంలో 2013-14 లో8 వేల తొమ్మిదిన్నర కోట్లు. ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో 2014-2015 లో రెండు రాష్ట్రాలకు కలిపి, ఈ ఫిగరు రు. 10వేల కోట్లు మించె అవకాశం వుంటుందని. ఆర్థిక నిపుణులు, ఎవరూ అనుకోవడం లేదు . ఈ అంచనాల ప్రకారం తెలంగాణ ప్రభుత్వానికి 10 రోజులకు ఇచ్చే గ్రాంటు-ఇన్-ఎయిడ్ Approximate గా ఫైనాన్షియల్ ఎక్సుపోర్ట్సు రూ.412 కోట్లు. సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్, గతంలో నేరుగా శాఖలకు పోయేది. కేంద్ర ప్రభుత్వం పద్ధతి మార్చి, ఈ రోజు రాష్ట్ర బడ్జెట్‌కు పంపించింది. గత సంవత్సరం లెక్కలు చూసినప్పుడు, 2012-2013, 2013-2014 చూసినప్పుడు, ఈ ఆర్థిక సంవత్సరంలో నేను వేసిన అంచనాల మేరకు 5 వేల కోట్లు సెంట్రల్లి స్పాన్సర్డ్ స్కీమ్సు ద్వారా వస్తుంది. తెలంగాణా రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం నుంచి గ్రాంటు-ఇన్-ఎయిడ్ నాలుగు కోట్లు వస్తుంది, మొత్తం 9200 కోట్లు వస్తుంది. ఏవిధంగా ఆర్థిక మంత్రి 21 వేల కోట్లుగా అంచనా వేశారో మాకు అర్థం కాలేదు. బడ్జెట్ వివరాలలో బారోయింగ్సు కూడా చాలా ఎక్కువ చూపారు. నేను, జీడిపి లెక్కలు తీసి చూస్తే, మూడు పర్సెంటుకు , దాని పరిమితి చూస్తే,11 కోట్లు వచ్చింది. టోటల్ బారోయింగ్సు under FRBM Act 11 వేలు కోట్లు అంత కంటె ఎక్కువ ఫిగరు చేస్తామని చెప్పడం జరిగింది. ఆర్థికమంత్రిగారు బడ్జెట్‌స్పీచ్‌లో చాలా వివరంగా చెప్పారు. The Budget Estimations are contingent on the State Government realizing the ambitious Additional Revenue Mobilization targets and receipt of the Budgetary Grants from Government of India. మరి నా అభిప్రాయంలో, రెవిన్యూ అంచనాలు, బారోయింగ్సు, టార్గెట్స్ అంచనాలు తెలంగాణాకు కేంద్రం నుంచి వచ్చే నిధులుగాని, అంచనాలు గాని, దూరంగా వున్నాయనిపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ 10 నెలలు , రెండు జూన్ నుంచి 31 మార్చి వరకు ట్యాక్సు , నాన్‌ట్యాక్సు రెవిన్యూ కలిపి 48 కోట్లు వస్తున్నట్లు అంచనా వేశారు. పత్రికల ప్రకారం 31 సెప్టెంబరు వరకు కేంద్రం నుంచి వచ్చిన మొత్తం, ట్యాక్సు, నాన్ ట్యాక్సు 15.12 కోట్లు. చివరి మాసాల్లో పెరిగినా, ఈ 5 నెలల్లో 20-22 కోట్లు వచ్చినా, Expected revenue 48 కోట్లు అయితే మా అంచనాల్లోసుమారు 10 వేల కోట్లు తగ్గవచ్చు. రాష్ట్రానికి ఈ సంవత్సరం సెంట్రల్ సేల్స్ ట్యాక్సు రియింబర్సుమెంటు కింద 2-3 వేల కోట్లు వచ్చే అవకాశం వుంది అది కూడా గ్యారంటి లేదు. నేను బడ్జెట్ డాక్యుమెంటు చూసినప్పుడు ఆశ్చర్యపోయాను. గత కాంగ్రెసు ప్రభుత్వంలో రిసోర్సెస్ మొబిలైజెషన్ కింద ఎప్పుడు భూములు అమ్మినా, TRS వారు నిరసన తెలియచేశారు. మొట్టమొదటి బడ్జెట్‌లో TRS వారు హైదరాబాదులో గవర్నమెంటు ల్యాండ్సు ద్వారా రు.6500 కోట్లు బడ్జెట్ సమకూర్చే విధంగా ఏర్పాటు చేయడం ఆశ్చర్యకరం. ప్రస్తుతం మనం నవంబరు చివరి వారంలో వున్నాము. అంటె, నాలుగు నెలలు వున్నాయి. భూములను ఐడెంటిఫై చేసి, అడ్వర్టయిజ్ చేసి, టెండర్సు వేసి, వాటిని అమ్మి రూ.6500 కోట్లు ఆదాయం ఆర్జించడం సాధ్యమేనా? ప్రభుత్వానికి ఎట్లా పంపిస్తున్నారో అర్థం కావడం లేదు. గ్రాంటు-ఇన్-ఎయిడ్ గత 3-4 సంవత్సరాలలో లెక్కలు చూస్తే, ఈ సంవత్సరం నేను ముందు చెప్పినట్లు, గ్రాంటు-ఇన్-ఎయిడ్ సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీము ద్వారా ప్రభుత్వానికి 9-10 వేల కోట్లు వచ్చే అవకాశం వుంది. 21 కోట్లు మీరు అంచనా వేశారు. అది ఈ రాష్ట్ర ప్రభుత్వ అంచనాల కన్నా తక్కువగా వుంది. గ్రాంటు-ఇన్-ఎయిడ్ తక్కువగా వుంది. భూములు అమ్మకాలు వల్ల ఎంత వీలు పడుతుంది. చాలాకష్టం. మొత్తంలో, జిడిపి, మూడు పర్సెంటు బారోయింగు లెక్క వేసుకుంటె, మొత్తం ఇన్‌కం రిసీట్స్ ఈ రాష్ట్ర ప్రభుత్వానికి, 70-75 వేల కోట్లు వుంటాయి. అది మా అంచనా. ఈ ప్రకారంగా ఇన్‌కమ్ సుమారు 70-75 వేలు కోట్లు వుంటె, లక్ష కోట్లు బడ్జెట్ ఏ విధంగా ఆచరణ సాధ్యం? లక్ష 600 కోట్లు ఏ విధంగా, ఖర్చు చేయబోతున్నారు? ఆర్థిక మంత్రి సీనియర్ సభ్యులు. Non Plan Expenditure – it is not possible to reduce. సాధారణంగా పెరుగుతుంది. కాని తగ్గదు. Non plan expenditure తగ్గినప్పుడు plan expenditure 48 కోట్లు వుంటుంది. ప్రభుత్వం అంచనాలు, రెవిన్యూ మీద, బారోయింగ్సు మీద సెంట్రల్ గవర్నమెంటు ఇచ్చే దానిమీద చాలా వ్యత్యాసము వున్నా, ఈ plan expenditure కాంగ్రెసు పార్టీ అనిపించింది ఏమిటంటె, 48 వేల కోట్లు పెట్టినా, ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం అంచనాలు తక్కువగా వున్నాయి. సగానికంటె, ఎక్కువగా ఖర్చు చేసే ఆలోచన ఈ ప్రభుత్వంకి ఏమైనా వుందా? అదే జరిగితే, నూతన తెలంగాణాలో ఫస్టు ఫైనాన్షియల్ ఇయర్‌లో, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, కుంటుపడతాయి. SC/ST Sub Plans have been made as a percentage of the Plan

Expenditure. ఈ ప్లాను expenditure తగ్గితే నాకు గుర్తు వున్నంతవరకు ఎస్సి సబ్ ప్లాను రూ.7500 కోట్లు . మేము అనుకున్నది, ఆదాయం అదే రీతిలో తగ్గితే, మూడు పర్సెంటు జిడిపి బారోయింగ్సు పరిమితి కావలసి వస్తే, ఎస్సి, ఎస్టిలకు సగానికి తగ్గుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ట్రెజరీస్, కంప్యూటరైజేషన్ అయింది. 5 వేలు రెవిన్యూ ఎకౌంటు గాని, సెంట్రల్ గవర్నమెంటు ఎకౌంటు గాని బారోయింగ్సు ఎకౌంట్సు గాని స్పష్టంగా తెలియచేస్తే డిస్కషన్ ఇంకా ప్రాపర్‌గా ఎప్రాప్రియేషన్ బిల్లు మీద వుంటుంది నా భావన. కేంద్రప్రభుత్వం నుంచి అధిక నిధులు ఆశించవచ్చు. 13 నంబరుకు రెవిన్యూ సెక్రటరిగారు ఒక స్టేటుమెంటు చేశారు.. గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇంట్రస్టు వుంటుంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో 12 నెలల్లో రెవిన్యూ డెఫిసిట్ వుంది . కేంద్ర ప్రభుత్వానికి కూడా ఈ ఆర్థిక సంవత్సరంలో డైరెక్టు, ఇండైరెక్టు ట్యాక్సెస్ డెఫిసిట్ వారికి కూడా పెరిగింది. కేంద్రం నుంచి ఎడిషనల్ ఫండ్సు రావడం అంత ఈజీ కాదు. గౌరవ ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణా పర్‌క్యాపిటా ఇన్‌కం 93 వేల రూపాయలు పెరిగిందన్నారు. ఈ రోజు పర్‌క్యాపిటా ఇన్‌కం , నేషనల్ పర్‌క్యాపిటా ఇన్‌కం కంపేర్ చేస్తే, 74 పర్సెంటు వుంది. అంటే , కాంగ్రెసు ప్రభుత్వంలో తెలంగాణా పర్‌క్యాపిటా ఇన్‌కం, నేషనల్ పర్‌క్యాపిటా ఇన్‌కం కంటే, 20 వేల రూపాయలు ఎక్కువగా వుంది. To set the records straigh బడ్జెట్ సమావేశంలో కాంగ్రెసు ప్రభుత్వం ఏమి చేసింది అంటె, ఏమి చేయలేదనే విధంగా చాలా మంది డిబేట్ చేశారు. గత కాంగ్రెసు ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి గురించి కొన్ని ఫిగర్సు చెపుతాను.1956 నుంచి 2014 వరకు పర్‌క్యాపిటా ఇన్‌కం 23 వేల రూపాయలకు చేరితే, గత 10 ఏళ్లలో , కాంగ్రెసు హయాంలో, పర్‌క్యాపిటా ఇన్‌కం రు.70 వేలు పెరిగింది. తెలంగాణపర్‌క్యాపిటా ఇన్‌కం 93 వేలకు పెంచిన ఘనత కాంగ్రెసు పార్టీదని తెలియచేస్తున్నాను. ప్రభుత్వం ఇచ్చిన సోషల్, ఎకనమిక్ సర్వేలో కూడా ఎకనమిక్, ఇండస్ట్రియల్‌ఫిగర్సు 1994 నుంచి 2oo4 వరకు annual economic growth 5.72 ఉంటే, 20o4 నుంచి 2014 వరకు 9.8 చేరితే, 1994 – 2004 లో ఇండిస్ట్రియల్ గ్రోత్ 6.5 పర్సెంటుగా ఉంటే , కాంగ్రెసు పార్టీ వచ్చిన తరువాత, 2004–2014 లో ఇండస్ట్రియల్ గ్రోతు 9.4 పర్సెంటుకు నమోదు అయింది. దీనికంటె మరోగొప్ప విషయం – సోషల్ ఎకనమిక్ సర్వే పేజి 136 లో గత 48 ఏళ్లలో అంటే, 1956–2004 లో ఫుడ్ గ్రోత్ ప్రొడక్షన్, తెలంగాణలో 14 లక్షల టన్నులు ఆహార ధాన్యాల ఉత్పత్తి వుండేది, అది 58 లక్షల టన్నులకు పెరిగింది. అంటే, 48 సంవత్సరాలలో 88 లక్షల టన్నులు పెరిగింది 2004–2014లో 55 లక్షల టన్నుల నుంచి కోటి 6 లక్షల టన్నులకు పెరిగిన విషయం తెలియచేస్తున్నాను. ఈ రోజు Appropriation Bill గురించి ఫిగర్సు తెలియచేశారు . ప్రత్యేక తెలంగాణా వస్తే, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మరింత మెరుగైన జీవితం వుంటుందని ఆశించారు. Self respect స్వయం పరిపాలన, ప్రైమ్ మోటివేట్ ఫోర్సు అని తెలంగాణలో ఏజిటేషన్ చేయడం జరిగింది. better quality of life సమాజంలోని అన్ని వర్గాలు, విద్యార్థి, మహిళలు, రైతులు, రైతు కూలీలు, ఎంప్లాయిస్, అందరు కూడా ఉద్యోగులు పాల్గొని సక్సెస్ చేసిన మాట వాస్తవం. ఈ ప్రభుత్వం వచ్చి 6 నెలలు అయింది. మరి, నేను నేరుగా విమర్శించడం సరిగాదు అనుకుంటున్నాను. Still the Government is yet to give performance. కాని, సమాజంలోని అన్ని వర్గాలలో ఆల్‌రెడి కొంత అసంతృప్తి, కొంత అసహనం, వుందని తెలియచేస్తున్నాను.

**10.30 ఉ.** ఉద్యోగాలు రావడం లేదని విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధర్నాలు చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలు, వడ్డీ రాయితీ రుణాలు, బంగారు తల్లి వంటి పథకాలలో స్పష్టత లేదని మహిళలు ధర్నాలు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం కుదింపు చేయబడుతున్నదని రైతు కూలీలు ధర్నాలు చేస్తున్నారు. రెండు బెడ్‌రూముల ఇళ్లు వస్తుందని ఆశించిన బడుగు, బలహీన వర్గాల వారికి ఇప్పుడుంటున్న ఒక్క రూము ఇంటికి కూడా బిల్లులు చెల్లింపు కావడం లేదు.

అదే విధంగా వ్యవసాయం ఒక పండుగ చేస్తామని, రైతు రుణమాఫీ భారీస్థాయిలో చేపడతామని ముఖ్యమంత్రి గారు చెబుతున్నా, రైతులు గత కొన్ని నెలలుగా ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం, విచారకరం. కానీ నాకు తెలిసి పార్లమెంటుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన రైతుల ఆత్మహత్యల సంఖ్య 69 మంది మాత్రమే. కానీ కొన్ని పత్రికలలో మాత్రం మూడు వందల నుంచి నాలుగు వందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని వచ్చింది. రైతుల ఆత్మహత్యలకు వర్షాభావ పరిస్థితులు ఒక కారణమైతే తీవ్రమైన విద్యుత్ సమస్య ఇంకొక కారణం. రైతు రుణమాఫీ విషయంలో కొంత ఆలస్యం కావడంతోబాటు అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. రైతులు వేసిన పంటలు ఎండిపోవడం లేదంటే పంటల

దిగుబడి తగ్గిపోవడం వంటి రకరకాల కారణాలతో అతి స్వల్ప కాలంలోనే ఇంత మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం సభ్య సమాజానికి సిగ్గుచేటు. ఈ నేపథ్యంలో నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కనీసం వచ్చే పంట నుంచైనా విద్యుత్తు నిరంతరాయంగా సరఫరా చేయాలి.

నిన్న టి.ఆర్.ఎస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుడు ఒకరు మాట్లాడుతూ వారి నియోజకవర్గంలో మొక్కజొన్న పంట మొత్తం ఎండిపోయిందని చెప్పారు. వర్షాభావంతోబాటు ఉన్న బోర్ల నుంచైనా నీళ్లు తీసుకుందామంటే కరెంటు సరిగా లేకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సందర్భంగా కనీసం వచ్చే పంటకైనా ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించాలని కోరుతున్నాను. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం తరఫు నుంచి అదనంగా అన్ని పంటలకు బోనస్‌గా రూ.100/ చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

కరవు మండలాల ప్రకటన గురించి నిన్న చర్చ జరిగిందట. నేను నిన్న సభలో లేను. కరవు మండలాల ప్రకటన ప్రాసెస్‌ను వేగవంతం చేసి బ్యాంకర్లతో మాట్లాడి లోన్ రీషెడ్యూల్ గానీ ఫ్రెష్‌లోన్ రైతులకు అందించే విషయంలో గానీ ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నాను.

డైరీకి సంబంధించి ఆర్థిక మంత్రి గారు, వ్యవసాయ శాఖ మంత్రి గారు చెప్పిన విషయాలలో కొంత నల్గొండ జిల్లా, రంగారెడ్డి జిల్లా కరీంనగర్ జిల్లా పాల రైతులకు అన్యాయం జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. The Government declared incentive of Rs.4/- per litre, దీనిని మేం అప్రీషియేట్ చేస్తున్నాం కానీ వాస్తవంగా పాల ఉత్పత్తికి సంబంధించి నల్గొండ, రంగారెడ్డి సొసైటీలలో 1లక్ష20 వేల లీటర్లు, కరీంనగర్ సొసైటీలో 80 వేల లీటర్లు ఉంటే ప్రభుత్వం రూ.4/ ఇన్‌సెంటివ్‌నిస్తామంటున్న విజయ డైరీ ఆరు జిల్లాలలో కేవలం 90 వేల లీటర్ల ఉత్పత్తి మాత్రమే ఉన్నది. On behalf of farmers, I appeal to the Hon'ble Chief Minister that co-operative societies of Nalgonda, Rangareddy and Karimnagarలలో విజయ డైరీ లేదు కాబట్టి పాల ఉత్పత్తిదారులకు అన్యాయం జరగకూడదని నేను మనవి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పినట్లుగా పాల ఉత్పత్తిదారులందరికీ ప్రభుత్వమిచ్చే ఇన్‌సెంటివ్ రావలసిందే. వారు మాట్లాడుతూ వారి హయాంలో చాలా అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు కానీ పాలకు మాత్రం ఒక్క రూపాయి కూడా వారి హయాంలో పెంచలేదు, కనీసం ఇన్‌సెంటివ్ ఇవ్వాలనే ఆలోచన కూడా చేయలేదు. Uttam Kumar Reddy Garu, it is a begining. Certainly, we will try to expand it in the years to come. We have just made a begining.

SRI N. UTTAM KUMAR REDDY: Vijaya Diary does not exist in Nalgonda District.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి(వ్యవసాయ శాఖ మంత్రి)ః అధ్యక్షా, వాస్తవాలు గౌరవ సభ్యులకు తెలియాలి. విజయ డైరీ నష్టాలలో ఉన్నందున విజయ డైరీకి ఎవరైతే పాలు పోస్తారో వారికి మాత్రమే రూ.4/ ఇన్‌సెంటివ్‌నిస్తామని జి.ఓలోనే పొందుపర్చాం. ప్రైవేటు డైరీల వారి వ్యాపారం, కార్యక్రమం వేరు. విజయ డైరీ అనే సంస్థకు ఎవరైతే నేరుగా ఎంత మంది ఎన్ని లక్షల లీటర్ల పాలు పోసినా రాష్ట్ర ప్రభుత్వం వారందరికీ రూ.4/ ఇన్‌సెంటివ్‌నివ్వడానికి సిద్ధంగా ఉన్నది. ఎందుకంటే సంబంధిత సంస్థలో 2,000 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు కాబట్టి ఆ సంస్థను కాపాడుకొని అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రిగారు వేం ప్రతిపాదన తీసుకెళ్లిన వెంటనే ఆమోదించారు. సంబంధిత ఇష్యూ గత పదమూడు సంవత్సరాలుగా పెండింగులో ఉన్నది. ముఖ్యమంత్రులు మారారు కానీ రైతుల తలరాతలు మాత్రం మారలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు వెంటనే సంబంధిత ప్రతిపాదనను అంగీకరించినందుకు వారికి ముందుగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. గత పదమూడు సంవత్సరాలుగా పెండింగులో ఉన్న పని ఒక్క నిమిషంలో చేయడం జరిగింది.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిః విజయ డైరీ అన్ని జిల్లాలలో ఉంటే మీరు చెప్పింది కరెక్టు. కానీ విజయ డైరీ మూడు జిల్లాలలో అసలే లేదు. అదే విధంగా పాల ఉత్పత్తిదారులు, పాడి పశువుల కొనుగోలు మరియు పోషణ కొరకు గతంలో ఇచ్చిన విధంగా ప్రభుత్వం నుంచి యాభై శాతం సబ్సిడీ, నాబార్డ్ నుంచి ముప్పై శాతం సబ్సిడీ వంటివి చేపట్టాలి. 40,000 ఎనిమల్స్‌ను సెల్ఫ్ హెల్ప్ గ్రూప్‌కి సబ్సిడీ కింద ఇస్తున్నామన్నారు. నిజంగా అవి సబ్సిడీలో ఇస్తున్నారా లేదంటే ఇంకొక విధంగా ఇస్తున్నారా అనేది మీరు మాట్లాడేటప్పుడు వివరంగా చెప్పండి. జిల్లాలలో అయితే మాకు అటువంటి సమాచారం లేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారికి పాల ఉత్పత్తి విషయంలో మరొక విషయం తెలియజేయదల్చుకున్నాను. పక్క రాష్ట్రం నుంచి పాల ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 2% సేల్స్‌టాక్స్ విధిస్తున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలోనే పాల ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 14.5% వ్యాట్‌ను విధిస్తున్నారు. దీని మూలంగా there is some dichotomy. మన రాష్ట్రంలోని పాల ఉత్పత్తి వ్యాపారస్థులు మన పాలను కొనుగోలు చేయకుండా పక్క రాష్ట్రం నుంచి కొనుగోలు చేస్తున్న విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తూ, వ్యాట్‌ను కనిష్ఠ స్థాయికి తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాకుండా పాడి పశువులకు దాణాగా ఉపయోగిస్తున్న మక్కజొన్నకు కోళ్ల పరిశ్రమకు ఏ విధంగా సబ్సిడీ మీద ఇస్తున్నారో డైరీ ఫామ్‌లకు కూడా అదే విధంగా సబ్సిడీ ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డైరీ ఫామ్‌లకు షుగర్‌కేన్ మొలాసిస్‌కు సంబంధించి తెలంగాణలో ఎంత మొలాసిస్ ఉంటే అంత మొలాసిస్‌ను రెండు కంపెనీలు సిండికేట్‌గా ఫామ్ అయి రూ.2000/ మొలాసిస్ ఉన్న రేటును రూ.6000/కి పెంచడం జరిగింది. దానిపై ఎక్సైజ్ డ్యూటీని కూడా అదనంగా విధిస్తున్నారు కాబట్టి దయచేసి ప్రభుత్వం ఈ విషయంలో కూడా చొరవ చూపాలని కోరుతున్నాను. కోళ్ల పరిశ్రమలకు వ్యవసాయ హోదా కల్పించినందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, గతంలో కూడా యాభై శాతం సబ్సిడీని విద్యుత్తుకు సంబంధించి ఇచ్చిన సంగతి గౌరవ మంత్రి రాజేందర్ గారికి కూడా తెలుసు.

శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థికశాఖ మంత్రి): అధ్యక్షా, 1986 నుంచి నేను పౌల్ట్రీ ఫీల్డ్‌లో ఉన్నాను. ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా విద్యుత్తుకు సంబంధించి యాభై శాతం సబ్సిడీనివ్వలేదు. గౌరవ సభ్యులు మాట్లాడుతూ పాల ఉత్పత్తులకు సంబంధించి రూ. 4/ ఇన్‌సెంటివ్ కొన్ని జిల్లాలలకే ప్రయోజనం కల్గుతున్నదని చెప్పడం కరెక్ట్ కాదు. కరీంనగర్ జిల్లాలోని డైరీ సొసైటీ బ్రహ్మాండమైన లాభాలతో పని చేస్తున్నది. వారు అనేక రకాలైన కార్యక్రమాలు కూడా చేసుకుంటున్నారు. వారు రైతాంగానికి రూ.4/ లేదా రూ.5/ ఇన్‌సెంటివ్ ఇచ్చుకోవచ్చు. మదర్ డైరీ కూడా మంచి లాభాలతో నడుస్తున్నది. కానీ విజయ డైరీ మాత్రం ప్రభుత్వం నడుపుతున్న డైరీ, ఇందులో 2,000 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం ఇన్‌సెంటివ్‌ను ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉన్నది.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి: నాకు తెలిసి మంత్రి గారికి పౌల్ట్రీ మీద మంచి అవగాహన ఉన్నది. పౌల్ట్రీ అసోసియేషన్ వారు నాకొక రిప్రజెంటేషన్ ఇచ్చారు, అది వారికి పంపిస్తాను. కోళ్లపరిశ్రమకు వ్యవసాయ హోదా కల్పించినందుకు వారు హర్షిస్తున్నారు కానీ నార్మల్‌గా వ్యవసాయానికి ఇంట్రెస్ట్ సబ్సిడీ ఉన్నది, అదే విధంగా పౌల్ట్రీ పరిశ్రమకు కూడా ఇంట్రెస్ట్ సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నారు.

అదే విధంగా విద్యుత్తుకు సంబంధించి శాసనసభలో సుదీర్ఘమైన చర్చ జరిగినప్పటికీ కొన్ని విషయాలు ఆన్ రికార్డ్ స్ట్రెయిటెన్ చేయాల్సి ఉన్నదని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ ఇన్‌స్టాల్డ్ కెపాసిటి ఉమ్మడి రాష్ట్రానికి సంబంధించి 16,000 చిల్లర మెగావాట్లు ఉన్నది, ఇది చాలా తక్కువ, చాలా రాష్ట్రాలలో ఇంతకంటే ఎక్కువ ఉన్నదని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కంటే కేవలం గుజరాత్, మహారాష్ట్రలో ఎక్కువ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఉండేది. In Tamilnadu the figure looks more. Installed capacity 8,500 M.W wind power with DLF is only 15 to 18%. చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వల్లనే కరెంట్ కష్టాలు వచ్చాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే 54% కరెంట్ తెలంగాణకు అలొకేట్ అయింది. కాంగ్రెస్ పార్టీ వల్లనే NTPCలో 4,000 మెగావాట్ల ప్లాంటు వస్తున్నది. అదే విధంగా భూపాలపల్లి, సింగరేణి కాలరీస్ వల్ల 2,000 మెగావాట్లు కాంగ్రెస్ పార్టీ వల్లనే వస్తున్నదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రి గారు టోటల్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ ఎంత పెట్టబోతున్నారనే విషయంలో మూడు సార్లు మూడు రకాల ఫిగర్లు చెప్పారు. ఒకసారి అదనంగా 20,000 మెగావాట్లు అన్నారు. రెండవసారి 24,000 మెగావాట్లు అన్నారు. మొన్న మాట్లాడుతూ ప్రస్తుతమున్న దానితో కలిపి 3,000 మెగావాట్లు అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు BHELతో సంతకం చేసిన ఈక్విజిషన్‌ను మీ దృష్టికి తీసుకొస్తున్నాను. BHELతో 6,000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఒప్పందం చేసుకున్నారు. దీనికి రూ.36,000 కోట్లు అవుతుందన్నారు. పవర్ ప్లాంట్ కార్పోరేషన్ 70% ఫండింగ్ ఇస్తుందని ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పారు.

**10.45 ఉ.** పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ మీకు ఫండింగ్ ఇస్తే 70 శాతం డెట్, 30 శాతం ఈక్విటీని జెన్‌కో పెట్టుకోవాలి. రూ.12000 కోట్లు బిహెచ్ఇఎల్ ప్రాజెక్టుకు, జెన్‌కోకు ఇవ్వవలసిన అవసరం ఉంది. బిహెచ్ఇఎల్ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ కాబట్టి ప్రభుత్వం దగ్గరకు రాగానే త్వరగా యాక్సెప్ట్ చేయడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియని విషయం ఏమిటంటే they have offered to us. మన తెలంగాణా జెన్‌కోకు 270 మెగావాట్స్

ఎక్విప్‌మెంట్ గతంలో అన్‌సోల్డ్ ఎక్విప్‌మెంట్‌గా ఉంటే మనకు ఆఫర్ చేశారు. ప్రస్తుతం ఏ పవర్ ప్లాంట్ అయినా 660 మెగావాట్స్ కాని, 850 మెగావాట్స్ కాని సూపర్ క్రిటికల్ ఎక్విప్‌మెంట్‌తో రావడం జరిగింది. I am not a technical expert. I am just bringing it to the notice of the Chief Minister. I hope that my information may not be correct. Higher man-power cost will help to higher coal consumption.

ఎన్నికలలో ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి మూడెకరాల భూమి ఇస్తామని చెప్పారు. కాని బడ్జెట్‌లో మాత్రం ఇది నిరంతర ప్రక్రియ, దీనికి టైమ్ ఫ్రేమ్ లేదని, భూమి దొరికిన కొద్దీ ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ నాలుగున్నర సంవత్సరాలలో అర్హులైన వారందరికీ ఇవ్వడం వీలు అవుతుందా, కాదా అనే విషయం స్పష్టంగా చెప్పాలి. దళితులకు మూడెకరాలు ఇవ్వడానికి ఎంత డబ్బు కేటాయిస్తున్నారు? రూ. 2000 కోట్లు కేటాయిస్తే మాత్రం సరిపోదు. ఎన్నికల సమయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పదే పదే గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని చెప్పారు. అందువల్ల నా నియోజక వర్గంలో నేను చాలా హార్డ్ వర్క్ చేస్తాను, అయినా కూడా తండాలలో టిఆర్‌ఎస్ పార్టీకి ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఆర్థిక మంత్రిగారు బడ్జెట్ స్టేట్‌మెంట్‌లో ఎస్‌టి పాపులేషన్ 9.34 శాతమని అన్నారు. ముఖ్యమంత్రిగారు 12 శాతం రిజర్వేషన్ అని అన్నారు. We welcome and we will also co-operate with you. కాని రాజ్యాంగం ప్రకారం 9 శాతం జనాభా ఉంటే 12 శాతం రిజర్వేషన్ ఇవ్వడం సాధ్యమవుతుందా? అది మీ విజ్ఞతకే వదలి వేస్తున్నాను. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో ముస్లింల జనాభా 11 శాతం అని అన్నారు. 12 శాతం మేము వెల్‌కమ్ చేస్తున్నాము. కాని జనాభా కంటే ఎక్కువ శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగం ఒప్పుకుంటుందా? ఈ ప్రకటన చేయకముందే ముఖ్యమంత్రిగారు లీగల్ ఎక్స్‌పర్ట్స్‌తో కన్‌సల్ట్ చేయవలసి ఉంది. దానిపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాము.

హౌసింగ్ స్కీమ్‌కు సంబంధించి I feel it will produce negative appeal about it. I was Minister for two years from 2012 to 2014. 2004లో ఈ స్కీమ్ మొదలు పెట్టినప్పుడు ఒక్కో నియోజకవర్గంలో 500 ఇళ్లు కట్టేవారు. రాజశేఖర్ రెడ్డిగారు వచ్చిన తరువాత శాచురేషన్ పాయింట్‌కు తీసుకువెళ్లాలని 5000 నుండి 10000 ఇళ్లవరకు శాంక్షన్ చేశారు. 2005-06నుండి రెండు మూడు సంవత్సరాలలో సద్భావన సంఘాలకు శాంక్షన్ చేయడం జరిగింది. అప్పుడు సీరియస్ ప్రాబ్లమ్ ఏర్పడింది. The mistake was that there was a deficient system. Serious problems occurred. మా టైమ్‌లో దానిని కనుక్కోవడం జరిగింది. My humble request to you is to take corrective steps. అర్హత ప్రకారం ఇల్లు కట్టుకునే వారిని అడ్డుకోకండి, పనిష్ చేయకండి. ప్రెసిడెంట్ రూల్ రాగానే బిల్స్ ఇవ్వడం ఆగిపోయింది. కోడ్ ఆఫ్ కండక్ట్ వచ్చింది. You have your opinion about this. My request is in whatever way you wanted to do enquiry please go ahead. అర్హత ఉన్న వారు ఇల్లు కట్టుకుంటే బిల్సు రిలీజ్ చేయాలని రెక్వెస్ట్ చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు దానిని ఎంత హార్ష్‌గా ఇంప్లిమెంట్ చేశారంటే, పులిచింతల ప్రాజెక్ట్ క్రింద మునిగిపోయే వారు ఇళ్లు కట్టుకుంటే, వారికి కూడా బిల్సు ఆపివేశారు. అంతేగాక అలంపురంలో కూడా అలాగే జరిగింది. కాబట్టి వాటిని పరిశీలించి త్వరగా డబ్బు రిలీజ్ చేయాలని కోరుతున్నాము. ఎస్‌సి, ఎస్‌టి హౌసింగ్ కాలనీలలో చిన్న స్థాయిలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మొదలు పెట్టాము. వారికి మంచినీరు, ఎలక్ట్రిసిటీ, రోడ్లు మొదలు పెట్టాము. వాటికి కూడా పేమెంట్ చేయలేదు. నేను మంత్రిగా ఉన్నప్పుడు హడ్కో నుండి నా సహకారంతో సాఫ్ట్ లోన్ శాంక్షన్ అయింది. But, I am told that your Government has not taken the issue at all. మీ అధికారులను ఆదేశించి వేగవంతం చేసి అన్‌యూజ్డ్ సాఫ్ట్ లోన్ Rs. 1250 crores HUDCO soft loan for rural housing immediately available for Telangana Government may be put to use immediately.

కేజీ టు పీజీ స్కీమ్‌కు సంబంధించి I am impressed about this. పెద్ద వాళ్ల పిల్లలు, చిన్న వాళ్ల పిల్లలు ఒకే స్కూల్‌కు వెళ్లాలన్నారు. ఆరు నెలల తరువాత స్కూల్స్‌కు సంబంధించి మీటింగ్ పెడతామంటే ఎలా? You promised a scheme of what is in your mind. అంటే మీ మైండ్‌లో ఏముంది? ఆరు నెలల తరువాత చెప్పడంలో మీ ఉద్దేశ్యము ఏమిటి? తెలంగాణా రాష్ట్రం రావడంలో మీరు కీలక పాత్ర పోషిస్తే, ఇప్పుడంలో మా పార్టీ కీలక పాత్ర పోషించింది. All of us went together for the agitation. అప్పుడప్పుడు మీటింగ్సులో మిమ్ములను కలవడం జరిగింది. తెలంగాణా వచ్చిన తరువాత చెప్పడం కూడా ఎంబరాసింగ్‌గా ఉంది. అధికార పార్టీ వాళ్లు వేరే పార్టీ సభ్యులను వారి పార్టీలో చేరుకోవడం

ఏ మాత్రం బాగాలేదు. పొలిటికల్ డిఫెక్షన్ ప్రోత్సహించడం సరైన విషయం కాదని మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం నుండి అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: మీరు సీనియర్ శాసనసభ్యులు. ఇది బడ్జెట్‌పై జరుగుతున్న చర్చ. దానిలో ఈ విధంగా ప్రస్తావించడం భావ్యం కాదు.

MR. SPEAKER: Please complete.

SRI N. UTTAM KUMAR REDDY: I am finishing. I am fourth time MLA. A junior person telling me what can I have to speak. శాసనసభలో ఏమి మాట్లాడాలో మాకు బాగా తెలుసు. మేము డిగ్నిఫైడ్‌గా బిహేవ్ చేస్తాము. తెలంగాణాలో ఒక వికారమైన సాంప్రదాయాన్ని ప్రోత్సహిస్తున్నారు. I am only appealing to the Hon'ble Chief Minister as Head of the Executive. I am not making allegations against anybody. I am appealing. I am summarizing. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. అప్రాప్రియేషన్ బిల్ ఇంప్రాక్టికల్‌గా, అన్‌రియలిస్టిక్‌గా ఉంది. The figures are not credible. కాంగ్రెస్ పార్టీ శాసనసభా పక్షం ఈ అప్రాప్రియేషన్ బిల్‌ను వ్యతిరేకిస్తుంది. దీనికి సంబంధించి మీరు ఓటింగ్ పెట్టాలని కోరుకుంటూ ముగిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్: సమయ పాలనను దృష్టిలో పెట్టుకొని సభ్యులంతా మాట్లాడాలి.

శ్రీ ఇ. దయాకర్‌రావు (పాలకుర్తి): అధ్యక్షా, ద్రవ్య వినిమయ బిల్లు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు. పాలకుర్తి నియోజక వర్గ ప్రజలకు మా జిల్లా ప్రజలకు ఐదవ సారి వరుసగా నన్ను గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాను. ఈ రోజు తెలంగాణా రాష్ట్రంలో నేను శాసనసభ్యుడిని అయినందుకు గర్వపడుతున్నాను. ఎందరో మహానుభావులు 60 సంవత్సరాల పోరాటం తరువాత తెలంగాణా రాష్ట్రం సాధించుకున్నాము. ఈ ఉద్యమంలో విద్యార్థులు, ఉద్యోగస్తులు, కళాకారులు, వివిధ వృత్తుల వారు, కొండా లక్ష్మణ్ బాపూజీగారు, కెసిఆర్‌గారు, కోదండరామ్‌గా, గద్దర్‌గారు, విమలక్క, హరగోపాల్‌గారు, మందకృష్ణ మాదిగగారు, కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ, తెలుగుదేశం పార్టీ, సిపిఐ, సిపిఎమ్ పార్టీల సహకారం, సకల జనుల సమ్మెలో పాల్గొన్న వారందరినీ గుర్తు చేసుకోవాలి. మా నాయకుడు చంద్రబాబునాయుడుగారు ఎన్ని ఇబ్బందులున్నా, ఎన్ని కష్టాలున్నా తెలంగాణా రావాలని, విద్యార్థులు చనిపోకూడదని, మా నాయకుడు ముందుండి లెటర్ ఇచ్చిన విషయాన్ని మీ దృష్టికి తెస్తున్నాను.

(ఈ దశలో పాలక పక్షం సభ్యులు ఆహా, ఆహా అని అన్నారు. )

ఎన్నో ఆశలతో తెలంగాణా కావాలని సాధించుకున్నాము. కాంగ్రెస్ పార్టీ తెలంగాణా ఇచ్చినా, కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులకో, వారి మీద నమ్మకం లేకనో ఉద్యమకారుడైన కెసిఆర్‌గారికి తెలంగాణా ప్రజలు అధికారం ఇచ్చిన సంగతి మనం గుర్తు చేసుకోవాలి. వారు ఎన్నో హామీలు ఇచ్చారు. ఎన్నో మాటలు చెప్పారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఎన్నో చేస్తామని చెప్పారు. ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేయవద్దు. మీరు ఎన్నికల ముందు ఇచ్చిన మానిఫెస్టోని ఇంప్లిమెంట్ చేయాలని సూచిస్తున్నాము.

**11.00 ఉ.** తెలంగాణలో అధికారం వస్తుందని మేము ఎప్పుడూ అనుకోలేదు. మీకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. కాని, కావాలని రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తూ, ఎన్నికల మేనిఫెస్టోని పక్కనపెట్టే ప్రయత్నం చేస్తే మేము సహించేది లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. వ్యవసాయం గురించి నేను రాజకీయం చేయదలచుకోలేదు. ఒకసారి అందరూ ఆలోచించండి. వ్యవసాయానికి సంబంధించి వాళ్ల మీద, నీళ్ల మీద నెపం వేసే బదులు రైతులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేద్దాం. వ్యవసాయానికి సంబంధించి చాలా ఇబ్బందికర పరిస్థితి ఉంది. మన ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు, మా ఫామ్ హౌస్‌లో ఎకరానికి కోటి రూపాయలు దిగుబడి వచ్చేలా పంటను పండిస్తున్నామని చెప్పడంతో రైతుల్లో ఆశలు పెరిగాయి. ముఖ్యమంత్రి గారే స్వయంగా ఎకరానికి కోటి రూపాయల పంటను పండిస్తున్నారే, మనకు కనీసం ఎకరానికి, ఇరవై, ముప్పై లక్షల రూపాయలైనా రావా అనుకున్నారు.

(ట్రెజరీ బెంచిల నుండి అంతరాయం)

మమ్మల్ని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయవద్దు, మేము మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి.

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, నేను వారిని డిస్టర్బ్ చేయడం లేదు. ముఖ్యమంత్రి గారు స్వయంగా ఎకరానికి కోటి రూపాయలు వస్తాయని ఎక్కడైనా అన్నారా? తప్పుడు సమాచారం ఇవ్వకండి, తప్పుదారి పట్టించకండి. నాకు కోటి రూపాయలు వస్తాయి కాబట్టి ప్రజలకు కోటి రూపాయలు వస్తాయని చెప్పారా? బాధ్యత కలిగిన ఫ్లోర్ లీడర్ వారు. అట్లాంటి ఫాల్స్ రిమార్క్స్ చేయవద్దని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారి గురించి ఒక మాట కూడా మాట్లాడలేదు. ముఖ్యమంత్రి గారు ఫామ్ హౌస్‌లో .....

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, నేను వారికి కౌంటర్ వేయడం లేదు. తెలంగాణ బిడ్డగా వారు కూడా తెలుసుకోవాలి. దయాకర్ రావు గారు ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడారు. అవుతుంది అధ్యక్షా. గ్రీన్‌హౌస్‌లో పంట వేస్తే, ఎండకి, చలికి, వర్షానికి తట్టుకోవచ్చు. మామూలుగా పంట పండిస్తే, పది టన్నుల దిగుబడి వస్తుంది. అందులో వంద టన్నుల దిగుబడి వచ్చే పరిస్థితి ఉంది. గత చరిత్ర చూస్తే 2003 నుండి నేటి వరకూ, ఆ ప్రభుత్వం గాని, తెలుగుదేశం ప్రభుత్వం కాని ఈ స్కీమ్ కోసం కేవలం రూ. 24 కోట్లు ఖర్చుపెట్టారు. వారికి కేవలం 129 ఎకరాలు మాత్రమే ఇచ్చారు. రైతుకు లాభసాటిగా ఉండాలి, అధిక దిగుబడి రావాలి, లాభం రావాలి అనే ఉద్దేశ్యంతో, ఈ నాలుగు మాసాలకే, గ్రీన్ హౌస్ ద్వారా రైతుకు సహకరించడానికి వెయ్యి ఎకరాలిచ్చి, రూ. 250 కోట్లు ఇచ్చాము. ఇది రైతు శ్రేయస్సు కోసం తీసుకున్న నిర్ణయం తప్ప మరొకటి కాదు. నేను వారిని క్రిటిసైజ్ చేయడం లేదు, వారికి తెలియాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. రైతుకు లాభసాటిగా ఉంటుంది, రైతుకు అధిక దిగుబడి వస్తుంది.

శ్రీ టి. హరీష్ రావు : అధ్యక్షా, దయాకర్ రావు గారికి సహాయం చేయడానికి నేను రూల్స్ కోట్ చేస్తున్నాను. ఇందాక ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు కూడా మాట్లాడారు, వారి కోసం అదే విధంగా దయాకర్ రావు గారు ఫర్దర్‌గా ప్రొసీడ్ అవడం కోసం వారికి ఇది ఉపయోగపడుతుందని భావిస్తున్నాను. అధ్యక్షా, ఇది కౌల్ అండ్ షెక్ధర్, పార్లమెంటరీ ప్రాక్టీసెస్. పేజ్‌నం. 764 లో స్కోప్ ఆఫ్ డిస్కషన్ గురించి ఉంది.

"The debate on Appropriation Bill is restricted to matters of public importance or administrative policy implied in the Grants covered by the Bill and which have not already been raised while the relevant Demands for Grants were under discussion and the matters of details, which are not gone into during the discussion on Appropriation Bill."

ఏదైనా మీరు ఈ బిల్లుకి సంబంధించి, మాట్లాడదలచుకుంటే మాట్లాడండి. డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌కి సంబంధించి నిన్న రాత్రి డిస్కషన్ జరిగింది. ఆ డిస్కషన్‌లో భాగంగా, మాట్లాడలేని అంశాలపై ఇప్పుడు మాట్లాడితే సమంజసంగా ఉంటుంది. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. రాజకీయ అంశాలు, ఇతర అంశాలపై మీరు ఏదైనా మాట్లాడాలనుకుంటే రేపు కూడా హౌస్ ఉంది, రేపు రాత్రి 1.30 దాకా కూర్చుందాం, అప్పుడు మాట్లాడండి. ఈరోజు 1.30 కల్లా ఈ సబ్జెక్ట్‌ని క్లోజ్ చేద్దామనుకున్నాం. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు చాలా వరకూ పాజిటివ్‌గా మాట్లాడారు, గవర్నమెంట్ నోట్ చేసుకుంది, వారికి కొన్ని క్లారిఫై చేసింది. చిట్టచివర్లో సంబంధం లేని అంశం మాట్లాడితే మా అబ్జెక్షన్‌ని రెయిజ్ చేశాము. మీరు కూడా బిల్లుపై మాట్లాడండి, సబ్జెక్ట్ మాట్లాడండి, గవర్నమెంట్‌కి మంచి సూచనలు ఇవ్వండి. రాజకీయాలు, సంబంధం లేని అంశాలు మాట్లాడితే సభా సమయం వృథా అవుతుంది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని దయాకర్ రావు గారు మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, మంత్రులు చెప్పినట్లు నేను సభను పక్కదోవ పట్టించడం లేదు. సభలో సంబంధం లేని విషయాలను మాట్లాడడం లేదు. నన్ను డిస్టర్బ్ చేసే ప్రయత్నం చేయవద్దు. ముఖ్యమంత్రి గారిపై నమ్మకం ఉంది, విశ్వాసం ఉంది. వారు రైతులకు ఏదో చేస్తారనే నమ్మకంతో ఓట్లు వేశారు. ప్రెస్‌ను, మీడియాను ఫామ్ హౌస్‌కి తీసుకెళ్లి చూపించడం వల్ల, లాభాలను గురించి చెప్పడం వల్ల .....

(ట్రెజరీ బెంచ్‌ల నుండి అంతరాయం)

సరే నేను వదలిపెడతాను. నన్ను డిస్టర్బ్ చేయవద్దు. నేను వారిని తిట్టడం లేదు. నేను ముఖ్యమంత్రి గారిని ఒక్క మాట కూడా అనడం లేదు. నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేది ఒక్కటే. రైతులు ఆత్మహత్యలను ఆపే ప్రయత్నం అందరం చెయ్యాలి. వ్యవసాయ సంక్షోభం ఉంది. నేను ఎవరినీ విమర్శించదలచుకోలేదు, విమర్శించను కూడా. ఆత్మహత్యలు చేసుకోకుండా రైతులకు భరోసా ఇవ్వాలి. ఇన్ని రోజులూ చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా భరోసా ఇవ్వలేదు. ఈరోజు కూడా అయిదుగురు చనిపోయినట్లు క్లియర్‌గా పేపర్‌లో వచ్చింది. ఈరోజైనా రైతులకు భరోసా ఇస్తారని ముఖ్యమంత్రి గారి ద్వారా వినదలచుకున్నాను. రైతులకు భరోసా ఇస్తారనే నమ్మకం, విశ్వాసం ఉంది కాని భరోసా రాలేదు. 600 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది టిడిపి పాపమని, టిఆర్ఎస్ పాపమని, కాంగ్రెస్ పాపమని నేను అనడం లేదు. ఎక్కువ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మీ మీద నమ్మకంతో ఓట్లు వేశారు.

వారికి హామీ దొరకక, వారికి ఇబ్బంది ఉండి, అప్పుల పాలై, కష్టాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి భరోసా ఇవ్వండి. మానవహక్కుల కమీషన్ కూడా తెలంగాణా రాష్ట్రానికి నోటీసు ఇచ్చింది. ఎవ్వరూ కంప్లెయింట్ చెయ్యలేదు. వాళ్లంతట వాళ్లే ఇవ్వడం జరిగింది. మీరు రుణాలు మాఫీ చేశారు, సంతోషం. దీనితో సరిపోదు. ధరల గురించి కూడా ఆలోచించుకోవాలి. కాటన్, మొక్కజొన్న, పత్తి రేట్లు పూర్తిగా పడిపోయాయి. మనం మాఫీ చేసిన దానికంటే కూడా ఎక్కువ నష్టపోతున్నారు. రైతులకు భరోసా ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని మేము మీ దృష్టికి తీసుకొచ్చాం, కేంద్రం దృష్టికి తీసకొచ్చాము. రాష్ట్రం నుండి ప్రణాళిక వస్తే మేము సాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని కేంద్రమంత్రులు చెప్పారు. ఏ కేంద్రమంతి దగ్గరైనా, మేము, మన ప్రభుత్వం గురించి బాగా చేస్తున్నారనే చెప్పాము. అంతేకాని మీపై విమర్శ చేసి రాజకీయ లబ్ది పొందాలని మేము ప్రయత్నం చేయలేదు. ఆత్మహత్యలు జరగకుండా చూడవలసిన బాధ్యత మనపై ఉంది. రెండు, మూడు రకాలుగా మీ స్టేట్‌మెంట్లు ఉంటున్నాయి. దానిని సరిదిద్దే ప్రయత్నం చెయ్యండి. కరెంట్ విషయంలో భరోసా ఇవ్వండి. వరంగల్ జిల్లాలోని ఒక రైతు అయిదు ఎకరాల పొలం ఎండిపోయిందని, ఆ పంటను కాలబెట్టడం జరిగింది. ఈ విషయం అన్ని టీవీలలో వచ్చింది. కరెంట్ విషయమై రైతుకు భరోసా కల్పించండి. ఇతర రాష్ట్రాలను, కేంద్రాన్ని తిట్టే ప్రయత్నం చేయకుండా, దిగివచ్చి ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడితే, వారు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మా సహకారం కూడా తీసుకోండి. మేము ఇతర పార్టీల వారిని పిలుస్తాము, ఫ్లోర్ లీడర్స్‌ని పిలుస్తామని గతంలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. మమ్మల్ని పిలిచింది లేదు, ఏమి లేదు. పవర్‌పై తెలుగుదేశం పార్టీ అన్యాయం చేస్తుందనే అభిప్రాయం మీకుంటే, మమ్మల్ని చర్చలకి పిలవండి. మనకు ఆంధ్రప్రదేశ్ నుండి పవర్ రావాలని, ఫ్లోర్ లీడర్లకు అంకెలతో సహా వివరించండి. కేంద్రం దగ్గరకు వెళ్లి మోడీ గీడీ అని తిట్టకండి. బీజేపి నాయకులను అదే విధంగా అందరినీ పిలవండి, మనం ఢిల్లీలో మాట్లాడదాము. మా రిక్వెస్ట్ అదే. పవర్ విషయంలో మీకు పూర్తిగా సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. పవర్, గిట్టుబాటు ధర విషయంలో రైతులు ఆందోళనలో ఉన్నారు. రైతులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చెయ్యండి. మేము కూడా జిల్లాలలో పర్యటించాము. మేము కూడా కొంత ప్రయత్నం చేసాము. మమ్మల్ని అర్థం చేసుకోండి. ఆ కుటుంబాలను వీలైనంత వరకూ ఆదుకుందాము. ప్రభుత్వం నుండి ఒకొక్క కుటుంబానికి రూ. 10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, రైతులు చనిపోకుండా ఉండే విధంగా మీరు చర్యలు తీసుకునే విషయమై ఆలోచించమని కోరుతున్నాము. కలెక్టర్ల నుండి నివేదికలను తెప్పించుకున్నారు. ఆ నివేదికలలోని సంఖ్యలు కరెక్ట్‌గా లేవు. మళ్లీ ఒకసారి సర్వే చేయించండి. మా మీద దాడులు చేసే ప్రయత్నం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను. మా నల్గొండ జిల్లా పార్టీ ఆఫీసుపై దాడులు చేశారు, నా కారును ధ్వంసం చేశారు. మా మీద దాడులు చేసే బదులు రైతులకు ఏమి చెయ్యాలి అన్న విషయమై ఆలోచించండి. మీరు సర్వేలు చేశారు. ముఖ్యమంత్రి గారు పిలుపుతో మలేషియా, దుబాయ్ నుండి లక్షలు ఖర్చుపెట్టుకొని సొంత ఊర్లకు వచ్చారు. ఒక కుటుంబం అంతా కలిసింది. హ్యాపీగా పండుగ చేసుకున్నారు. ఆ సర్వేలో జాతకలున్నాయని చెప్పారు. అందరి జీవిత చరిత్ర ఉందని చెప్పిన తరువాత పెన్షన్స్ కోసం మళ్లీ అప్లికేషన్స్ పెట్టుకోమని చెబుతున్నారు. వారు రేషన్ కార్డుల కోసం తిరగలేక చనిపోతున్నారు. మీ విధానంలో కొంత తప్పు ఉంది, మార్చుకోమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. పెన్షన్స్ విషయమై మీరు ఒకసారి ఆలోచించండి. క్లియర్‌గా మీ దగ్గర రిపోర్ట్ ఉందని అన్నారు.

**11.05 ఉ.** ఇక్కడ ఉన్న శాసనసభ్యులందరికీ తెలుసు. అన్ని మండలాలలో వృద్ధులకు 65 సంవత్సరాల వయసుతో అర్హత ఉన్నప్పటికీ పెన్షన్‌లు రానందున బెంగతో చనిపోతున్నారు. అన్ని మండల ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తున్నారు. గతంలో పెన్షన్‌లు, రేషన్ కార్డులు పొందిన వారికి ఈ ప్రభుత్వం ఏ కారణాలతో వాటిని తొలగించారనేది నాకు తెలియదు కానీ వాటిని రెక్టిఫై చేసే ప్రయత్నం చేయండి. మన ఊరు, మన ప్రణాళిక ప్రోగ్రామ్ కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. అది చాలా మంచి ప్రోగ్రాం. ఎమ్మెల్యేలందరం కూడా ఆ ప్రోగ్రాంలో పాల్గొని మనకు మంచి ప్రోగ్రాం వచ్చిందని సంతోషించి గ్రామాలలోని ఇబ్బందులన్నీ చెప్పుకున్నారు. మన ముఖ్యమంత్రిగారు కె.చంద్రశేఖర్‌రావు గారు తెలుగుదేశం పార్టీలో మంత్రిగా ఉన్నప్పుడు జన్మభూమి కార్యక్రమం మొదలు పెట్టారు. తెలుగుదేశం పార్టీ హయాంలో చేపట్టిన జన్మభూమి కార్యక్రమం ద్వారా గ్రామీణ వ్యవస్థ బాగా అభివృద్ధి చెందింది కాబట్టి మన ఊరు, మన ప్రణాళిక కార్యక్రమాన్ని కూడా సక్సెస్ చేస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. గత పది సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల రోడ్లకు తట్టెడు మట్టి కూడా పోయించలేదు.

గత పది సంవత్సరాల నుంచి తట్టెడు మట్టి పోయని రోడ్లను ఈ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి బాగు చేస్తున్నారు, నేను అభినందిస్తున్నాను. జన్మభూమి కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని

మన ఊరు, మన ప్రణాళిక కార్యక్రమాన్ని కూడా సక్సెస్ చేస్తే ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. తెలంగాణ ఉద్యమనాయకుడైన కె. చంద్రశేఖర్ రావు గారు ముఖ్యమంత్రి అయ్యారు, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తారనే నమ్మకం ప్రజలకున్నది. మాకు కూడా టి.ఆర్.ఎస్ ప్రభుత్వం సక్సెస్ కావాలని ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం పది మంది ముందు హేళన పడొద్దన్నదే మా మనసులలో ఉన్నదనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని నేను ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

వృద్ధుల పెన్షన్‌లకు సంబంధించి వారిని ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేయకండి. వృద్ధులు, వికలాంగులు పెన్షన్లు రాక రోడ్ల మీదకొచ్చి చనిపోతుంటే మంత్రులకు బాధ అనిపిస్తున్నది కానీ ఆ బాధను ముఖ్యమంత్రి గారికి చెప్పలేకపోతున్నారు కానీ ముఖ్యమంత్రి గారికి చెబితే వారు తప్పనిసరిగా వింటారు, నేను కొన్ని విషయాలను చెబితే ముఖ్యమంత్రి గారు వెంటనే రెస్పాన్స్ ఇస్తున్నారు. కాబట్టి గతంలో పెన్షన్‌లు, రేషన్ కార్డులు పొందిన వారు ఏ ఒక్కరూ మిస్ కాకుండా చూడండి. వారికి నియమ, నిబంధనలేమీ పెట్టకండి. గ్రామాలలో పది ఎకరాల భూమి ఉన్నా వారు సుఖంగా లేరు. పది ఎకరాలకు సరిపడినన్ని అప్పులు కూడా ఉంటున్నాయి. దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు ఎవరూ ఇప్పుడు గ్రామాలలో లేరు. కేవలం వ్యవసాయం చేసుకొని బ్రతికే వారే గ్రామాలలో ఉంటున్నారు.

ఒక కుటుంబంలో ఆయిదారుగురు అన్నదమ్ములుంటే అందులో ఒకరికి చిన్నపాటి ప్రభుత్వ ఉద్యోగమున్నా అతను ఉద్యోగరీత్యా వేరే పట్టణంలో నివసిస్తున్నాడు. మిగిలిన వారు వ్యవసాయం చేసుకుంటూ తల్లిదండ్రులకు తిండి కూడా పెట్టలేని పరిస్థితులు ఉన్నాయి కాబట్టి అటువంటి కుటుంబంలోని వృద్ధులకు కూడా పెన్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

బి.సిలకు సంబంధించి కేవలం రెండు కులాలకు మాత్రమే 50 సంవత్సరాలు పెట్టారు. గీత కార్మికులకు అది చాలా అవసరం. చేనేత కార్మికులకు కూడా అవసరమే. ఇంకా బి.సిలకు చెందిన ముదిరాజులు, వడ్డెర వంటి కులాలకు చెందిన వారిని కూడా ఇంక్లూడ్ చేయాలని కోరుతున్నాను. కుమ్మరి, రజకులు, మంగలి, వడ్ల వంటి చేతివృత్తుల వారు గ్రామాలలో పని దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇటువంటి కులవృత్తుల వారికి కూడా యాభై సంవత్సరాలకే పెన్షన్ ఇచ్చే విధానాన్ని అమలు చేయండి. బి.సిలు తెలుగుదేశం పార్టీ వెంబడి ఎందుకున్నారంటే ఆరోజు బి.సిలకు చేసిన పథకాలే ఈరోజు గుర్తుకొస్తున్నాయి. ఆదరణ పథకం ద్వారా కులవృత్తులను తెలుగుదేశం పార్టీ ప్రోత్సహించింది. ఆదరణ పథకం కింద నాయీ బ్రాహ్మణులకు, రజకులకు, గీత కార్మికులకు మనిషికి 5 ఎకరాల భూమినిచ్చాం, అదే ముదిరాజులకిచ్చాం, అంతే కాకుండా ప్రతిఒక్క కులవృత్తి వారిని ఆదరణ పథకం కింద ఆదుకోవడం జరిగింది.

ఈ ప్రభుత్వం బి.సిలకు కేటాయించిన బడ్జెట్ చాలా తక్కువ. బి.సిలను ప్రోత్సహించి వారు వారి కులవృత్తులను చేసుకునే విధంగా చేయూతనివ్వండి. వారికి అన్ని రకాలుగా చేయూతనివ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

పక్కా గృహాలకు సంబంధించి గ్రామాలలో ఎదురవుతున్న సమస్యలు ఇక్కడున్న ఎమ్మెల్యేలందరికీ తెలుసు. పక్కా గృహాలకు ఈ బడ్జెట్‌లో కేటాయించింది రూ.1000 / కోట్లు. రూ.1000 కోట్లతో ఎన్ని గృహాల నిర్మాణం చేపడతారనేది ఆలోచించాలి. కేటాయించిన బడ్జెట్ ప్రకారం నేను లెక్కలేసి చూస్తే ప్రతి నియోజకవర్గానికి 30 నుంచి 40 ఇండ్ల వరకే నిర్మాణం చేపట్టడానికి ఆస్కారమున్నది. ముఖ్యమంత్రి గారు పదే పదే పక్కా గృహాల కోసం ముందుగా స్థలం కొని ఆ తరువాతనే ఇండ్ల నిర్మాణం చేపడతామన్నారు. గౌరవ సభ్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు చెప్పినట్లుగా పాత బకాయిలే రూ.1500 కోట్లు ఉన్నాయి. కానీ ఈ బడ్జెట్‌లో రూ.1000 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇప్పటికే ఇండ్ల నిర్మాణం చేసుకున్న వారికి కూడా ఎనిమిది నెలల నుంచి బిల్లులు రాలేదు. పేదవాడు సగం ఇంటి నిర్మాణం చేసుకొని శ్లాబ్‌వేసి మధ్యలో పని ఆపేసుకొని తిరుగుతుంటే ఎమ్మెల్యేలందరికీ ఇబ్బందికరంగానే ఉన్నది. ఇంటి నిర్మాణం చేసుకొన్న తరువాత ఎనిమిది నెలలైనా ప్రభుత్వం నుంచి రావలసిన బిల్లులు రాక అప్పులు చేసి అవి తీర్చడానికి పట్టణాలకొచ్చి కూలీ పనులు చేసుకుంటున్నారు. కాబట్టి దయచేసి పాత బకాయిలన్నీ ఇప్పించే ఏర్పాటు చేయమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గృహ నిర్మాణానికి కేటాయించిన బడ్జెట్‌ను పెంచే ప్రయత్నం చేయండి. మీరు ఒక జిల్లాను ఆదర్శంగా తీసుకుంటామన్నారు. మీరు మెదక్ జిల్లాను ఆదర్శంగా తీసుకున్నా మాకేం అభ్యంతరం లేదు. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారిని ఎన్నికలలో గెలిపించిన మెదక్ జిల్లాను ఆదర్శంగా తీసుకొని 5,000 పక్కా గృహాల నిర్మాణం చేపడతామన్నారు. ఆ విధంగా కార్యక్రమం చేపడితే రూ.1700 కోట్లు కావాలి. కానీ మీరు బడ్జెట్‌లో కేటాయించింది రూ.1000 కోట్లు మాత్రమే. ఇందిరమ్మ గృహాలలో అవకతవకలు జరిగాయన్నారు, అది నూరు శాతం కరెక్టు, మేం

కాదనడం లేదు. గ్రామాలలోని ఇందిరమ్మ గృహాలలో రాజకీయ నాయకులు బ్రోకర్లుగా మారి విపరీతంగా సంపాదించుకున్నారు. ఆ విధంగా సంపాదించుకున్న వారు ఇప్పుడు అధికార పార్టీలోనే ఉన్నారు. నేను వారి పేర్లు చెప్పదల్చుకోలేదు.

హౌసింగ్ విషయంలో కుంభకోణం జరిపిన వారు, చేయించిన వారు ఇప్పుడు అధికార పార్టీలోనే ఉన్నప్పటికీ వారి మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలకు అనుమానాలు వస్తున్నాయి. ఇందిరమ్మ గృహాలలో బాగా అవకతవకలు జరిగాయి కాబట్టి మీరు తీసుకోబోయే చర్యలకు మా పార్టీ సహకారం పూర్తిగా ఉంటుంది. ఎన్నికలకు ఆరు మాసాల ముందు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. ఆర్డీఓ గారు, హౌసింగ్ ఈఈ గారు, మండల నోడల్ ఆఫీసరు ముగ్గురు కలిసి గ్రామాలు తిరిగి ఇళ్లు కట్టుకోకుండా, కట్టుకున్న ఇంటికి బిల్లులు రాకుండా ఉన్న వారెవరని ఆ ముగ్గురు టీమ్ కలిసి గ్రామ గ్రామానికి తిరిగారు. ప్రతి గ్రామంలో 50, 60, 70, 80 దొరికాయి. ప్రతి నియోజకవర్గంలో 2,000 నుంచి 3,000 వరకు దొరికాయి. ఇండ్లు కట్టుకోక కొంత మంది, కట్టుకొని బిల్లులు రాక కొంత మంది ఉంటే వారి వివరాలు తీసుకొచ్చి నిధులు మంజూరు చేశారు. అటువంటి వాటికి కూడా బిల్లులు చెల్లించకుండా పెండింగులో పెట్టారు. ఇటువంటి బకాయిలు చెల్లించడానికే సుమారు రూ.1200 కోట్లు కావాలి కాబట్టి సంబంధిత బిల్లులు చెల్లిసారా లేదా అనే విషయంలో ప్రభుత్వం వివరణ ఇవ్వాలి.

ఈ ప్రభుత్వం కొత్త స్కీము కోసం రూ.1000 కోట్లు బడ్జెట్‌లో కేటాయించారు. మీరు ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద అపోహలు వస్తున్నాయి కాబట్టి క్లారిటీ ఇవ్వమని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పటికి కూడా గ్రామాలలోని ప్రజలు బిల్లులు వస్తాయనే ఆశతోనే ఉన్నారు. సమావేశాలు పూర్తయిన తరువాత ఏ ఎమ్మెల్యే గ్రామాలకు వెళ్లినా పేద ప్రజలు నా ఇంటి బిల్లు ఏమైందని అడిగే పరిస్థితులున్నాయి. గృహ నిర్మాణానికి ఈ బడ్జెట్‌లో కేటాయించిన రూ.1000 కోట్లు సరిపోవు. పాత బిల్లులు క్లియర్ చేయడానికి బడ్జెట్ ఎక్కడి నుంచి తెస్తారు? కొత్తవాటికి ఏం చేస్తారు? ఈ ప్రభుత్వం కొత్తగా నిర్మాణం చేపట్టబోయే ఇండ్లకు కూడా స్థలాలు కొనుగోలు చేయాలి. ఇంటి స్థలాలు కొనుగోలు చేయాలన్నా విపరీతమైన ధరలున్నాయి. ఈ ప్రభుత్వం ఉద్దేశం మంచిదే. కానీ సంబంధిత స్కీమును అమలుచేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి. రెండు బెడ్‌రూముల ఇంటికి రూ.3,50,000/ ఇస్తామన్నారు మంచిదే. కానీ ఆచరణలో ఇబ్బందులు ఎదురవుతాయి కాబట్టి ప్రభుత్వం కొంత రిస్క్ తీసుకోవాలి. గతంలో ఎన్.టి.రామారావు గారు పక్కా గృహాల నిర్మాణం చేపడితే ఎంత మంచి పేరు వచ్చిందో భవిష్యత్తులో టి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి కూడా అదే మంచి పేరు వస్తుంది.

ఎస్.సి కార్పోరేషన్‌కి కూడా నిధులు చాలా తక్కువ కేటాయించారు. దళితులకు భూమి పంపిణీ చేయడం కోసం రూ.1000 కోట్లు కేటాయించారు. నేను దీనిని విమర్శించదల్చుకోలేదు. మొత్తం 12 లక్షల కుటుంబాలున్నాయి కాబట్టి మీరు కేటాయించిన రూ.1000 కోట్లతో పథకం అమలు కాదు. కేవలం ఎస్.సిలకు రూ.1000 కోట్లు కేటాయించామని చెప్పుకోవడానికే అవకాశముంటుంది. ఏ మారుమూల గ్రామంలోకి వెళ్లినా ఎకరం భూమి రూ.5 లక్షలకు పైబడి ఉంటున్నది. దళితులకు ఉపయోగకరంగా ఉండే భూమిని ఇవ్వాలనే ఉద్దేశంతో అధికారులు గ్రామాలలో సర్వే చేస్తున్నారు కానీ ఎక్కడా భూమి దొరకడం లేదు కాబట్టి ప్రభుత్వం ఇచ్చే ధరను పెంచాలి. మీరు కేటాయించిన నిధులకు ప్రతి నియోజకవర్గంలో నలభై మంది దళితులకు కూడా మూడెకరాల భూమి పంపిణీ చేయడం కష్టం. అంటే అయిదు సంవత్సరాలలో మీరు ఎంత మంది దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేయగల్గుతారు? ఒక్క సంవత్సరమే పథకం అమలు చేయాలని మేం చెప్పడం లేదు. మీరు కేటాయించిన బడ్జెట్‌ను చూసిన తరువాత ఎన్ని సంవత్సరాలలో పథకం పూర్తిగా అమలు చేయగల్గుతారనే ఆలోచన వస్తుంది. దయచేసి బడ్జెట్ కేటాయింపులను పెంచండి. బడ్జెట్ కేటాయింపులు పెంచకపోతే మీ ఆలోచన వృథా అవుతుంది. కాబట్టి దళితులకు మూడెకరాల భూమి పంపిణీ కోసం బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. వాస్తవంగా ఎస్.సి, ఎస్.టిలు టి.ఆర్.ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించారు.

ఎస్.టిలకు సంబంధించి కూడా స్కీము పెట్టారు కానీ అది ఇప్పటివరకు మొదలు పెట్టలేదు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎస్.టిలకు సంబంధించి మూడెకరాల భూమి పంపిణీ చేస్తామని చెప్పారు కాబట్టి గిరిజనులు చాలా ఆశగా ఎదురు చూస్తున్నారు.

**11.30 ఉ.** మా నియోజకవర్గంలో, జిల్లాల్లో, గ్రామాల్లో వేశారు. నేను అంటె కెసిఆర్‌కు అభిమానం. మాకు భూములు వస్తాయని ఆశతో వున్నారు. దయచేసి, రెక్వెస్టు చేస్తున్నాను. వారి ఆశలు తీర్చడానికి ఎక్కువ నిధులు పెట్టె ప్రయత్నం చేయండి. బిసిల విషయం వచ్చినప్పుడు వారికి తక్కువ బడ్జెట్ పెట్టారు. మా కృష్ణయ్యగారు చెప్పారు. బిసిలకు పూర్తిగా అన్యాయం జరిగింది. బిసిల

విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రెక్వెస్టు చేస్తున్నాను. కులవృత్తులు, చేతివృత్తులు, కళాకారులు వున్నారు. వారి గురించి కూడా ముఖ్యమంత్రిగారు చెప్పారు. నిన్న వాయిదా తీర్మానాన్ని ఇచ్చారు. చర్చకు రాలేదని అలిగి పోయారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.3 ద్వారా 26 వెనకబడిన కులాలను బిసి జాబితా నుంచి తొలగించారు. తూర్పు కాపు, కళింగ, కొప్పువెలమ, సెట్టి బలిజ, బండారు, నక్కల, మందుల, మోట, సామల ఇలా 26 కులాలు వున్నాయి. వాటిని తొలగించడం జరిగింది. వీరు మొత్తం హైదరాబాదులో వుంటారు. శ్రీకాకుళం నుంచి విజయనగరం, వైజాగ్ నుంచి వచ్చిన వారు దాదాపు 50-60 వేలు వుంటారు. అందరిని కలుపుకుని పోతారని, కంటికి రెప్పలాగా కాపాడతారని ముఖ్యమంత్రిగారు పదే పదే చెప్పుతుంటారు.. ఇది ఏమి పద్ధతి అండి? ఏ పార్టీ నుంచి వచ్చినా, కంటికి రెప్పలాగా కాపాడతామని అంటారు. మళ్లీ, 1956, అంటారు ఎందుకండి, ఇవన్నీ? ముఖ్యమంత్రి గారిని అభినంధిస్తున్నాను. అందరిని కలుపుకు పోతామంటున్నారు. వ్యతిరేకత చేసిన వారు, తెలంగాణా పూర్తిగా రాకుండా అడ్డుకున్న , వారందరిని కలుపుకుని, పోయినప్పుడు, దయచేసి, విద్యార్థులు, నిరుద్యోగులు, యువకులు ఎంతో ఆశతో వున్నారు. మీ మీద ఆశతో వున్నారు. చాలా మంది కార్మికులు, పిల్లలు, యువకులు, అందరు కూడా సపోర్టు చేశారు. తెలుగుదేశం పార్టీ పై అభిమానం వున్నా, కేసిఆర్ పై ఆశతో వున్నారు. వారిని నిరాశ పరచకుండా వుండాలి. ఇచ్చిన హామీల గురించి మీ ప్రణాళిక ఏమిటి? మీరు వేసిన అడుగులు అర్థం చేసుకుంటారు వారు. ఆ ప్రయత్నం, భావన కల్పించండి? యూనివర్సిటి విద్యార్థులను పిలిచి మాట్లాడండి, లేకుంటె, విద్యార్థులు రెచ్చిపోతారు. వారిని పిలిచి, అట్లా కాదు, ఇట్లా అని చెప్పండి? చాలా సార్లు ఉద్యమం నడిచినప్పుడు అందరిని కలుపుకు పోయే ప్రయత్నం చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ..... తిడతారు, తిట్టినా మనసులో పెట్టుకోకూడదు. మండి పడతారు, కోపంతో, తిడుతూ వుండవచ్చు. దూరం కొట్టే ప్రయత్నం చేయవద్దు. వారిని పిలిచి సమస్యలు పరిష్కరించండి? ఉద్యమంలో మెయిన్ పాత్ర వహించిన యూనివర్సిటి విద్యార్థులు పూర్తిగా మీ వెంట వున్నారు. దయచేసి, నేను కోరేది ఒక్కటే, విద్యార్థులు, ఉద్యోగుల విషయంలో చాలా ముందడుగు వేయాలి. ముందుకు పోయే ప్రయత్నం చేయాల్సిన అవసరం వుంది. Fee reimbursemen లో కూడా అవకతవకలు జరిగాయి. అన్యాయం జరుగుతా వుంది. ఈఖిఖ పెండింగులో వుంది. ఫీజులు కూడా పెంచారు. అంత ఎందుకు పెంచారు? మన రాష్ట్రంలో ఎక్కువగా వుంది. విద్య విషయంలో ఎక్కడ కూడా వారికి అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత ముఖ్యమంత్రి గారి మీద వుంది. మీరు బడ్జెట్‌లో LKG నుంచి PG వరకు FREE అని చెప్పారు. గ్రామాలలో వున్న స్కూల్సు గురించి ఆలోచించండి? గవర్నమెంటు స్కూల్సును strengthen చేయాలి. ఇంగ్లీష్‌మీడియం నడిపించే ప్రయత్నం చేయాలి. తెలుగు మీడియం వుంటె, పోటీలలో , వెనకపడతారు. గ్రామాలలో తెలుగు మీడియం స్కూళ్లను ఇంగ్లీషు మీడియం స్కూళ్లుగా తెరిపించే ఏర్పాటు చేయండి. రెసిడెన్షియల్ స్కూళ్లుగా చేయండి? మీకు తెలుసు. తొలుత Residential schools పెట్టిన ఘనత NTR గారికే దక్కింది. ఈ రోజు రెసిడెన్షియల్ స్కూళ్లలో SC,ST. పిల్లలు చదువుకుని, ముందుకు పోతున్నారు.. NTR ను మనం గుర్తు చేసుకుంటున్నాము. గ్రామాలలో బాగా సక్సెస్ అవుతున్నాయి. హైస్కూళ్లను రెసిడెన్షియల్ స్కూళ్లుగా మార్చితే పేద విద్యార్థులకు లాభం జరుగుతుంది. పోటీలో ముందు వుంటారు. ఇంటర్వ్యూలో, కాంపిటిషన్‌లో పాల్గొనే అవకాశం వుంటుంది. నిన్న, ఇండస్ట్రియల్ పాలసి గురించి చెప్పారు. చాలా బాగా వుంది. మీకు సహకరించాము . అన్ని ఇండస్ట్రీస్ వస్తే మన తెలంగాణ రాష్ట్రంలో వనరులు ఉన్నాయి. వనరులకు తగినట్లు చేయాలి. బాగా వుంటే , అందరు ముందుకు రావడానికి అవకాశం వుంటుంది. నాకు చాలా మంది ఫోన్ చేశారు. ముఖ్యమంత్రిగారిలో మార్పు వచ్చినట్లు వుందన్నారు. ఇది అన్నారు, అది అన్నారు. 1956 అన్నారు. ఆ రెచ్చగొట్టె విధానం బందు చేయండి? తిట్టడం బందు చేయండి? ఇండస్ట్రీస్ ముందుకు రావడానికి అవకాశం వుంటుంది. నా రెక్వెస్టు ఏమిటంటే, మహిళల విషయంలో కూడా చాలా అన్యాయం జరిగింది అంగన్‌వాడి, IKP , DWAKRA సంఘాలు, ఎంసి కస్టమర్స్ సర్వీసెస్, వీరందరికి కూడా ఏదో ఒక హామీ ఇచ్చారు. అన్ని సంఘాల వారు ఇందిరా పార్కు దగ్గర దర్నాలు చేశారు. TRS పార్టీ వారు ఎన్నికల ముందు హామీ ఇచ్చారు. ఏమి ఇచ్చారో మీకు తెలుసు. అంగన్‌వాడి, ఐకెపి వారు 24 గంటలు గ్రామాలలో పని చేస్తుంటారు. పొద్దున లేస్తే ఒకటే పని. అన్ని ప్రభుత్వ స్కీమ్స్ వారి నెత్తి మీద పడతాయి. వారిని పిలిచి మాట్లాడండి? డ్వాక్రా మహిళలకు ఏదో 2000 జీతము ఇస్తున్నారు . వారిని కూర్చోపెట్టి, సెటిల్ చేయాలని రెక్వెస్టు చేస్తున్నాను. బీడి కార్మికులకు మాట ఇచ్చారు.. ఇచ్చిన మాటను తప్పకుండా అమలు చేస్తే చాలా హ్యాపీ. ఒప్పుకున్న దానికి మా పార్టీ తరఫున thanks . అంగన్‌వాడి, ఐకెపి వారి సమస్యను

పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి. గ్యాసు రుణాలు పెద్దగా వుండవు. ఎన్నికల మేనిఫెస్టోలో లేనివి చేస్తున్నారు. "డ్వాక్రా" రుణాలు మాఫీ చేయండి? ప్రతి కాన్స్టిట్యుయెన్సీలో మహిళలు అడుగుతున్నారు. ఈ సంవత్సరం కాకున్నా, వచ్చే సంవత్సరం అయినా మాఫీ చేయండి? గ్యాసు కనెక్షన్లు వున్నాయి. నేను ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను. నియోజకవర్గంలో, 4–5 వేలు మంజూరు చేశారు. వికలాంగులు, ఇతర దిక్కులేని వారికి గ్యాసు కనెక్షన్, ప్రతి నియోజకవర్గంలో మంజూరు లెటర్సు ఇచ్చారు. గ్యాసు కనెక్షన్‌వారు అందరు మాకు డబ్బులు వస్తే ఇస్తామని తిరుగుతూ వున్నారు. 8 నెలల నుంచి తిరుగుతున్నారు. దానిని రెక్టిఫై చేయండి? గ్రామ సభపెట్టి సెలెక్షన్ చేశారు. దయచేసి, రెక్టిఫై చేసే ప్రయత్నం చేయండి? కొత్త కనెక్షన్లు ఇవ్వండి? ఇప్పటికి గ్రామాలలో తిరుగుతున్నారు. చాలా మంది MLA లకు తెలుసు. విద్యుత్ విషయంలో కూడా సోలార్‌ను తీసుకురండి? 100 పర్సెంటు సబ్సిడి ఇవ్వండి? ఇది సక్సెస్‌ఫుల్ స్కీము. నేను కూడా రెండు సోలార్ పంపులు పెట్టి వ్యవసాయం చేస్తున్నాను. చాలా మంది చేస్తున్నారు. 100 పర్సెంటు కేంద్రం, రాష్ట్రానికి ఇస్తున్నది. తప్పకుండా, సోలార్‌ను చేస్తే పవర్ ఇబ్బంది వుండదు. ఇండస్ట్రీస్ వారికి, రైతులకు ఇచ్చే అవకాశం వుంది. చాలా మంది ముందుకు వచ్చే అవకాశం వుంది. విద్యుత్ ఎన్ని గంటలు ఇస్తారో చెప్పండి? వరి వేయవద్దని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వేసుకుంటలేరు. ఇచ్చే కరెంటు 3,4,5,6 గంటలా ఎంత ఇస్తారో క్లారిటి ఇస్తలేరు. మైనారిటిల విషయంలో కూడా చాలా అన్యాయం చేశారు. గల్ఫ్ బాధితులున్నారు. రెవిన్యూ డివిజన్స్ కొత్తవి చేస్తామన్నారు . ఇంతవరకు చేయలేదు . ప్రభుత్వానికి అమర వీరుల విషయంలో ఇంతకు ముందు చెప్పిన మాటలు మళ్లీ చెప్పుతున్నాను. అమర వీరుల వషయంలో మీరు తీర్మానం చేశారు. 1200 వందలు అని booklets పంచారు. పాతవి, 369 వుంటుంది. మీరు ఇచ్చిన లిస్టు. మీరు ఇచ్చింది, రు 100 కోట్లు. రు. 10 లక్షలు అయితే, 1600 ఇచ్చినా , 16 లక్షలు అవుతుంది. అది సాధ్యం చేయగలరా? బరోసా వుంది, మీ మీద అందరికంటె ఎక్కువ బరోసా వుంది. దయచేసి, నేను ఒక్కటే చెపుతున్నాను. తెలుగు దేశం పార్టీని తిట్టడం బందు పెట్టుకోండి? బాధ్యత పెట్టుకోండి, కాంగ్రెసును ఎందుకు ఓడకొట్టారు. అసలు వారు తెలంగాణఇచ్చారు. మాకు 15 ఏళ్ల శని వుంది. 15 ఏళ్ల వనవాసం వుంది. 10 ఏళ్లు పోతే, ఇంకా 5 ఏళ్లు వుంటుంది. మేము అంతా పాండవులము, మీరు కౌరవులు. మా రేవంత్‌రెడ్డి గారు, అర్జునుడు, పోరాటం చేస్తున్నారు. మీరు భయపడుతున్నారు. రేవంత్‌రెడ్డి గారిని చూస్తేనే గజగజలాడుతున్నారు. ఏందుకు భయపడుతున్నారు? మాకు ఇంకా 5 సంవత్సరాలు శని వుంది. ఇంకా ఒక సంవత్సరం అజ్ఞాత వాసం వుంది, శిక్ష వుంది. మేము ఏమి తప్పు చేయలేదు. శిక్ష అనుభవిస్తున్నాము. దౌర్జన్యం బందు చేయండి? కుట్రలు చేయకండి? మీరు ఏన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఇంప్లిమెంటు చేయండి? మా పూర్తి సహకారం వుంటుంది. ఎన్నికల మ్యానిఫెస్టోను ముందు పెట్టుకోండి? అందులో వున్నవి అమలు చేసే ప్రయత్నం చేయండి? ముఖ్యమంత్రి గారిని రిక్వెస్టు చేస్తున్నాను. అన్ని రాజకీయ పార్టీలం, చెప్పుతున్నాము. మేము హర్షిస్తాము. ప్రతి విషయంలో, సీనియర్ లీడర్సును పిలువండి, మాకు చెప్పండి? పక్క రాష్ట్రంతో మాట్లాడడానికి సిద్ధంగా వున్నాం. తిట్టే ప్రయత్నం చేయకండి? కేంద్రాన్ని తిట్టకండి? కేంద్రంలో బిజెపి వారితో వున్నాము . రెస్పాన్సు తీవ్రంగా వుంది. ప్రపోజల్స్ తీసుకురమ్మని కేంద్రం అన్నది. ఇఐ ఛైర్మన్‌ను హరీష్‌రావుగారు కలిసారు. మేము కూడా కలిశాము.

**11.45 ఉ.** అధ్యక్షా, కొంత లాభం జరిగింది. టిడిపి ఎమ్మెల్యేలను గుంజుకుంటేనే, టిడిపి పార్టీని ఒత్తిడి చేస్తేనే.. అనే ఆలోచనను మీ మనస్సులో నుండి తీసేయండి. ప్రతిపక్షాలు ఉండాలి, మిత్ర పక్షాలు ఉండాలి, అన్ని గుంజుకొని మీరు చేసేదేమీ లేదు. మీ మంచి కోసమే చెబుతున్నాను. మీరు కేంద్రంతో, ప్రక్క రాష్ట్రాలతో, మాతో మంచిగా ఉండండి, మేము ఈ రాష్ట్రానికి పూర్తిగా సహకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANAGUTTA): Hon'ble Speaker Sir, before I speak on the Appropriation Bill 2014, I would like to point out that the Finance Minister tabled the Statement of Fiscal Policy only today, though the State Budget was presented on 5th of this month. I would like to remind that as required U/s. 5 of the A.P., Fiscal Responsibility and Budget Management Act 2005, the Finance Minister has to table the Statement of Fiscal Policy while presenting the Budget. Though he presented the Budget for 2014-2015, the statutory Statement of the Fiscal Policy was not

tabled on that day. I may also point out that in compliance of the relevant provisions of the Fiscal Responsibilities and Budget Management Act 2003, and the Rules, the Central Government is required to lay before the House of Parliament, the Macro Economic Framework Statement, Medium Term Fiscal Policy Statement and Fiscal Policy Strategy Statement along with the Annual Financial Statement and Demand for Grants. This is the practice being followed by the Centre since 2004 when the Union Finance Minister tabled the three documents as required under the FRBM Act when he presented the Budget.

Sir, I don't know why the Tenlangana Finance Minister deviated from this tradition. Similarly, the Andhra Pradesh Finance Minister Mr. Y.Ramakrishnudu has also not presented the Statement of Fiscal Policy along with the Budget but, later tabled on the last day of the Session i.e., September, 2014. It is a strange coincidence that both the Finance Ministers seems to be acting as twins.

Sir, while participating in the Debate on the State Budget, I have been demanding the Government to come out with a white paper on the current financial situation of the Telangana State. I had made the demand repeatedly since the Statement of Fiscal Policy was not tabled and my demand was also supported by the Leader of the Opposition Mr.Jana Reddy saab. Hon'ble Speaker Sir, I may recall that the Statement of fiscal policy presents the micro economic framework of the Government. U/s.5 and 6 of the A.P. FRBM Act 2005, the Statement Government is required to present overview of the economy along with analysis and growth on the sectoral composition of GSDP and an assessment of the State Government finances and future prospects through the State Legislatures. Sir, though the Finance Minister has table the Statement of Fiscal Policy only in the morning, I glanced through the documents giving an overview of the economy. The Finance Minister pointed out that the average growth of GSDP is 9.83% from 2004-2005 to 2014-2015 at the constant prices. In the same breadth, he observed that the growth of economy has been witnessing a decline mainly due to decline in industrial growth and slow pace of service sector growth. Again the figures given in the document shows that the Per Capita income of Telangana has increased from Rs. 51,955 crore in 2009-2010 to Rs. 93,151 crore in 2013-2014. These figures are not my figures. I do not know what answer the Hon'ble Finance Minister has for this point, which I have just mentioned. Sir, in the Medium Term Fiscal Policy Statement, form F-2, the Finance Minister has not given any comparative data on the revenue surplus or deficit, fiscal deficit, total outstanding liabilities, targets and achievements for the previous year on the ground that Telangana is new formed State. He has stated in the Budget Speech in page 32 that the fiscal deficit of the State is estimated at Rs.17,399 crore and the estimated fiscal deficit is 4.79%. The A.P., FRBM Act stipulates that the fiscal deficit shall be 3% of the estimated GSDP and as per the stipulation; the fiscal deficit has to be only Rs. 10,895 crore. The estimated deficit for 2014-2015 exceeds the stipulated figures by

Rs. 6474 crore or 1.79% in the Budget Speech and other documents. So, I would like to have a clarification on this. Is it right or wrong? That needs to be clarified. Sir, as per the law, if the fiscal deficit exceeds the stipulated percentage, the State Government has to obtain the permission of the Central Government for amending the FRBM Act accordingly. Though the Finance Minister has written to the Central Government and the Hon'ble Chief Minister too has addressed a letter to the Union Finance Minister seeking relaxation of the fiscal deficit norms as the newly formed Telangana State is facing severe financial constraints, it is unfortunate that there has been no response from the Central Government so far. I would like to know from the Finance Minister and the Hon'ble Chief Minister whether they have got any response in the last few days and if not, what do they propose to do to overcome the complexities arising from violations of FRBM norms. This is again very important question which needs to be answered. As per the 13th Finance Commission Recommendations, which have been accepted by the Central Government, the State Government has to get back the path of fiscal consolidation after the disruption caused in 2008-09 and 2009-10. They should eliminate revenue deficit together by 2014-2015 and the general category states have to achieve fiscal deficit of 3% of GSDP by 2013-2014. States have been asked to amend FRBM Act, to build on the fiscal reforms path work, worked out states specific grant recommendation for a State should be released upon compliance, borrowing limits of the States have to be worked by Union Finance Minister, thus acting as enforcing mechanism by fiscal collection in States. In other words, the Central Government is empowered to stop the release of States specific recommendations, if there is no compliance of FRBM norms. Sir. I have been glancing the Finance Department portal of the Government of Telangana, the data furnished regarding the HOD wise Budget Release Orders and BRO amount, and according to that, a total of 905 BROs were issued for a total sum of Rs.17088 crore for 139 heads of department Offices. Is this right or wrong? If I am wrong I may be corrected. Sir, for Minorities Welfare Department, 5 BROs were released for an amount of Rs.112.50 crore. This is the position. Anybody can go and see rightaway. So far, the Finance Department released about 17% of total budget allocation for all the HODS together. For Minorities Welfare Department, only 11% of the budget allocation has been released. In the next four months, the Finance Department would need to release almost 83% i.e., Rs. 83,550 crore. I repeat almost 83% i.e., Rs.83,550 crore of overall state allocation in 89% Rs. 921 crore of Minorities Welfare allocation. This looks like a Herculean task. Since the budget released would be made in tune with the revenue flow into the Government treasury, the Government has earmarked allocation of Rs. 23,717 crore towards salaries and allowances of Government employees during 10 months of 2014-2015 Financial year. Out of the releases Rs.17,088 crore, the salary and allowances will take away Rs.14,230 crore for the 6 months i..e, from June to November 2014. Only Rs.2858 crore remained for all other schemes, developmental activities, subsidies

interest payment. These are not my figures. These are the figures given in Volume 8/2 and it is the official data. Now the question arises as to how we are going to develop just in Rs.2858 crore, which are remaining. According to the official data, tax revenue collection so far worked out to Rs.16,300 crore in the six months period as against the budgeted target of RS.35,378 crore for 10 months. The tax revenue collections are only Rs.16,300 crore in the last 6 years and the target was Rs.35,378 crore. The Finance Minister said that the Telangana is a new state and there are no past trends with regard to revenue collection and therefore it is difficult to make a realistic assessment of revenues in 2014-2015.

Coming to non tax, revenue that is estimated at Rs.13,242 crore in the budget. The non tax revenues include Rs.6500 crore from the auction of Government lands. I do not know when are they going to realize this amount? However, I may point out that collections under Commercial Taxes so far worked out to Rs.12,000 crore as against the budgeted target of Rs.26,963 crore. The State Excise fetched Rs.1600 crore out of the target of Rs. 2823 crore.

Đèþ$.12.00 /mmg/mm

12.00 ప. Similarly, Stamps and Registration fee collections worked out to Rs.1100 crore as against the target of Rs.2584 crore and more over Motor Vehicles Tax collections came to Rs.760 crore as against the target of Rs.2,227 crore. The target for motor vehicle was Rs.2,227 crore and what is the achievement? Today it is Rs.760 crore only. Thus, the State Tax collection so far works out to only 46% of budgeted figures and the remaining 54% i.e., Rs.19,078 crore have to be collected in next four months. Hon'ble Speaker Sir, these are not my figures. These figures are there in volume 2 and official data is there. I really fail to understand as to how are we going to achieve the target? How is it possible? Is it realistically possible? Can we do it? Sir, we do not have the figures regarding revenue realized towards the share of central taxes, grants in aid, the Central Government non tax, revenues of the State in open market loans and other loans in the last six months. However, from the releases made through BRO so far, it is obvious that the Government has been releasing the funds in tune with revenue flows. We do not know whether the State is expecting bonanza of revenues from all the sources in the next four months to realize this ambitious budgetary target of Rs.1638 crore. I really fail to understand. Sir, I would like the Finance Minister to table a detailed Statement of State Finances during the first 6 months i.e., June-November 2014 of the State Budget giving data on revenue collections under different heads and budgetary releases under various heads of accounts and the achievement in terms of target for 2014-2015. This will enable us to understand the true picture of the State Government's financial help. Sir, I have been coming on record. My words were taken wrong. The Government felt hurt when I used the word and stated in this august House few days back that our finances are worst than the power crisis of the State. I also did come on record and said that whatever the finances are, the state of finances is not because of the Telangana Government but it is because of the other Governments who had ruled the State of Andhra Pradesh.

The Total amount of all these Departments is 482409.87. Out of it a compulsory 15% allocation has to be made for the minorities under the 15 Point Programme.

To protect the Wakf properties whenever a person goes for building permission he is supposed to get NOC from the Revenue Department. I request the Government to please make it compulsory that an NOC should be sought from the Wakf Board and from the Endowment Board also because a lot of endowment and Wakf lands are getting allotted by none other than the Government itself. To protect these lands we can have legislation or we can issue a G.O that for building permission it is mandatory that one should get NOC from Revenue Department, Endowments and the Wakf Board. In this way we can protect the Wakf lands.

I have a request about Christmas.

In the Government Calendar three working days can be reduced and we can compensate these by making three Second Saturdays as working days for all those people who would be availing Christmas holiday and Eve holiday. This will send a good message.

Christmas is coming and if this announcement is made I think the entire Christian community will be very happy and they will celebrate Christmas in a different way this year. I think we need to do that.

When I have a glance about TRS Election Manifesto I find that that they have made various promises and they made one promise about Pay Scales and Pensions to be on par with the Central Government employees.

The 10th Pay Revision Commission Report has been submitted to the Governor by P.K. Agarwal in June, 2014. However, both the State Governments of Andhra Pradesh and Telangana have not taken any action on this. Madam, it is very necessary.

The P.K. Agarwal Commission is leant to have recommended two years of maximum maternity leave for women employees. There is a certain rule in the Central Government Rules with regard to maternity leave. The Commission pointed out that it is high time the State Government implemented the maternity leave on par with the Central Government employees. The PRC also recommended a hike of minimum salary from Rs. 6,700/- to Rs. 13,000 for contract and out sourcing employees. P.K. Agarwal submitted the 10th P.R.C Report to the Governor, Mr. Narasimhan on 1st June. The decision has

been pending with the State Government and I hope and I request the State Government to take a positive decision in this regard and about which what I have mentioned.



12.15 మ.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, నూతన రాష్ట్రంలో, నూతన ప్రభుత్వంలో మొదటి బడ్జెట్ నిధులను ఖర్చు చేసుకోడానికి ద్రవ్యవినియోగ బిల్లును మనం ఈరోజు ఆమోదించుకోబోతున్నాము. ఈ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయ్యింది. ఆరు నెలల పరిపాలన గురించి నేను విమర్శించదలచుకోలేదు, అలాగని సమర్థించలేను. ప్రజా ఆమోదయోగ్యంగా పరిపాలన ఉందా లేదా అనే విషయమై ప్రభుత్వమే బేరీజు వేసుకోవాలి. ప్రతిపక్షాలు ఆలోచన చెయ్యాలి. ప్రజలు ఇప్పటికే తమలో తాము చర్చించుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అనేక తప్పటడుగులు వేస్తూ సాంప్రదాయాలకు విరుద్ధంగా కొన్ని విషయాలలో వ్యవహరిస్తుందని మీ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. అనేక త్యాగాల నేపథ్యంలో ఈ ప్రభుత్వం ఏర్పడింది. 1966 తెలంగాణా ఉద్యమానికి సంబంధించి, నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో, సుమారు 369 మంది విద్యార్థులను నిర్దాక్షిణ్యంగా తుపాకులతో కాల్చి వేసిన సందర్భంలో, ఆరోజు ఉద్యమాన్ని అణచి వేశారు. సుమారు 1200 మంది తెలంగాణా ఉద్యమకారులు ఆత్మబలిదానాలు చేసుకున్నటువంటి చరిత్ర మన తెలంగాణా ఉద్యమంలో కనిపిస్తుంది. ప్రపంచంలో ఏ ఉద్యమంలో కూడా ఇంత మంది ఆత్మబలిదానాలు చేసుకున్నటువంటి పరిస్థితి లేదు. టిబెట్‌లో మనం చూసాము. చైనా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, టిబెట్‌కి సంబంధించిన ఉద్యమకారులు, స్వేచ్ఛకోసం ఆత్మబలిదానాలు చేసుకున్నారు. వారు కూడా 400 పైచిలుకు మాత్రమే ఉన్నారు. మన తెలంగాణా ఉద్యమంలో 1200 మంది తెలంగాణా విద్యార్థులు, ఉద్యోగస్తులు, కార్మికులు బలిదానం చేసుకొని చరిత్ర సృష్టించారు. తెలంగాణా సాధించారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడినప్పటి నుండీ ఒకటే చర్చ. నేను చేసానా, మనం చేసామా, ఐ గౌట ఫ్రీ. ఈ విషయమై ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఈ ఉద్యమంలో విద్యార్థులు, రాజకీయ నాయకులు, ఉద్యోగస్తులు, న్యాయవాదులు, లెక్చరర్స్, టీచర్స్, డాక్టర్స్, కళాకారులు, పాత్రికేయులు ఇలా సకల జనులు ఈ తెలంగాణా ఉద్యమంలో భాగంగా పోరాటం చేశారు. అనేక త్యాగాలు చేశారు. ప్రధానంగా జేఏసి ఛైర్మన్ అయిన కోదండరామ్ గారి నేతృత్వంలో మేమందరం ఆరోజు ఉద్యమంలో పనిచేసిన విధానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. బీజేపికి చెందిన రాజ్‌నాథ్‌సింగ్, సుష్మాస్వరాజ్, ప్రకాశ్ జవ్‌దేకర్, అనేక మంది ఇతర పార్టీల నాయకులు కూడా తెలంగాణా కోసం ఢిల్లీలో, బయట మనకు అండగా నిలిచిన విషయాన్ని గుర్తుచేసుకోవలసిన అవసరం ఉంది. ఒక చిన్న విషయం అధ్యక్షా. తెలంగాణా ఉద్యమానికి సంబంధించి ఒక జాతీయ రాజకీయ పార్టీ నాయకులు మద్దతు ఇవ్వడమే కాదు, పూర్తిగా, ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొనడం జరిగింది. జేఏసిలో కూడా బీజేపి కీలకపాత్ర పోషించింది. పార్లమెంట్‌లో తెలంగాణా ప్రజల గొంతుకైన సుష్మా స్వరాజ్ గారు మనకు అండగా నిలబడిన విషయం తెలుసు. తెలంగాణా ఏర్పడిన తరువాత, తెలంగాణా ఆవిర్భావ ఉత్సవాలకు, తెలంగాణా కోసం పోరాటం చేసిన బీజేపి నాయకులను ఆహ్వానించలేదు. కేంద్రప్రభుత్వాన్ని ఆహ్వానించలేదు. నేను ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లి ఎంతో ఉత్సాహంగా, మా తెలంగాణా రాష్ట్రం వచ్చింది, మా ఆవిర్భావ ఉత్సవాలు జరుగుతున్నాయి, దానికి మీరైనా రావాలని అంటే నేను రాకపోయినా రాజ్‌నాథ్‌సింగ్ గారిని అయినా పంపిస్తానన్నారు. ఆ విషయాన్నే ఇక్కడికి వచ్చి చెప్పాను. కాని మమ్మల్ని ఆహ్వానించలేదు. నేను ఢిల్లీకి ఫోన్ చేసినప్పుడు, అక్కడి పెద్దలు, తెలంగాణా ప్రభుత్వం మమ్మల్ని ఆహ్వానించ లేదు, దయచేసి మీరు ప్రోగ్రామ్‌ని క్యాన్సిల్ చేసుకోకుండా మామూలుగా వెళ్లండి అని చెప్పినప్పుడు ఎంత బాధ కలిగిందో మీ ద్వారా తెలంగాణా ప్రజల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మనకు బీజేపి వద్దు, జేఏసి వద్దు అన్నా ఫరవాలేదు. ఉద్యమకారుల మీద తుపాకులు ఎక్కిపెట్టిన వారు, లాఠీలు ప్రయోగించినవారు మాత్రం కావాలి. ఇది న్యాయమా? ఈ ఆరు నెలల్లో అనేక మంచి పనులు చేశారు, చేస్తున్నారు, చేయాలని మేమందరం కోరుకుంటున్నాము. మనం పోరాటం చేసింది

దానికోసమే. మనమే కాదు కోట్లాది మంది తెలంగాణా ప్రజలు అదే కోరుకుంటున్నారు. అనేక రకాల అన్యాయాలకు, వివక్షకు గురైన తెలంగాణా ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరగాలనే ఆకాంక్షతో అనేక త్యాగాలు, పోరాటాలు చేశారు. తెలంగాణా వచ్చిన తరువాత కొన్ని తప్పటడుగులు వేయడం జరిగిందని మీ ద్వారా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఫీజుల రీయింబర్స్‌మెంట్ పథకం రద్దు చేసినప్పుడు, దానికి ప్రత్యామ్నాయంగా ఇంతవరకూ విధి విధానాలను ప్రజల ముందు పెట్టలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం రద్దు చేసి ఫాస్ట్ పథకం పెట్టారు. జూన్‌లో ఈ పథకాన్ని రద్దు చేసినట్లు ప్రకటించారు. ఇప్పుడు మనం నవంబర్ నెల చివర్లో ఉన్నాము. విద్యార్థులు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ పథకం అమలులో ఉందా లేదా అన్న ఆవేదనతో, భయంతో కౌన్సిలింగ్‌లో పాల్గొన్నారు, అడ్మిషన్స్ పొందారు కాని ఇంతవరకూ ప్రభుత్వం నుండి క్లారిటీ రాలేదు. అదే విధంగా 1956 కంటే ముందు జన్మించిన వాళ్లకు ఫాస్ట్ పథకం వర్తిస్తుందని మీరు ప్రకటించారు కదా, దానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందా అని అడుగుతున్నాను. ఈ ప్రభుత్వాన్ని వ్యతిరేకించినటువంటి వారి గొంతులు మూయిస్తున్నారు. కేంద్రప్రభుత్వాన్ని ఫాసిస్ట్ అన్నారు. ఫాసిస్ట్ అనే పదం రాష్ట్రప్రభుత్వానికే వర్తిస్తుంది. మీడియా గొంతు నొక్కుతున్నారు, జర్నలిస్టులను హెచ్చరిస్తున్నారు. మీ ప్రభుత్వానికి అణిగిమణిగి ఉండాలన్న ఆలోచన మంచిది కాదని నేను సానుకూలంగా చెబుతున్నాను. మీకు వ్యతిరేకంగా కొన్ని పత్రికలు వార్తలు రాయడం లేదు, భయపడుతున్నాయి. కొన్ని వార్తా ప్రసార సాధనాలు కూడా, ప్రజలలో ఉండే ఆవేదనను చెప్పలేకపోతున్నాయి, భయపడుతున్నాయి. మా ద్వారా అయినా వినండి. సానుకూలంగా చెబుతున్నాము. నేను విమర్శ చేయడం లేదు. ప్రజలలో, విద్యార్థులలో, ఉద్యోగస్తులలో, బజార్లలో, హోటళ్లలో, కులసంఘాలలో చర్చిస్తున్నటువంటి విషయాలను మీద్వారా నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. ఏమవుతుందో, మమ్మల్ని కూడా పది కిలోమీటర్ల కిందకి తొక్కేస్తారేమో, మా తలలు తీసేస్తారేమో అని భయపడుతున్నారు. ఒక శాసనసభ్యుడిగా, ప్రజల మధ్య జరుగుతున్న చర్చలను మీ ద్వారా ప్రభుత్వానికి సానుకూలంగా చెబుతున్నాను. భవిష్యత్‌లో ఈ ప్రభుత్వం బాగా పరిపాలన చెయ్యాలనుకునే వ్యక్తిని నేను. ఈరోజు మీడియా, మనకు నాల్గవ స్తంభం. దానిని గౌరవించవలసిన బాధ్యత మనకుంది. వాళ్లు తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కాని భయపెట్టకూడదు. లోక్‌పాల్ బిల్లుపై పార్లమెంట్‌లో చర్చ జరిగింది. ఒక శాసనసభ్యుడు ఒక విషయం మాట్లాడినప్పుడు, ఆధారం లేకపోయినా మనం క్షమించే గుణం పాలకులకు ఉండాలి. మనం అధికారంలో ఉన్నాం. ఆరోపణలు వేరు, దాడులు వేరు. గవర్నర్ గారిపై రక్తం వచ్చే విధంగా దాడులు చెయ్యడం వేరు. మహారాష్ట్రకి, మనకి తేడా ఉంది. మనం మహారాష్ట్రప్రభుత్వంలాగే వెళ్దామనుకుంటే వెళ్లండి. మాకు అభ్యంతరం లేదు. స్పీకర్‌గా శాసనసభ్యుల హక్కులను కాపాడవలసిన బాధ్యత మీపై ఉంది. సభలో సభ్యులని మాట్లాడనివ్వకపోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసినట్లవుతుంది. ప్రతిపక్షం, పాలకపక్షం అనే తేడా లేకుండా, ఈ సభలో అభిప్రాయాలను చెప్పే అవకాశం, స్వేచ్ఛ రాజ్యాంగ బద్ధంగా సభ్యులకిచ్చారు. ఆధారరహిత ఆరోపణలు చేస్తే దానిని ఖండించండి. అంతేకాని ఆ సభ్యుడిని మాట్లాడనివ్వకుండా ఉండనివ్వకూడదు. అది మంచి సాంప్రదాయం కాదు. చిన్న విషయం చెబుతాను. డిస్‌మిస్‌కు గురైన సింగరేణి కార్మికులు ఈ నెల 18న ఆందోళనలు చేశారు. 11 సంవత్సరాల నుండి టెంట్ వేసి ఆందోళనలు నడిపిస్తున్నారు. ఆ టెంట్‌ను ఇంతవరకూ తీయలేదు. మొన్న వాళ్లు ప్రదర్శన నిర్వహించారు. ఆవేదన ఉన్నప్పుడు నేచురల్‌గా ప్రభుత్వాన్ని తిడతారు. ఆ వార్తలను లోకల్ సిటీ కేబుల్ ప్రసారం చేసింది. మీరు ఎట్లా ప్రసారం చేస్తారని సిటీకేబుల్‌పై దాడి చేశారు. ఆధారాలున్నాయి, నేను నిరూపిస్తాను. మా పార్టీ విధానం ఇది అనుకుంటే, సింగర్స్ పై, రిపోర్టర్స్ పై, ఆఫీసులపై దాడులు జరుగుతాయి. మనం అర్హులం కాదనే ఆలోచన క్రింది స్థాయిలో ఉన్న మీ కేడర్‌కి వచ్చిందనుకోండి ఆ విధంగా జరుగుతాయి. ఈ రకమైన దాడులు భవిష్యత్‌లో జరగకుండా చూసుకోవలసిన అవసరం ఉంది. ఇంకొక విషయం చెబుతున్నాను. అయ్యప్ప సొసైటీ అధ్యక్షా. సిటీలో అరవై వేల ఇళ్లు ఇల్లీగల్‌గా ఉన్నాయని రెండు, మూడు రోజులు కూలగొట్టాం. ఏమయ్యింది? ఇది భయపెట్టించడానికా, బ్లాక్‌మెయిల్ చెయ్యడానికా! నాకైతే అర్థం కాలేదు.

**12.30 మ.** కానీ ఒక్క అయ్యప్ప సొసైటీ మీదనే ఎందుకు దాడి చేయాల్సి వచ్చింది. ఎందరో త్యాగాల పునాదుల మీద ఏర్పడిన ఈ కొత్త రాష్ట్రంలో ప్రజలు అనేక ఆశలతో ఉన్నారు. అనేక ఆకాంక్షలతో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సంయమనంగా వ్యవహరించాల్సిన అవసరమున్నదని చెప్పడం కోసమే నేను ఈ విషయాలను చెబుతున్నాను. ఏది ముందు ఏది వెనక అనేది ఆలోచించి ఒక ప్రాధాన్యతా క్రమాన్ని చేసుకోవలసి ఉన్నది. ప్రభుత్వం చేయాల్సిన కార్యక్రమాలు ఉన్నప్పటికీ మనకు ఉన్న నిధులు, వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రాధాన్యతా క్రమాన్ని బట్టి చేయాలి. కొన్ని విషయాలలో

నేల విడిచి మనం సాము చేస్తున్నామేమో అని అనిపిస్తున్నది. సాధ్యాసాధ్యాలను, ప్రాధాన్యతా క్రమాన్ని మనం ఎంచుకొని ముందుకెళ్లాల్సిన అవసరమున్నది. టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పారు. కానీ ఆ విధంగా చేయలేదు. అంతే కాకుండా ప్రజలకు ముళ్లు కుచ్చుకుంటే నా పంటితో తీస్తానని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కానీ మెదక్‌లో రైతులు విద్యుత్తు సరఫరా సరిపోక పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చేస్తే వారిమీద లాఠీ చార్జీ చేసి, తలలు పగులగొట్టి చేతులు విరగ్గొట్టారు. మా పార్టీ సభ్యుడు బాధితులందరినీ హైదరాబాదుకు తీసుకొచ్చి ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ చేయించి పత్రికా విలేకరుల ముందు పెట్టి ఆ రైతులందరితో మాట్లాడించారు. రైతులు కరెంటు గురించి అడిగితే వారిని పోలీసులచేత కొట్టించాల్సిన అవసరం లేదు.

ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమాలకు కేంద్ర బిందువు. అటువంటి విద్యార్థులు ఒక్కొక్కరి మీద పదకొండు కేసులు వేస్తే వారు కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు, కొంత మంది జైలుకు కూడా వెళ్లారు. కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేయాలి.

సకల జనుల కుటుంబ సర్వే అద్భుతమైన సర్వే అన్నారు. ఒక్కరోజు సర్వే కోసం లక్షలాది మంది ఉద్యోగులను ఇందులో భాగస్వాములను చేశారు. ఆరోజు మేం కూడా సర్వే చాలా మంచిగా జరిగిందని అనుకున్నాం కానీ ఆ సర్వే ద్వారా వచ్చే రిజల్ట్ ఇంతవరకు ప్రజలకు తెలియడం లేదు. గతంలో ఉన్న రేషన్ కార్డులను, పెన్షన్లను తొలగించి మరలా కొత్త దరఖాస్తులు పెట్టుకోమన్నారు. అక్రమ రేషన్ కార్డులేవైనా ఉంటే వాటిని తొలగించవచ్చు కానీ ఉన్న రేషన్‌కార్డులన్నింటిని రద్దుచేసి కొత్తగా ఆహార భద్రత కార్డులు పెట్టుకోవలసిన అవసరం లేదు. పెన్షన్‌లకు సంబంధించి కూడా సర్వేచేసి ఎవరైనా అనర్హులుంటే వారిని తొలగించవచ్చు. కానీ పెన్షన్‌దారులందరూ వచ్చి తెల్ల కాగితం మీద మరలా దరఖాస్తులు పెట్టుకోవలసిన అవసరం ఉన్నదా? వీటన్నింటి గురించి ప్రభుత్వం మరొక్కసారి ఆలోచన చేయాల్సిన అవసరమున్నది.

రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం వారికి ధైర్యాన్ని ఇవ్వాలి. ఈరోజు కూడా అయిదుగురు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా పత్రికలలో వచ్చింది. కాబట్టి ఈ సభ ద్వారా రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా ఉండే రీతిలో వారి ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించే విధంగా మనందరం పార్టీలకతీతంగా భరోసానివ్వాలి.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంలో అనేక మంది విద్యార్థులు బలిదానం చేసుకునే ముందు బాజాప్తాగా మా చావుకు ఫలానా పార్టీలు కారణమని ఉత్తరం రాసి చనిపోయారు. ఇదే సభలో 1200 మంది విద్యార్థులు బలిదానాలు చేసుకున్నారని పదేపదే చెప్పుకున్నాం. ఇదే సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు తేది.14.06.2014 శనివారం రోజున ప్రవేశపెట్టిన తీర్మానంలో 1200 మంది విద్యార్థులు చనిపోయారని తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయినప్పటికీ ఇప్పటికి కూడా అమరవీరుల సంఖ్య మొత్తం తెలియదని ప్రభుత్వం చెబుతున్నది.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, అమరుల సంఖ్య గురించి ప్రభుత్వం తరఫున ఏ రకమైన కామెంట్ చేయలేదు. ఇంత సంఖ్య, అంత సంఖ్య అని మేం చెప్పలేదు. ఉద్యమం జరిగిన సందర్భంలో అందరం మాట్లాడుకున్నాం. అది అందరికీ తెలుసు. దాంట్లో రహస్యమేం లేదు. ప్రభుత్వం బడ్జెట్ ద్వారా ఇచ్చే నిధులను వివిధ రకాల పద్దుల కింద ఖర్చు చేస్తున్నప్పుడు ఒకసిస్టం అడాప్ట్ చేసి ఇవ్వాల్సి ఉంటుంది. విద్యార్థుల మీద ఉన్న కేసులను మాఫీ చేస్తామన్నాం. విధానపరమైనవి మాఫీ చేస్తాం కానీ కొన్ని కేసులను ఒకేసారి కొట్టివేయడానికి కూడా అనుకూలంగా ఉండవు. వాటికి వివిధ రకాల కారణాలను చూపించాల్సి ఉంటుంది. అంతే కాకుండా అమరుల సంఖ్య గురించి ఇప్పటివరకు ఎవరూ ఒక నిర్ధారణకు రాలేదు. కలెక్టర్లకు మేం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఇప్పటివరకు వారికి అందిన సమాచారం ప్రకారం పరిహారం చెల్లించడం జరిగింది తప్ప ఇంకొకటి కాదు. దీనిని కూడా ఒక ఇష్యూ చేస్తామంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఒకే రోజు ఇన్ని కోట్ల ప్రజలను సర్వే చేసిన ఘన కీర్తి మనకున్నది. కాబట్టి అమరుల గురించి సర్వే చేయడం ఎన్ని రోజులు పడుతుందని నేను అడుగుతున్నాను. మనం శాసనసభలో తీర్మానం చేసి కూడా ఆరు నెలలు అయింది. కాబట్టి అమరుల గురించి సర్వే చేసి వారి సంఖ్య గురించి ఒక నిర్ధారణకు రావాలి. 1200 మంది అమరుల కుటుంబాలను సర్వే చేయడానికి ఆరు నెలల సమయం పడుతుందా అని ప్రశ్నించాల్సి వస్తున్నది. ఆహార భద్రత కార్డులు, పెన్షన్‌లు, అమరుల గురించి, రైతుల గురించి ఈ ప్రభుత్వం వివరాలు సేకరించడానికి వ్యవస్థ ఉన్నప్పటికి కూడా ఆలస్యమైతున్నదనే విషయాన్ని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ప్రభుత్వం ఒక ఉమ్మడి బాధ్యతగా, సమిష్టి నాయకత్వం మంత్రివర్గంలో ఉండాలి. మనం గమనిస్తున్న విషయమేమిటంటే కొంత మంది మంత్రులు వారి శాఖలకు సంబంధించిన జవాబులు కూడా చెప్పలేని పరిస్థితులలో ఉన్నారు. ఇది నేను విమర్శించడానికి చెప్పడం

లేదు. కేవలం ఒక నిర్మాణాత్మకమైన సూచనగా నేను చెబుతున్నాను. శాసనసభలో జరిగే కార్యక్రమాలు కేవలం కొంత మంది చుట్టే తిరుగుతున్నాయి కాబట్టి ఈ విషయంలో కూడా మార్పు రావలసిన అవసరమున్నది. ఎప్పుడైనా సంబంధిత శాఖల మంత్రులు వారి శాఖకు సంబంధించిన జవాబులు వారే చెప్పాలనే విషయాన్ని గుర్తు చేయాల్సిన బాధ్యత నాపై ఉన్నది. అంతే కాకుండా సభాపతిగా మీకు కూడా వారిని రక్షించాల్సిన బాధ్యత మీపైన ఉన్నది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: కిషన్‌రెడ్డి గారూ, నిన్న సాయంత్రం సభలో అన్ని శాఖలకు సంబంధించిన మంత్రులు జవాబులు చెప్పారు.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: అధ్యక్షా, విద్యుత్తు కోతలు ఆగాలంటే మూడు సంవత్సరాలు పడుతుందని చెబుతున్నారు. రైతు రుణమాఫీ మూడు సంవత్సరాల సమయం పడుతుందని చెబుతున్నారు. రెండు బెడ్‌రూముల ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం వంటి హామీలన్ని ఎప్పుడు నెరవేరుస్తారు? ప్రజలు దేని గురించి ఎక్కువ ఆవేదన చెందుతున్నారో దానికి ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బెల్టు షాపుల మీద ప్రభుత్వం వైఖరి ఏమిటి? బెల్టు షాపుల కారణంగా ప్రజలు ఏ రకంగా నష్టపోతున్నారనే విషయాలను టి.ఆర్.ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా మాట్లాడాం. అంతే కాకుండా అక్రమ సారాను అరికట్టాల్సిన అవసరమున్నది. అక్రమ సారాను క్రమబద్ధీకరించొచ్చు అని ఒక పత్రికలో వచ్చింది. ప్రజల ఆరోగ్యం దెబ్బతినకుండా దానిని కూడా సరఫరా చేస్తామంటున్నారు. ఇది ఒకమాఫియా వంటిది. అక్రమ సారా మాఫియా ఇసుకమాఫియా వాళ్లు ఎప్పుడు కూడా పార్టీలు మారరు కానీ ఎప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోనే ఉంటారు. నిన్న, మొన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్న రెండు మాఫియాలు ఇప్పుడు టి.ఆర్.ఎస్ పార్టీలో చేరుతున్నారు. ఇసుక మాఫియాను అరికట్టకుండా చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టినా ఉపయోగముండదు. ఇసుక కారణంగా వాతావరణ సమతుల్యం, భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయి. ఈ మాఫియాలు అనేక జిల్లాలలో హత్యలకు కూడా పాల్పడుతున్నారు. మా దగ్గర సంబంధిత రికార్డు కూడా ఉన్నది. మీ ద్వారా ప్రభుత్వానికి పంపిస్తాను. ఇసుక మాఫియాను అరికట్టకుండా చెరువుల పునరుద్ధరణ కోసం ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినా లాభం ఉండదు.

17, సెప్టెంబరు తెలంగాణ విమోచన దినం. గతంలో తెలంగాణ విమోచన దినం జరుపుకోవడం గురించి ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా ప్రకటించారు. నా దగ్గర వీడియో క్యాసెట్ కూడా ఉన్నది. ముఖ్యమంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ఎందుకు నిర్వహించరని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి అయినా సరే 17, సెప్టెంబరు తెలంగాణ విమోచన దినాన్ని జరుపుకోవాలని, శాసనసభ్యులందరూ దానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులకు సవాల్ చేశారు. ఇప్పుడు మన తెలంగాణకు విముక్తి లభించినప్పటికీ అధికారికంగా ఉత్సవాలు ఎందుకు జరుపుకోవడం లేదని నేను ప్రశ్నిస్తున్నాను.

ఈ ప్రభుత్వాన్ని నడిపించే స్టీరింగ్ నా చేతిలోనే ఉన్నదని ఒకాయన స్టేట్‌మెంట్‌నిస్తే దానిని ఖండించాలి కదా? ముఖ్యమంత్రి గారు ప్రభుత్వాన్ని నడిపిస్తున్నప్పుడు ఇంకొక పార్టీకి చెందిన వ్యక్తి ఈ ప్రభుత్వాన్ని నేనే నడిపిస్తున్నాను, స్టీరింగ్ నా చేతిలోనే ఉన్నదని స్టేట్‌మెంట్ ఇచ్చినందున బయట ప్రజలు నిజమే అనుకుంటున్నారు. కాబట్టి దీని గురించి క్లారిటీ ఇవ్వాలి. తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించిన వారి చేతికి స్టీరింగ్ ఇవ్వడం కరెక్టా అని నేను మీద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను.

టి.ఆర్.ఎస్.పార్టీలో ఉన్న కొంత మంది ఇతర పార్టీలలోని వారిని బలవంతంగా, నయానా భయానా టి.ఆర్.ఎస్.పార్టీలో చేర్చుకుంటున్న సంప్రదాయం మంచిది కాదు. అది జడ్.పి.టి.సిలు కావచ్చు, శాసనసభ్యులు కావచ్చు, దీని గురించి కూడా ఆలోచన చేయాలి.

టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగులు ఉద్యోగులను పర్మినెంట్ చేస్తారనే పెద్ద ఆశతో ఉన్నారు. వీరు కూడా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఇప్పుడు ఇందిరా పార్కు దగ్గర అన్ని రకాల ఉద్యోగ సంఘాలు ధర్నాలు చేస్తున్నాయి. కాబట్టి ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా ఒకరిని కేటాయించి ఎవరు ధర్నాలు చేస్తున్నారు, ఎవరు ఆందోళనలు చేస్తున్నారనేది వివరాలు సేకరించి వారితో చర్చలు జరిపి ఆ ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడం కోసం కృషి చేస్తామని ముఖ్యమంత్రి గారు చెబితే బాగుంటుంది.

**12.45 మ.** ప్రతిపక్షాలు కావచ్చు, ఇతరులు కావచ్చు ఏదైనా మీకు వ్యతిరేకంగా వున్నప్పుడు మాట్లాడినప్పుడు మంత్రిగారు కావచ్చు ఎవరు అయినా కూడా సంయమనంతో వుండాలి. సహాయ సహకార గుణం మనకు వుండాల్సిన అవసరం వుంది. ఓపిక, నేర్పు, జాలి, క్షమించె గుణం, సద్విమర్శకు స్వాగతం పలికేటువంటి ముఖ్యమంత్రి వుండాలి. ఉద్యమం వేరు, పరిపాలన వేరు అనే

విషయాన్ని గుర్తించుకోవలసిన అవసరం వుంది. ప్రతిపక్షాలు అనేవి ప్రజల పక్షాన నిలబడాలి. అది ప్రభుత్వానికి మంచిది. ఏదో విమర్శించడానికిచెప్పడం లేదు. ఇది ప్రజలలో జరుగుతున్న చర్చ. దీన్ని మీకు చెప్పలేదు అనుకుంటె, మా బాధ్యతలను నిర్వహించలేని వారము అవుతాము. ఈ నిర్మాణాత్మకమైన చర్చ, సమాజంలో జరుగుతున్న విషయం, నిర్మాణాత్మకంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతున్నది. ప్రతిపక్షాల భాధ్యత, ప్రజాస్వామ్యంలో విమర్శించుకునే భాధ్యత వుంది. కొన్ని తడబాట్లు, కావచ్చు, కొన్ని నిర్ణయాలు కావచ్చు. కూలంకషంగా చర్చించుకొని, రానున్న రోజుల్లో, ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి ఫలాలు, మంచి పరిపాలన ఇవ్వాలని ప్రపంచం అంతా ఎదురు చూస్తున్నారు. పోరాటం చేసి తెలంగాణను తెచ్చుకున్నాము. ఏ రకంగా పరిపాలన చేస్తారో, తప్పు జరిగితే దాన్ని పెద్దగా చేసి చూపించాలనే శక్తులు చాలా వున్నాయి. పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణాలో మంచి ప్రభుత్వం ఇవ్వవలసిన అవసరం వుంది. కొన్ని విషయాలు ప్రభుత్వపరంగా మాట్లాడకూడదు. అనేక విషయాలు, విద్యుత్తు కోతలు కావచ్చు, ఫీజు రియింబర్సుమెంటు, స్కాలర్‌షిప్పులు కోతకావచ్చు, వికలాంగుల పెన్షన్‌లో కోత కావచ్చు , వృద్ధాప్యపు పెన్షన్ , వితంతువుల పెన్షన్‌లో కోతలు కావచ్చు రైతుల ఆత్మహత్యల జాబితాలో కోతలు కావచ్చు, తెలంగాణా అమరవీరుల జాబితాలో కోతలు కావచ్చు, మీడియాలో కోతలు కావచ్చు, అసెంబ్లీలో వాక్‌స్వాతంత్ర్యంలో కోతలు కావచ్చు, ప్రతిపక్ష మెంబర్ల ఫిరాయింపు కోతలు కావచ్చు, పేదలకు ఇచ్చే సబ్సిడిలో కోతలు కావచ్చు, పొలిటికల్ జెఏసిలో కోతలు కావచ్చు, ఉచిత విద్యలో కోతలు కావచ్చు. తెలంగాణమంత్రివర్గంలో మంత్రుల కోతలు కావచ్చు. మంత్రివర్గంలో గిరిజనుల కొరత కావచ్చు, దళిత ముఖ్యమంత్రి పదవిలో కొరత కావచ్చు, ఖరీఫ్ పంటలో కొరత కావచ్చు. సాగునీటి నిధులలో కొరత కావచ్చు. విద్యార్థుల ఇన్‌కం సర్టిఫికెటు జారీలో కొరత కావచ్చు. అనేకమైన సంఘటనల విషయంలో జరుగుతున్నాయి. మంత్రులు వ్రాసుకోవాలి. ప్రజల్లో చర్చ జరుగుతున్నది. వచ్చే బడ్జెట్‌లో ఇవన్ని మార్పులు చేర్పులు చేసుకుని, మంచి బడ్జెట్ ప్రవేశపెట్టాలి.

మేడమ్ డిప్యూటి స్పీకర్: అజూట్చుఛీడ చెప్పారు, ఛొొఛిజూప్చే చేయండి? ..

శ్రీ జి. కిషన్‌రెడ్డి:చి ఈ రోజు హైదరాబాదు నగరంలో బంగ్లాదేశ్‌కు చెందిన,

(అంతరాయం)

జమాతుల్ ముజాయిద్దీన్, ఇస్లామిక్ స్టేట్, సిరియా, ఐఖిఐ ఇరాక్, అనేక రకాలైన ఉగ్రవాదులు వుండే కాలంలో, కేంద్ర ప్రభుత్వం నుండి, నేషనల్ ఇన్‌వెస్టిగేషన్ ఏజెన్సీ వారు వచ్చి అరెస్టు చేసేంతవరకు మన పోలీసులకు తెలియడం లేదు. కనురెప్ప పాటు నిదుర పోతే ప్రమాదం జరుగుతుంది. కౌంటర్, ఇంటెలిజెన్సు, ఏజెన్సీ వారు వచ్చి అరెస్టు చేస్తే గానీ, మనకు తెలియదు. ఈ రకంగా అన్ని విషయాలు వున్నాయి. అనేక సంఘటనలు వున్నాయి. ఈరోజు అయ్యప్ప డ్రెస్సులో ఆఫీసర్సు ను డ్యూటీలో రానీయడం లేదు . పోలీసులు కావచ్చు. లాస్టు ఇయర్ మీకు పిటిషన్ ఇచ్చాము . పోలీసు డ్రెస్సు వేసుకున్న అధికారులు, అయ్యప్ప మాల ధరించిన పోలీసులు డ్యూటీలోకి రావద్దని సర్క్యులర్ ఇచ్చారు. ఈ విషయంలో దయచేసి, ప్రభుత్వం ఆలోచించాలి. గతంలో వున్న సంప్రదాయాలకు అనుగుణంగా మంచి పనులు చేయాలి. బిజెపి ఈ ప్రభుత్వానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది. ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న రోజుల్లో కేంద్రప్రభుత్వం నుంచి ఏ సహకారం కావాలన్నా, అందుకు వ్యతిరేకంగా మీరు చేసిన పోరాటం, అవసరం వుంటె, మేము ముందు వుంటాము. ఖచ్చితంగా చెప్పుతున్నాను. హైదరాబాద్ ఏయిర్‌పోర్టుకు రాజీవ్‌గాంధీ, ఎన్.టి.ఆర్‌ల పేర్లు పెట్టకుండా, పివి.నర్సింహారావుగారి పేరు పెట్టాలి. తెలంగాణా బిడ్డ పేరు పెట్టాలి. మా సహాయసహకారాలు వుంటాయని మనవి చేస్తున్నాను. ప్రభుత్వాన్ని విమర్శించడం కాదు . నిర్మాణాత్మకంగా ప్రజలో చర్చ జరుగుతున్నది. ఒక శాసనసభ్యుడిగా ఈ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి ఈ విషయాలు చెప్పాను. మీకు ధన్యవాదాలు చెప్పుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ బాజిరెడ్డి గోవర్దన్ (నిజామాబాద్-రూరల్) : ఇప్పటి వరకు శాసన సభ జరిగినన్ని రోజులు కొంత చెదురుమదురు సంఘటనలు జరిగినా, చాలా ఆహ్లాదకరంగా జరిగాయి. మంచి అడ్వయిజ్‌లు ఇచ్చారు. చివరగా, ఈరోజు ఒక మంచి సంప్రదాయరంగా దీన్ని ఆమోదించి ప్రజల కోసం చేస్తున్నాము. ఖర్చు చేయవలసిందిగా ఎలాంటి వ్యతిరేక భావం చూపించకుండా, తప్పకుండా ఏకగ్రీవంగా ఆమోదిస్తారని ఆశాభావంతో వున్నాం కాంగ్రెసు పార్టీది తప్పు అనడం లేదు . సూచనలు ఇచ్చారు. సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పారు. ఈ రోజు కూడా బంగారు తెలంగాణ దిశ వైపు అడుగులు వేస్తున్న సందర్భంలో, గతంలో, జరిగిన అన్యాయాలు చాలా వున్నాయి. గతంలో కాంగ్రెసు పార్టీలో మంత్రులు, ముఖ్యమంత్రికి, అధికార, ప్రతిపక్ష శాసనసభ్యులకు గానీ వారి పార్టీ వారికి గానీ, కేవలం అడిగిన వారికి మాత్రమే నిధులు ఇచ్చేవారు. అవి కూడా అరకొర నిధులు ఇచ్చేవారు. మంత్రులు అయితే, వారి వారి నియోజకవర్గంలో బాగు చేసుకునేవారు. ఇతర నియోజకవర్గాలను పట్టించుకునేవారే లేరు. కొంతమంది ఈరోజు మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే, బడ్జెట్ కేటాయింపులో కాకుండా ముఖ్యమంత్రిగారు వారు 10లక్షల నుంచి ఒక తట్ట మట్టి పోసి బాగు చేయలేదు. ఖచ్చితంగా 117 శాసనసభ్యులకు ఈ రోజు అర్ అండ్ బి మరియు పంచాయితీరాజ్ శాఖకులకు 17 వేల కోట్లు కేటాయించి బాగు లేని రోడ్లను ఈ 5 నెలలో బాగు చేయడానికి ఆలోచించి, టెండర్లు పిలిచారు. ముఖ్యమంత్రిగారు విశాల హృదయాన్ని అభినంధించాలి. కోడిగుడ్డుకు ఈకలు పీకినట్లు, ..... కోడిగుడ్డుకు ఈకలు వండవు. ప్రతి దానికి ఇది తప్పు, అది తప్పు అనడం సరైంది కాదు. ప్రతి దానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు. బాగా పనిచేసే ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని అపహాస్యం చేయడం మంచిది కాదు. ఈ ప్రభుత్వాన్ని ఇన్ని డబ్బులు ఎట్లా కలెక్టు చేస్తున్నారని అడిగారు. ఒక లక్ష 600 కోట్ల రూపాయల బడ్జెట్‌ని ప్రతిపాదించారు. కేవలం, 75 పర్సెంట్ వుంది సాధ్యమా? 25 పర్సెంటు కాంగ్రెసు పార్టీ శాసనసభ్యులు కాదు అని చెప్పారు. మనసు వుంటే, మార్గాలు వుంటాయి. ఆరోజు తెలంగాణా ఏర్పాటు చేసినప్పుడు ముక్తకంఠంతో, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో, ప్రత్యేక ప్యాకేజ్ కావాలని కోరడం జరిగింది. సభ్యులు కలసికట్టుగా వుండి సాధించుకుంటె, కొంత అభివృద్ధి చేసే అవకాశం వుంటుంది. ఎట్లా ఖర్చు చేస్తారన్న దానికి ఈరోజు మీరు ఒక మాట గమనించాలి. గతంలో ఎన్నికల్లో భాగంగా, గౌరవ ముఖ్యమంతిగారు షార్టు టరమ్ లోన్సును మాఫీచేస్తామన్నారు. ప్రక్క రాష్ట్రంలో వున్న తెలుగుదేశం పార్టీ , చంద్రబాబునాయుడు గారు రుణాలను మాఫీ చేస్తామంటున్నారు. డ్వాక్రా మహిళలకు, రైతులకు మాఫీ చేస్తామన్నారు.. డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తే, 23 వేల కోట్లు అవుతుంది.

1.00 మ. గౌరవ ముఖ్యమంత్రిగారు ఏదైతే చేస్తారో ఆ విషయం గురించి మాత్రమే మాట్లాడుతారు. గొప్పలు మాట్లాడి ఇది చేస్తా, అది చేస్తామని ప్రజలను తప్పుదోవ పట్టించరని మనవి చేస్తున్నాను. ఈ రోజు కాంగ్రెస్ వారు మీకు అధికారాన్ని మేమే ఇచ్చామని చెప్పిన దానికి ముఖ్యమంత్రి గారు పాజిటీవ్‌గా స్పందించి, అందులో మీ పాత్ర ఉంది, మీరు ఇచ్చారనే విషయాన్ని మేము ఒప్పుకుంటామని చెప్పడం జరిగింది. పార్లమెంట్‌లో సుష్మస్వరాజ్ గారు కూడా సపోర్ట్ చేయడం వలనే తెలంగాణా వచ్చిందని ఇంత పాజిటీవ్‌గా ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. అయినా కూడా ఈ రోజు మేము తెచ్చినం, మేము ఇచ్చినామని పదేపదే చెప్పడం జరుగుతుంది. కానీ, ఈ రోజు ప్రజలిచ్చిన తీర్పుని మాత్రం గౌరవించడం లేదు. ఈ రోజు ప్రజలు ఇచ్చిన తీర్పు, ఎవరైతే గత 14 సంవత్సరములుగా పోరాటం చేసి, తెలంగాణా ప్రజల కోసం, మారాష్ట్రం మాకు కావాలి, మా రాష్ట్రం మాకైతేనే మా ఉద్యోగాలు మాకు వస్తాయి, మా నిధులు మాకు కావాలి అని పోరాటం చేస్తున్న ప్రజలకు తండ్రి పాత్ర పోషించి, తన ప్రాణాలను పణంగా పెట్టిన కేసీఆర్ గారిని నమ్మి ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వంలోకి రావాడానికి అత్యధికమెజారిటీ ఇచ్చిన విషయాన్ని మరిచిపోకూడదని మీకు తెలియజేస్తున్నాను.

గతంలో బడ్జెట్‌లో చెరువులకు, కుంటలకు, పంచాయతీ రాజ్‌కు, రోడ్లకు పద్దులు చూస్తే గొప్పగా ఉండేవి గానీ, ఖర్చులు మాత్రం శూన్యంగా ఉండేవి. ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం రూ.10వేలకోట్లతో రోడ్లకు టెండర్లను పిలిచి ధైర్యంగా ముందుకు వచ్చింది ఈ ప్రభుత్వం. తెలంగాణా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, బంగారు తెలంగాణా తేవలనే ఉద్దేశ్యంతో ఈరోజున కాంగ్రెస్, టిడిపి, బిజెపి, ఇండిపెండెంట్ సభ్యుల నియోజకవర్గాలనే తేడా లేకుండా ప్రతి నియోజకవర్గంలో కూడా రోడ్ల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం చేయుతను ఇస్తుంది. ప్రక్క రాష్ట్రంలో ఉన్నటువంటి చంద్రబాబు నాయుడు మరియు ఇతర వ్యక్తులు తెలంగాణ వస్తే రాష్ట్రం అభివృ ద్ధి కాదన్నటువంటి వ్యక్తుల కండ్లు తెరిపించే విధంగా, ఈ తెలంగాణ అభివృద్ధి కావాలనే పట్టుదలతో ఉన్న ముఖ్యమంత్రిగారి చేతిని మీరందరు బలంగా ఉంచాలని కోరుతున్నాను.

45,000 చెరువులకు ప్రభుత్వం పూడికలు తీయాలనే మంచి కార్యక్రమాన్ని చేపట్టింది. 60 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా తట్టెడు మట్టిని కూడా చెరువుల నుంచి తీయలేదు. గతంలో పనికి ఆహారం పథకం పెట్టినప్పుడు చెరువులో కొద్ది స్థలం 100–200 గజాలలోనే పూడిక మట్టిని తీసి గట్టు మీద పోసేవారు. అందువలన కేవలం ఆ గుంతలో మాత్రమే నీరు వచ్చేది. ఆ వచ్చిన కొద్ది నీరు పశువులకు కానీ, మనుషులకు కానీ ఏ మాత్రం ఉపయోగపడేది కాదు. కట్టల మీద ఉంచిన మట్టి ద్వారా లోపలకి నీరు రాకుండా అడ్డుగా ఉండేది. కానీ, ఈ ప్రభుత్వం చెరువు మొత్తం కూడా పూడిక తీసి వచ్చిన సారవంతమైన మట్టిని రైతులకు, మొరంను రోడ్లకు ఉపయోగించాలని సదుద్దేశ్యంతో 5 సంవత్సరాల కాలంలో 45వేల చెరువులకు పూడికలు తీసి గ్రామాల్లో నీటి లభ్యతను పెంచాలని పని చేస్తున్నది. గత 60 సంవత్సరాల క్రితం చెరువులు సాగు నీటికి, మానవాళికి ఏవిధంగా ఉపయోగపడ్డాయో ఆ విధంగా చెరువులను అభివృద్ధి పరచాలనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి గారు ముందుకు రావడం చాలా గొప్ప విషయం. అపోజిషన్ పార్టీ వారు మా పార్టీ మంచి విషయాలను సూచించకుండా లేని పోని తప్పులను మా అధికార పార్టీ మీద వేయడం మంచిది కాదు.

రెండవది శాంతి భద్రతల విషయం. నేను విన్న సమాచారం ప్రకారం గతంలో రోశయ్య గారు హోమ్ మినిస్టర్ గా ఉన్నప్పుడు రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఏవిధంగా ఉన్నదంటే నేరస్థుడు రాకెట్ మీద పోతుంటే పోలీసులు వాళ్ళ పట్టుకోవడానికి సైకిల్ మీద ప్రయాణిస్తున్నారు. అంత అధ్వాన్నంగా పోలీస్ వ్యవస్థ ఉండేది. కండీషన్‌లో లేని జీపులుండేవి, నడిపిస్తే నడవదు, నేరస్థులు పారిపోయే పరిస్థితి ఉండేది. కానీ, ఈ రోజు పోలీస్ వ్యవస్థకు గౌరవం కలిగించాలనే రీతిలో రూ.300కోట్లు కేటాయించి ఆధునీకరించడం జరిగింది. ఈ రోజు పోలీస్‌లకు ఇన్నోవా వాహనాలు అందిచడం జరిగింది. ప్రతి సర్కిల్ కూడా ఒక పోలీస్ వాహనం వాచ్ డాగ్‌లాగా ఉండటం వలన ప్రజలు తమకు పోలీసుల ద్వారా రక్షణ కలుగుతుందని భావించడం జరుగుతుంది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ల ఆధునీకరణ, సమాచార వ్యవస్థ ఆధునీకరణ. ఈ విధంగా మనం ఒక మంచి సాంప్రదాయాన్ని మనం నెలకొల్పుతున్నాము. ప్రక్క రాష్ట్రానికి కనీసం రాజధాని కూడా లేదు. వారు అరచేతిలో స్వర్గం చూపెడుతున్నారు. అలాంటి రాష్ట్రానికి మనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నది. ఇంత అభివృద్ధి జరుగుతున్నప్పుడు మన ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను.

వాటర్ గ్రిడ్ పథకం ద్వారా 5 సంవత్సరాల కాలంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని ఇస్తానని దానికోసం 5 సంవత్సరాల కాలంలో 20వేలకోట్లు ఖర్చు చేస్తామని చెప్పడం జరిగింది. గత 60 సంవత్సరాల కాలంలో ఇలాంటిది జరగలేదు. డబ్బులు వచ్చేవి, బోర్లు వేసేవాళ్లం, పైపులు వేసే వాళ్లం కొద్దిరోజులకు అవి కరాబు అయ్యేవి, "O&M" పెట్టే వాళ్లం, వాళ్లు కాంట్రాక్టర్‌లకు చెప్పేవారు, ఆ విధంగా సరైన వ్యవస్థ లేకుండా ఉండేది. ఈ రోజు మంచి సిస్టమ్‌తో వాటర్‌గ్రిడ్‌ను ప్రవేశపెడుతున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారిని తప్పకుండా అభినందించాలి. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ వలన ప్రజలకు అంగవైకల్యం, అనేక ఆరోగ్యం సమస్యలు వస్తున్నాయి, మహబూబ్‌నగర్ జిల్లాకు ప్రక్కనే గోదావరి, కృష్ణనదులు ఉన్నప్పటికి త్రాగడానికి నీరు లేని పరిస్థితి. ఇలాంటి పరిస్థితులను పోగట్టడానికి ముఖ్యమంత్రి గారు సరైన ప్రణాళికతో వాటర్‌గ్రిడ్‌ను ఏర్పాటు చేస్తామని చెబుతున్నందుకు వారిని అభినందించాలి. దళితులకు భూములు ఇచ్చేవిషయంలో కూడా ప్రభుత్వం చర్యలు చేబడుతుంది. నా నియోజకవర్గంలో దళితుల కోసం భూములు కేటాయించాలని, ప్రభుత్వం ఆ విషయంలో సిద్ధంగా ఉన్నదని కలెక్టర్ గారికి తెలియజేయడం జరిగింది. దళితులకోసం సరైన నిధులు కేటాయించడం లేదనడం కంటే మీ మీ నియోజకవర్గాల్లో అర్హులైన దళితలుండి, కొనుగోలుకు భూమి దొరికితే ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకవస్తే వారు తప్పకుండా స్పందిస్తారు.

అదేవిధంగా పెన్షన్స్ విషయంలో నేను మూడు తరాల ప్రభుత్వాలను చూశాను. గతంలో తెలుగుదేశంలో, కాంగ్రెస్‌లో కూడా ఎమ్మెల్యేగా ఉన్నాను. గతంలో తెలుగుదేశం హయాంలో కొత్తగా పెన్షన్స్ రావాలంటే పెన్షన్స్ వస్తున్న వ్యక్తులు చనిపోతే మాత్రమే కొత్త పెన్షన్లను ఇచ్చేవారు. వారు పెన్షన్ రూ.75 ఇచ్చేవారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు పెన్షన్‌ను రూ.75నుంచి రూ.200 కు పెంచినందుకు అందరూ ఆనందించడం జరిగింది. కానీ, ఆ రూ.200 ఏమాత్రం సరిపోయేవి కాదు. ఈ రోజు తెలంగాణా ప్రభుత్వం వృద్ధాప్య, వితంతువుల పింఛన్‌లను రూ.1000లకు, వికలాంగులకు రూ.1500 ఇచ్చి ఏ రాష్ట్రంలో లేని కొత్త సాంప్రదాయాన్ని ఏర్పాటు చేసిందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా మీకు మనవి చేసే విషయం. "మా నిజామాబాద్ జిల్లాలోని MGSF sugar factory." ఆ విషయంలో మీరు మాకు హామి ఇవ్వడం, నిధులు కూడా ఇస్తామని చెప్పడం జరిగింది. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్లి రైతులను కలిసి మేము మిమ్ముల్ని కలుస్తామని చెబుతున్నాను.

MGSF sugar factory ని తప్పకుండా తెరిపించాలని మిమ్మల్ని కోరుతున్నాను. మరొక విషయం తెలంగాణా యూనివర్సిటి నా నియోజకవర్గంలో ఉన్నది. గతంలో ఆంధ్రప్రభుత్వం ఉన్నప్పుడు దీనికి సరైన నిధులు కేటాయించలేదని ఎన్నో సార్లు చెప్పడం జరిగింది. ఈ సారి బడ్జెట్‌లో ఈ యూనివర్సిటీకి కేవలం రూ.22కోట్లు కేటాయించడం జరిగింది. దయచేసి ఈ యూనివర్సిటీకి మరొక రూ.30కోట్లు కేటాయించి దీనిని ఉత్తమ యూనివర్సిటిగా మార్చాలని కోరుకుంటున్నాను. ప్రతిపక్షాలు ఏమాత్రం అడ్డుకలిగించకుండా ఈ ద్రవ్య వినిమయ బిల్లును పాస్ చేయడానికి సహకరించాలని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): ఈ రోజు ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదానికి వచ్చిన సందర్భంలో కొన్ని ముఖ్యమైన సమస్యలను, ప్రజలకు వెంటనే ఊరట కలిగించే కొన్ని విషయాలను మీ ముందుకు తీసుకువస్తాను. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, టిడిపి,బిజేపేతర పార్టీ టిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన సందర్భంలో టిఆర్‌ఎస్ పార్టీని సిపియమ్ పార్టీ సమర్థిస్తుంది. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు సానుకూలంగా ఉన్నంత కాలం టిఆర్‌ఎస్ పార్టీకి మా పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇండస్ట్రీస్ పాలసీ విషయంలో మా సూచనలు చెప్పాము. అదే సమయంలో అన్నిపార్టీల సంప్రదించి ఏకాభిప్రాయం ఉంటే బాగుండేదని మా అభిప్రాయం. భవిష్యత్‌లో ఇలా జరగకుండా ప్రభుత్వం అందరి సహకారం, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకునిపోవాలని కోరుతున్నాను.

కరువు చాలా తీవ్రంగా విలయ తాండవం చేస్తుంది. కరువు మండలాలను ప్రకటించాలి. కరువు సహాయ చర్యలు చేపట్టాలి. ప్రత్యామ్నాయ ఉపాధి చేపట్టాలి. ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల తరువాత అత్యధిక జనాభా బిసీలు ఉన్నారు. చేతివృత్తులు, బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం చర్యలు చేపట్టాలి. బిసిలకోసం సబ్‌ప్లాన్‌ను చేపట్టాలని మరొకసారి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వారి సంక్షేమం కోసం నిధులను ఖర్చు చేయాలి. వికలాంగుల, మైనారిటీల కోసం కూడా సబ్‌ప్లాన్‌ను పెట్టాలని కోరుతున్నాను. ధరలు చాలా విపరీతంగా పెరిగాయి. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా 12రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేసేలా, ప్రజాపంపిణీ వ్యవస్థ పటిష్టం చేయాలి. ఈ రోజు పెట్రోల్, డీజీల్ ధరలు తగ్గాయి. కానీ, కూరగాయల ధరలు మాత్రం విపరీతంగా ఉన్నాయి. అదే విధంగా కూరగాయల రైతులను కూడా ప్రోత్సహించాలని కోరుతున్నాను.

1.15 ప. కూరగాయల రైతులను కూడా ఆదుకోవలసిన అవసరం ఉంది. వారిని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. కనీస వేతనాలు పదిహేను సంవత్సరాల నుండి నెలకు రూ.6,700 ఇస్తున్నారు. వారికి మానవత దృక్పదంతో సుమారు రూ.15 వేలు ఇవ్వాలని కోరుతున్నాను.

హైదరాబాదు నగరాన్ని ఆనుకొని సంఘీ నగర్ ఉంది. అక్కడ 18 సంవత్సరాల నుండి మూడు, నాలుగు వేల మంది పేదలు నివాసముంటున్నారు. వారంతా చీకటిలోనే ఉంటున్నారు. విద్యుత్ లేదు. అది గ్రామ పంచాయతీగా ఏర్పడింది. మంత్రిగారిని కలిసి చెప్పడం కూడా జరిగింది. అక్కడ విద్యుత్‌ను పునరుద్ధరించాలని కోరుతున్నాను.

హైదరాబాదులో నిజాం ట్రస్టు భూములున్నాయి. వాటిని కాపాడాలి. అవి అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం వాటిని హ్యాండోవర్ చేసుకుని ఆ భూములకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది.

కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిన్న ఇందిరా పార్కు దగ్గర ధర్నా చేస్తున్నారు. నేను అక్కడికి వెళ్లాను. వారు కరీంనగర్‌లో ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని చూపిస్తున్నారు. ఆరువేల మంది ఆర్‌వియమ్, కస్తూరిబా స్కూల్సులో పనిచేసే వారున్నారు. వారి గురించి వెంటనే ముఖ్యమంత్రిగారు స్పందించాలని కోరుతున్నాను. ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న వారికి రూ.7,500 ఇస్తున్నారు. దానిని ఇప్పుడు తగ్గించి రూ.5,000 మాత్రమే ఇస్తున్నారు. జీతాలు పెంచాలి కాని తగ్గించకూడదు. ఎస్‌సి, ఎస్‌టిలకు సంబంధించి సబ్‌ప్లాన్ తెచ్చాము. కాని దానికి కమీషనర్‌ను కాని ఛైర్మన్‌ను కాని నియమించలేదు. వారికి భూమి ఇస్తామన్నారు. మూడు లక్షల కుటుంబాలున్నాయి. వారికి కూడా వెంటనే ఇవ్వాలి. అన్ని రకాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయి. వాటిని సమగ్ర సర్వే చేయాలి. మన ఊరు, మన ప్రణాళికను సిపిఎస్ పార్టీ సమర్థించింది. కేరళలో ఆ విధానం ఉంది. ఇక్కడ ఆ విధానాన్ని మేము సమర్థిస్తున్నాము. హౌసింగ్‌కు బిల్లులు చెల్లించలేదు. పేదలకు కూడు, గూడు లేని పరిస్థితి ఉంది.

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన ఉపకార వేతనాలే ఇస్తున్నారు. వారు చాలీ చాలని అన్నం, చారుతో తింటున్నారు. వారికి పిజి, డిగ్రీ చదివే వారికి రూ.3,000, హైస్కూలు పిల్లలకు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు రూ.2,000లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మున్నూరు కాపు వారు ఐదు లక్షల మంది ఉన్నారు. వారికి కుల సర్టిఫికెట్లు

ఇవ్వాలి. తెలంగాణా ఉద్యమంలో పాత్రికేయులు కీలక భూమిక పోషించారు. వారికి హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి. రైతులు ఆత్మహత్యలు చేసుకున్న వారికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. రైతుల ఆత్మహత్యలపై స్వామినాథన్ కమీషన్, రంగనాథన్ కమీషన్, చెన్నారెడ్డిగారి కమీషన్ వేశారు. వాటిని కూడా పరిశీలించాలని కోరుతున్నాను.

నీటివనరులకు సంబంధించి మంచి కార్యక్రమం చేపట్టారు. చెరువులు, గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ చేయడమనేది చాలా మంచి కార్యక్రమం. పుచ్చలపల్లి సుందరయ్యగారు 1978లో ఇదే శాసనసభలో నీటి పథకాల గురించి చెప్పారు. మంచి చేసినంత కాలం ఈ పార్టీకి మేము మద్దతు ఇస్తాము. ఈ ప్రభుత్వాన్ని నిలబెడతాము. ఆసరా పథకానికి సంబంధించి పెన్షన్ల విషయంలో ముఖ్యమంత్రిగారు రెస్పాండ్ అయ్యారు. వారికి నా ధన్యవాదాలు. ఉద్యోగస్తులకు రిటైర్మెంట్ వయస్సు 58 సంవత్సరాలు. కూలి, నాలి చేసుకునే వారికి కూడా నిర్ణీత వయస్సు 58 సంవత్సరాలు పెట్టి పెన్షన్ ఇస్తే బాగుంటుంది. వారంతా బీదా బిక్కీ జనం. ముఖ్యమంత్రిగారు సహృదయంతో వారి గురించి కూడా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వర్లు (అశ్వారావుపేట): తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సుమారు 26 రోజుల నుండి తెలంగాణా ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే క్రమంలో సభలో అనేక సమస్యలను చర్చించడం జరిగింది. అందులో వైఎస్ఆర్ పార్టీ తరఫున మేము కొన్ని సూచనలు చేస్తాము. తెలంగాణా పది జిల్లాల్లో అధిక శాతం గిరిజనులు, హరిజనులు, బిసిలు ఉన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు. గిరిజన యూనివర్శిటీ గురించి ఈ సభలో ప్రకటించకపోవడం చాలా బాధాకరము. యూనివర్శిటీకి సంబంధించి సభ అయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు గిరిజన శాసనసభ్యులను పిలిచి నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది. మా ఖమ్మం జిల్లాలో అశ్వారావుపేట నియోజక వర్గంలో ప్రభుత్వ స్థలం ఉంది. ఆ ప్రాంతంలో ఆ యూనివర్శిటీ పెడితే బాగుంటుందని భావిస్తున్నాను.

తెలంగాణా ప్రభుత్వం రావడానికి అనేకమంది తెలంగాణా ఉద్యమంలో అశువులు బాశారు. వారి కుటుంబాలకు ఉద్యోగం, ఉపాధి చూపిస్తామన్నారు. నష్టపరిహారం కూడా ఇస్తామన్నారు. 459 కుటుంబాలకు రూ.10 లక్షలు మాత్రమే ఇచ్చారు. ఉద్యోగానికి సంబంధించి ప్రకటన చేయలేదు. ఖమ్మం జిల్లాలో బయ్యారంలో చాలా ముడి ఖనిజాలున్నాయి. అక్కడ స్టీల్ ప్లాంట్ పెడతామన్నారు. ఈ బడ్జెట్ బయ్యారం స్టీల్ ప్లాంట్‌కు సంబంధించి లేకపోవడం కొంత ఇబ్బందిగా ఉంది. అక్కడ ప్లాంట్ పెడితే గిరిజనులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. శాసనసభ అనంతరం అక్కడి శాసనసభ్యులను పిలిచి ఫ్యాక్టరీ పెట్టాలని కోరుతున్నాను. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు పేదలకు, గృహిణులకు, ఎస్‌సి, ఎస్‌టిలకు 108, 103 సర్వీసులను పెట్టారు. వాటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. తప్పనిసరిగా 108, 104లను పెడితే బాగుంటుందని భావిస్తున్నాను. గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తామన్నారు. ఆ మాటే మరచిపోయారు. దాని గురించి సభలో చెప్పలేదు. గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు. మొన్న ఆగస్టు-15వ తేదీన ఇస్తామన్నారు. ఇప్పటి వరకు 9 మంది ఎస్‌సిలకు 24 ఎకరాలు మాత్రమే ఇచ్చారు. 27 ఎకరాలు ఇవ్వాల్సి ఉంది. రాష్ట్రంలో పేద దళితులు, గిరిజనులు చాలామంది ఉన్నారు. ఎంతమంది గిరిజనులకు ఉపాధి కల్పిస్తారో సభలో చెప్పాలి.

ముఖ్యమంత్రిగారు ఆదిలాబాద్ జిల్లా వెళ్ళినప్పుడు కొన్ని కోట్ల రూపాయలతో కొమరం భీమ్ పేరిట ఒక మంచి గార్డెన్ పెడతామన్నారు. అంతేకాక, కొమరం భీమ్ జయంతి రోజున సెలవు ప్రకటిస్తే బాగుంటుంది. ఒక గిరిజనుడి పేరు మీద సెలవు ప్రకటించడం చాలా మంచిది. సమ్మక్క, సారక్క జాతరకు అనేక దేశాల నుండి వస్తున్నారు. ఆ మూడు రోజులు సెలవు దినంగా ప్రకటిస్తే బాగుంటుంది. ఖమ్మం జిల్లాలో జలగం వెంగళరావుగారు గిరిజనుల అభివృద్ధి కోసం చిన్న చిన్న ప్రాజెక్టులు నిర్మించడం జరిగింది. ఆ ప్రాజెక్టు నిర్మించిన దశలోనే ఉన్నాయి. ఆ ప్రాజెక్టుల ప్రస్తావన ఈ బడ్జెట్‌లో రాలేదు. గిరిజన ప్రాంతాల్లోని అశ్వారావుపేట, ములకలపల్లి మండలాల్లోని ప్రాజెక్టులను పూర్తి చేయాలని కోరుతున్నాను.

గిరిజన ప్రాంతాలలోని బెల్టు షాపుల గురించి చాలా మంది సభ్యులు మాట్లాడారు. చాలామంది ఎక్కువ ధర పెట్టికొని త్రాగాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. బ్రాందిషాపులలో కూడా ఎమ్ఆర్‌పికి అమ్మడం లేదు. మంత్రిగారికి చెబితే ఆ షాపుల వివరాలు ఇస్తే సీలు వేస్తామన్నారు. హైదరాబాదులో కూడా ఎక్కువ రేటుకు అమ్ముతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గుడుంబా నాటు సారా కాస్తున్నారు. దాని వల్ల చాలా కుటుంబాలు నాశనం అవుతున్నాయి. వ్యంగ్యంగా చెప్పడం లేదు. వచ్చే సంవత్సరం ప్రభుత్వమే పర్సంటేజి తగ్గించి సారా ప్యాకెట్లు అమ్మితే బాగుంటుంది. గతంలో ఎన్.టి. రామారావుగారి హయాంలో నీరా అని ప్యాకెట్లు అమ్మేవారు. ఆ విధంగా చేస్తే సామాన్యులకు తక్కువ రేటుకు పెడితే బాగుంటుంది.

ఎన్నికల ముందు కాంట్రాక్టు ఉద్యోగులు, టీచర్లు, విఎలు, విఆర్ఓలు, ఐకెపి, గ్రామ దీపికలు, హోమ్‌గార్డ్స్‌ను రెగ్యులరైజ్ చేస్తామన్నారు. వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. గిరిజనులు పోడు భూములలో వ్యవసాయం చేసుకుంటున్నారు. వారి మీద ఫారెస్టు డిపార్టుమెంటు వారు కేసులు పెట్టి చాలా ఇబ్బంది పెడుతున్నారు. వారు పత్తి చేను వేసుకుంటే, వాటిని పీకుతున్నారు. ముఖ్యమంత్రిగారికి రెండు చేతులు జోడించి వేడుకుంటున్నాను. వారి చేల జోలికి వెళ్ళొద్దని చెప్పండి. వచ్చే సంవత్సరం పంట వేసుకోక ముందే తీసుకోండి. ప్రస్తుతం వారి పంటల జోలికి వెళ్లకుండా చూడాలని కోరుతున్నాను.

1.30 మ. శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్‌పై ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, దయాకర్ రావు గారు, అక్బరుద్దీన్ ఒవైసి గారు, కిషన్‌రెడ్డి గారు, సున్నం రాజయ్య గారు, తాటి వెంకటేశ్వర్లు గారు, బాజిరెడ్డి గోవర్ధన్ గారు మాట్లాడారు. వారు కొన్ని విమర్శలు చేశారు, కొన్ని మంచి సూచనలు చేశారు. సభ్యులందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎవరి ధోరణిలో వారు మాట్లాడారు. ఎవరి ఆలోచనాసరళి వారికి ఉంటుంది. నేను ఎవరినీ తప్పుపట్టడం లేదు. మనది కొత్త రాష్ట్రం, కొత్త లెక్కలు, అధికారులు లేనటువంటి లోటు ఉంది. కేంద్రప్రభుత్వానికి చాలాసార్లు విన్నవించడం జరిగింది. ఆరు నెలలు గడిచినప్పటికీ అధికారుల కేటాయింపు జరగకపోవడం వల్ల పాలనలో ఒడిదుడుకులు వచ్చాయి. ఒకొక్క అధికారి ఆరేడు శాఖలు నిర్వహించడం జరుగుతోంది. ఆ విధంగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాము. కాలం ఎవరి కోసం ఆగదు కాబట్టి ఉన్న అధికారులతో ముందుకు వెళ్తున్నాం. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు చాలా విషయాలు చెప్పారు. నేను రెండు విషయాలను స్పష్టం చేయదలచుకున్నాను. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు మినిస్టర్‌గా కూడా పనిచేశారు. బడ్జెట్‌కి సంబంధించి బిఆర్ఓలు అన్నింటికీ ఉండవు. ప్లాన్ ఎక్స్‌పెండీచర్‌కి సంబంధించి బిఆర్ఓలు ఉంటాయి. నాన్ ప్లాన్ ఎక్స్‌పెండీచర్‌కి టైం టు టైం బడ్జెట్ రిలీజ్ ఆర్డర్స్ ఉండవు. అవి ఆర్థిక శాఖ నుండి రావాలి. ఒక పద్ధతి ప్రకారం అవన్నీ జరగాలి. బడ్జెట్‌లో ఓటెడ్ ఎక్స్‌పెండీచర్, ఛార్జ్‌డ్ ఎక్స్‌పెండీచర్ అని రెండు రకాలుగా ఉంటుంది. శాసనసభ్యుల జీతభత్యాలు, రాజ్‌భవన్ ఖర్చులు వంటివి ఛార్జ్‌డ్ బడ్జెట్ పరిధిలోకి వస్తాయి. ఈ విధంగా రకరకాల పద్ధతులుంటాయి. ఈ డబ్బు ఎక్కడి నుండి వస్తుందని జానారెడ్డి గారు మొన్న అన్నారు. నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. ఇందులో దాచిపెట్టేది ఏమీ లేదు. ఇప్పటికీ కొన్ని లెక్కలు తేలలేదు. జాతీయ స్థాయిలో ఫైనాన్స్ కమీషన్ ఉంటుంది. ఫైనాన్స్ కమీషన్ ఆదేశాల ప్రకారం కేంద్రప్రభుత్వం నుండి నిధులు వస్తాయి. ఈ సంవత్సరం ఫైనాన్స్ కమీషన్ లెక్కలు సరిగ్గా లేవు. కన్‌ఫ్యూజన్ ఉంది. ఈవెన్ నెక్స్ట్ ఇయర్ బడ్జెట్‌కి ఫిబ్రవరి 25 ఆ ప్రాంతంలో రిపోర్ట్‌ని పార్లమెంట్‌లో ప్లేస్ చేస్తారు, ఆ తరువాతే నిర్దిష్టమైన లెక్క మనకు వస్తుంది. తెలంగాణా రాష్ట్రం యొక్క మంచి చెడులను, జనాభాను, ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకున్న తరువాత, ఫైనాన్స్ కమీషన్ మన లెక్కలకు సంబంధించి నివేదికను ఇస్తారు. ఫైనల్‌గా ఆపై ఎఫ్ఆర్‌బిఎం అనేది నిర్ణయించబడుతుంది. రాష్ట్రంలో కొన్ని విషయాలకు సంబంధించి మనకు స్వేచ్ఛ ఉన్నా, బ్రాడ్ ఫిస్కల్ పాలసీ లైస్ విత్ ది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనే విషయం సభ్యులందరికీ తెలుసు. విదేశాల నుండి తెచ్చుకునే అప్పు విషయంలో మనకే కాదు భారతదేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో కేంద్రప్రభుత్వ నియంత్రణ ఉంటుందనే విషయం గౌరవసభ్యులు గమనించాలని కోరుతున్నాను. మేము చెప్పిన దాంట్లో కన్‌ఫ్యూజన్ లేదు. రూ. 1,00,643.45 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బడ్జెట్‌లో ప్లాన్, నాన్ ప్లాన్, సెంట్రల్ గ్రాంట్స్ అన్నీ కలిపి పెట్టడం జరిగింది. నేను స్పష్టంగా మనవిచేస్తున్నాను. 2.6.14 నాటికి మిగులు నిలువ క్రింద తెలంగాణా ప్రభుత్వానికి వచ్చిన డబ్బు రూ. 2544.78 కోట్లు. గవర్నర్ గారి పరిపాలన నుండి కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి, అప్పుడున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి, ఆన్ పేపర్, రూ. 2544.78 కోట్లు, మిగులు నిలువగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చింది. మొత్తం రెవెన్యూ రాబడులు రూ. 8090.33 కోట్లుగా నిర్ధారించుకోవడం జరిగింది. అందులో ఎక్కడా కన్‌ఫ్యూజన్ లేదు. కేంద్రప్రభుత్వం నుండి మన ప్రభుత్వానికి వచ్చే టాక్స్‌లు రూ. 9743.36 కోట్లు. ట్యాక్స్ రూపంలో రాష్ట్రప్రభుత్వానికి సమకూరే నిధిని ఎస్ఓటిఆర్ అంటారు. అది రు. 35378.24 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. దాంట్లో కన్‌ఫ్యూజన్ లేదు. ఏ శాఖ నుండి ఎంత డబ్బు వస్తుందనే విషయం తెలుస్తుంది. గతంలో ఉన్న దాని పైనే బడ్జెట్ ఎస్టిమేట్స్ ఉంటాయి. ఇంకొకటి ఎస్ఓఆర్ అని ఉంటుంది. పన్నులు విధించడం ద్వారా ట్యాక్స్ రెవెన్యూ వస్తుంది. నాన్ ట్యాక్స్ రెవెన్యూ పన్నులు విధించకుండా వస్తుంది. ఇసుక, మైన్ రాయల్టీస్, అటవీ సంపదకి సంబంధించి వచ్చే డబ్బును ఎస్ఓఆర్‌గా వ్యవహరిస్తారు. అది రూ.13,242.02 కోట్లుగా మనం అంచనా వేసుకున్నాము. ఇది క్లియర్‌గా ఉంది. గ్రాంట్-ఇన్-ఎయిడ్ రూ.21,720.22 కోట్లు. గత ట్రెండ్స్‌ని బట్టి, గతంలో ఉన్న ఫైనాన్స్

కమీషన్ నిర్ధారించింది కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి మనకు రావలసి ఉంటుంది. కేపిటల్ రెవెన్యూ రూ.18,837 కోట్లు. ఎఫ్ఆర్‌బిఎంకు లోబడి మనం రూ.12700 కోట్లు తీసుకునే ఆస్కారం ఉంటుంది. ఇతరములు రూ.5308.37 కోట్లుగా బడ్జెట్‌లో రూపొందించుకోవడం జరిగింది. ఎఫ్ఆర్‌బిఎంకు లోబడి కేంద్రప్రభుత్వం మనకు డబ్బుని అప్పుగా ఇచ్చే వెసులుబాటు ఉంది. ఆల్‌మోస్ట్ డబ్బు మన చేతిలో ఉన్నట్టే అధ్యక్షా. కొత్తగా మనం అప్పు తీసుకునే అవసరం ఉండదు. రిజర్వ్ బ్యాంకు నిర్ధారించి పద్ధతి ప్రకారం ప్రతి నెలా రెండు సార్లు ఆక్షన్ కండక్ట్ చేస్తారు. మన ఖజానా నిల్వ చూసుకొని, వేస్ అండ్ మీన్స్ చూసుకొని, ఎక్స్‌పెండీచర్ ట్రెండ్స్ చూసుకొని, ఈ నెలలో మాకు వెయ్యి కోట్లు కావాలంటే వాళ్లు బిడ్స్ కండక్ట్ చేసి ఆటోమేటిక్‌గా ఇచ్చేస్తారు. ఎంతవరకు రుణపరిమితి ఉందో అంతవరకూ రిజర్వ్ బ్యాంక్ మనకు అడ్జస్ట్ చేస్తుంది. ప్రైవేట్ సంస్థల దగ్గర, ప్రైవేట్ కంపెనీల దగ్గర మనం అప్పు తీసుకోము. రిజర్వ్ బ్యాంక్ మనకు నిధులను అందుబాటులో ఉంచుతుంది. రాష్ట్రంలోని కార్యక్రమాల దృష్ట్యా, రైతు రుణమాఫీల దృష్ట్యా, ఇతర అవసరాల దృష్ట్యా ఎఫ్ఆర్‌బిఎంకు లోబడి ఇంకొక రూ.5000 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరం చివరి నెల లోపు తీసుకునే అవకాశం ఉందని తెలియజేస్తున్నాను. ఈ డబ్బు ఏ టైంలో అంటే ఆ టైంలో తెచ్చుకునే ఆస్కారం ఉందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. గత ఆరు నెలల్లో తెలంగాణా రాష్ట్రంలో ఆదాయం ఎంత వచ్చిందని, ఫైనాన్షియల్ ట్రెండ్స్ ఏమిటి అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు అడిగారు. చాలా ఉత్తమమైన ప్రశ్న అడిగారు. ఇప్పటివరకూ రాష్ట్ర పన్నుల క్రింద రూ.15,101.97 కోట్లు వచ్చింది, పన్నేతర ఆదాయం రూ.1274 కోట్లు వచ్చింది. అదే విధంగా కేంద్రప్రభుత్వం నుండి పన్నుల రూపంలో రూ.3,969 కోట్లు వచ్చింది. మన తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత అంటే జూన్ నుండి, కేంద్రప్రభుత్వం నుండి వచ్చిన గ్రాంట్ఇన్ఎయిడ్ రూ.2514 కోట్లు. ఎఫ్ఆర్‌బిఎం పరిమితికి లోబడి మనం తీసుకున్న అప్పు రూ.2800 కోట్లు. ఇతరములు రూ.288.19 కోట్లు మొత్తం అన్నీ కలిపి రూ.25,947.97 కోట్లు, గత ఆరు మాసాలలో రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందనే విషయాన్ని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. దీనిని ఆధారంగా చేసుకొని మనం ఈ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టుకున్నాము. ఇంకొక కార్యక్రమం ఉంది అధ్యక్షా. మనకు త్వరలోనే ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పనులు, రోడ్ల పనులు కొన్ని ఉన్నాయి. ఈ పనులకు సంబంధించిన ఫిగర్స్ ఈ బడ్జెట్‌లో ప్రతిబింబించలేదు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, వాటర్ గ్రిడ్‌లకు సంబంధించిన పనులను తీసుకోవడం జరిగింది, అందుకు కొంత డబ్బు కేటాయించడం జరిగింది. ఫైనల్‌గా ఫైనాన్స్ కమీషన్ లెక్క తేలితే బాగుంటుంది. ఇప్పుడు ఎన్ఆర్ఈజిఎస్ ప్రోగ్రామ్ ఉంది. గతంలో ఒక విధంగా ఉండేది. కేంద్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లు దీనికి సంబంధించిన విధానాన్ని మార్చే ప్రయత్నం చేశారు. మళ్లీ ఇప్పుడు కూడా మారుస్తామంటున్నారు. నిన్న శాసనసభలో తీర్మానం చేశాము. 78 బ్లాక్స్ మాత్రమే వస్తాయి ఇది ధర్మం కాదు మొత్తానికి వర్తింప చెయ్యండని కోరాము. కౌన్సిల్‌లో తీర్మానం చేసుకున్నాము, ఇక్కడ కూడా చేసుకున్నాము. తొందరలో పంచాయత్‌రాజ్ శాఖ మంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుంది. కేంద్రప్రభుత్వ పాలసీ మనకు తెలియవలసిన అవసరం ఉంది. స్మార్ట్ సిటీ అన్నారు. స్మార్ట్ సిటీకి సంబంధించి కేంద్ర పాలసీ ఏమిటో బయటకు రాలేదు. నేను స్వయంగా ప్రధాన మంత్రి గారిని కలిసినప్పుడు చెప్పారు, మీకు కూడా ఏమైనా అభిప్రాయలుంటే చెప్పండి, రాష్ట్రప్రభుత్వ ఆలోచనలు మాకు తెలియజేయండి, వాటిని పయోగిస్తాము అంటే మేము పంపించాము. గృహ నిర్మాణం కార్యక్రమం ఉంది. JNNURM అనే పథకం ఉంది. దీనికి సంబంధించి యుపిఏ ప్రభుత్వ ప్రాధాన్యం వేరుగా ఉంటుంది, ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు వేరే ఉంటాయి. అది కూడా మనకు పూర్తిగా అవగాహన కాలేదు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం కాబట్టి వాళ్లు ఒక పాలసీని ఫార్ములేట్ చేస్తున్నారు కేంద్రంలో. అది ఫైనల్ అయితే కాంక్రీట్‌గా వంద శాతం చెప్పగలుగుతాము. అక్బరుద్దీన్ గారు, మీరు డాక్యుమెంట్ పెట్టాల్సిందే అన్నారు. ఎకనామిక్ సర్వే రిపోర్ట్ బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు పెట్టవలసింది అన్నారు. ఆంధ్రప్రదేశ్ మంత్రి యనమల రామకృష్ణుడు గారు పెట్టలేదు, మీరు కూడా పెట్టలేదు. మీరు ట్విన్స్ లాగ పనిచేస్తున్నారని అన్నారు. అలాగే ఉంటుంది అధ్యక్షా. వారిది కొత్త రాష్ట్రం, మనది కూడా కొత్త రాష్ట్రం అధ్యక్షా.

**1.45 మ.** కొత్త రాష్ట్రం కాబట్టి కొన్ని ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ సభకు సమర్పించే లెక్కలు కాబట్టి తప్పనిసరిగా తక్కువ తప్పులతో 99.9% వాస్తవాలు ఉండే విధంగా, కాగ్ స్క్రూటినీకి కూడా ఉపయోగపడే విధంగా ఏ ప్రభుత్వమైనా బడ్జెట్‌ను సభలో ప్రవేశపెడుతుంది. తప్పనిసరిగా రాబోయే సంవత్సరం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌ను తొందరలోనే 31 మార్చి లోపలే ప్రవేశపెట్టబోతున్నాం. ఈ మధ్యలోనే నేను ప్రధాన మంత్రి గారిని కలిసి రెండు, మూడు రోజులు అక్కడే ఉండి ముఖ్య శాఖల మంత్రులను కలుస్తాను. అప్పుడే మనకు కొన్ని అంశాలపైన పూర్తిగా

క్లారిటీ వచ్చే అవకాశముంటుంది. తప్పనిసరిగా వచ్చే బడ్జెట్‌ను మాత్రం పూర్తిస్థాయి క్లారిటీతో ఈ సభలో ప్రవేశపెడతామని నేను సభాముఖంగా తెలియజేస్తున్నాను. కొరవలు, కొరతలకు సంబంధించి కొత్త రాష్ట్రం కావడం మూలంగా కొంత అవగాహన లేకపోవడంతోబాటు కేంద్రంలో కూడా కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడం, వారి పాలసీ ఫార్మేషన్ కూడా ఇంకా ఫైనల్ కాకపోవడం, మనకు విధించబోయే ఎఫ్.ఆర్.బి.ఎమ్ పరిమితి గురించి పెద్దలు జానారెడ్డి గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గార్లు చెప్పారు. కొత్త రాష్ట్రం కాబట్టి కొన్ని ఒడిదుడుకులుంటాయి కనుక ఎఫ్.ఆర్.బి.ఎమ్ పరిమితిని పెంచమని కేంద్ర ప్రభుత్వాన్ని మేం అడిగాం. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రం కొత్తగా తన జీవితం ప్రారంభించింది కాబట్టి కొన్ని ఒడిదుడుకులు తప్పనిసరిగా ఉంటాయి. పూర్తిస్థాయిలో మార్గనిర్దేశం చేసుకొని కొనసాగడానికి కొంత సమయం పడుతుంది, అతి కొద్ది కాలానికే కొంత అవగాహన వచ్చింది.

కేంద్ర ప్రభుత్వ విధానాలు, ఎఫ్.ఆర్.బి.ఎమ్ పరిమితుల గురించి మనకు తెలియాల్సిన అవసరముంటుంది. ఆంధ్రప్రదేశ్ నుంచి కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి జనాభా ప్రాతిపదికన మరియు ఆదాయ ప్రామాణికంగా ఎఫ్.ఆర్.బి.ఎమ్ నిర్ధారించబడినది. ఇప్పుడున్న ఎఫ్.ఆర్.బి.ఎమ్ పరిమితి గురించి మనం అడిగాం, కేంద్ర ప్రభుత్వ సమాధానం కోసం వేచి చూస్తున్నాం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మన తెలంగాణలో అంతర్భాగంగా ఉన్నప్పుడు మనకు అప్పుడే పాత కమిట్‌మెంట్లున్నాయి. డెట్ సర్వీస్ ఉంటుంది. కచ్చితంగా ప్రభుత్వం తీసుకున్న అప్పులను చెల్లిస్తుంది. తీసుకున్న అప్పుకు రిజర్వ్ బ్యాంకు సాక్ష్యం ఉంటుంది కాబట్టి ఆటోమేటిక్‌గా మనకు వచ్చే గ్రాంట్ల నుంచి కట్ అవుతుంది. డెట్ సర్వీసులో పాత అప్పులు కొన్ని తీరుతాయి. ఈ విధానం కాకుండా మనం తీసుకున్న అప్పు కింద రూ.20,000 కోట్లు తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సి ఉన్నది. అంటే SORలో తీసుకునే 90 శాతం Fiscal Responsibility Management Of Budget అంటే fiscal prudence ఖజానాను జాగ్రత్తగా చూసుకుంటూ ఏ ప్రభుత్వమైనా నడవాలి. ఏ ఒక్క తప్పు జరిగినా ఆర్థికపరమైన గందరగోళం ఏర్పడుతుంది. అందువల్ల fiscal responsibilityతోనే budget management ఉండాలనే ఉద్దేశంతో దాని పరిమితిని పెడతారు. ప్లానింగ్ కమీషన్ ఆఫ్ ఇండియా గతంలో పెట్టిన నిబంధనను కేంద్ర ప్రభుత్వం, ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా అన్ని రాష్ట్రాలకు ఇచ్చే సూచన, దానికి మనం కూడా అతీతం కాదు. మనకు కూడా అదే రూల్ వర్తిస్తుంది.

ఎఫ్.ఆర్.బి.ఎమ్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండే అదనపు సౌకర్యం మన పరిమితి ప్రకారం గత అప్పు పోను పెరిగిన దాంట్లో అంటే మన SOTRలో 90 శాతం అప్పులు తీసుకోవడానికి అవకాశముంటుంది. ఈ అప్పులు రెండు రకాలుంటాయి. (1) రాష్ట్రప్రభుత్వం నేరుగా ప్రభుత్వం పేరిట ప్రభుత్వంలో తీసుకునే అప్పు కాగా ఇది కాకుండా 90 శాతం అదనంగా SOR, SOTRలకు వ్యతిరేకంగా తీసుకునే అప్పు నేరుగా రాష్ట్రప్రభుత్వానికి ఇవ్వరు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉండే వివిధ కార్పోరేషన్‌లు, సంస్థలు, ఆర్గనైజేషన్‌లు అభివృద్ధి చేసుకోవడానికి మాత్రమే ఇవ్వడం జరుగుతుంది. ఉదాహరణకు రోడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు సంబంధించి డబుల్ లేన్ రోడ్లు వేసుకోవాలన్నా, బ్రిడ్జీలు కట్టుకోవాలన్నా, వివిధ రకాల అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.1000 కోట్లు ఖర్చు చేయాలన్నా మనం అప్పు తీసుకోవాలి కాబట్టి రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ద్వారా అప్పులు తీసుకునే సమయంలో రాష్ట్రప్రభుత్వం తరపున గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుంది. As against the guarantee given by the State Government వాటి పరిమితి వస్తుంది. ఆ సంస్థల పేరిట అప్పు ఉంటుంది. లెక్క ప్రకారమైతే అప్పు ఆ సంస్థలే తిరిగి చెల్లించాలి కానీ ఇప్పుడు ఆ పద్ధతి లేదు. దేశమంతటా పద్ధతి మారింది. ఆ అప్పును బాధ్యత తీసుకొని రాష్ట్రప్రభుత్వాలే చెల్లిస్తున్నాయి. కార్పోరేషన్‌లు, సంస్థలు వేరే రకంగా లాభాలు ఆర్జించి అప్పులు చెల్లించే పద్ధతి దేశంలో ఏ రాష్ట్రంలో లేదు. మనం కూడా అదే పద్ధతిలో ఉన్నాం.

ఉదాహరణకు మైనర్ ఇరిగేషన్ కింద 45,000 చెరువులను తీసుకున్నాం. 45,000 చెరువులకు గాను దాదాపు రూ. 25,000 నుంచి రూ.35,000 కోట్ల వ్యయం అవుతుంది. ప్రస్తుతం 9,000 చెరువుల గురించి ఉజ్జాయింపుగా కొంత బడ్జెట్‌ను కేటాయించుకున్నాం. రియల్‌గా ఫీల్డుకు వెళ్లినప్పుడు ఎంత ఖర్చు అవుతుందనేది మనకు తెలుస్తుంది కాబట్టి అప్పుడు 45,000 చెరువులకు ఎంత ఖర్చు అవుతుందనే నిర్ధారణకు రావచ్చు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ట్రిబుల్ ఆర్ అనే పథకం కింద ఆరేడు వందల చెరువులను మరమ్మత్తు చేశారు. ట్రిబుల్ ఆర్ కింద కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసేటప్పుడు నిబంధనలన్నింటిని పరిశీలించిన తరువాతనే ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా చూస్తే తెలంగాణలో ఉండే 45,000 చెరువులలో కేవలం ఆరేడు వందల చెరువులు మాత్రమే పూర్తి స్థాయిలో అభివృద్ధికి నోచుకున్నాయి. మిగిలిన 44,000 చెరువులను ఇప్పుడు బాగుచేసుకోవలసి ఉన్నది.

వీటి మరమ్మత్తులకు అయ్యే వ్యయం సుమారు రూ.25,000 నుంచి రూ.30,000 కోట్లు అవసరం ఉంటుందని సంబంధిత చీఫ్ ఇంజనీర్ల కమిటీ అంచనాలు వేయడం జరిగింది. ఇందులో ట్రిబుల్ ఆర్ పథకం ఉన్నది. రాష్ట్ర ప్రణాళికలో రూ.2,000 కోట్లు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించాం. అదే మాదిరిగా వరల్డ్ బ్యాంకు కూడా ఇస్తామని చెప్పింది. కానీ వరల్డ్ బ్యాంకు కొన్ని నిబంధనలు పెట్టినందున మేం దానిని తిరస్కరించాం. మేం అప్పు ఇస్తే తీసుకుంటాం కానీ you cannot govern us అని జైకాతో అప్పు తెచ్చుకుంటాం, అది కూడా కాదంటే ఇంకా ఇతరత్రా సోర్సెస్ ఉన్నాయని చెప్పాం. వరల్డ్ బ్యాంకు వారి నిబంధనలు సడలించుకొని అప్పు ఇస్తామని చెప్పింది.

నేను కూడా ముఖ్యమంత్రి కాక మునుపు, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించక ముందు ఫండింగ్‌కు సంబంధించి కొన్ని విషయాలలో నాకు కూడా కొంత కన్‌ఫ్యూజన్ ఉండేది. ఇప్పటివరకు నాకు 27 దేశాల ప్రభుత్వ ప్రతినిధులు కలిశారు. అదే పద్ధతిలో కిర్లోస్కర్ లాంటి కంపెనీలు, మన భారతదేశంలో పేరు ప్రతిష్టలు కలిగిన సంస్థలు కూడా సోలార్ ద్వారా మేం వస్తామని తెలిపారు. కనీసం 70, 80 సంస్థలు వారికి అవకాశమిస్తే వారు సోలార్‌లో ఇన్‌వెస్ట్ చేస్తామని వచ్చారు. ప్రపంచమంతా పెట్టుబడులమయంగా మారిపోతున్నది. ప్రభుత్వంలో ఉన్నవారు లా అండ్ ఆర్డర్ చూసుకోండి. ట్యాక్స్ వసూలు చేసి వారికి సంవత్సరం వాయిదాల చొప్పున డబ్బులు కడితే పని చేస్తామని చెప్పారు. ఇంటర్నేషనల్ మార్కెట్లో పుష్కలంగా డబ్బులు అందుబాటులో ఉన్నాయి. కాబట్టి మనం ఒక పద్ధతిగా ప్లాన్ చేసుకొని పెడితే అద్భుతాలు సృష్టించే అవకాశముంటుందన్నది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు తెలుసు. కొద్దిగా ఫిస్కల్ ప్రుడెన్స్ ఉన్నది. ఫిస్కల్ ప్రుడెన్స్ అంటే ఖజానా యొక్క డిసిప్లిన్ ఉండి ఒక పద్ధతిగా ముందుకు వెళ్లే ప్రభుత్వాలకు రుణాలు త్వరగా వస్తాయి, ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులుగా ఉంటే రుణాలు ఇవ్వడానికి వారు కొంత సంకోచిస్తారు. మామూలుగా ఒక షావుకారు ఒక మోతుబరి రైతుకు అప్పు ఏ విధంగా ఇస్తాడో అదే విధంగా ఉంటుంది. ఫిస్కల్ ప్రుడెన్స్ మెయింటైన్ చేయాలనే ఉద్దేశంతోనే రూ.5,000 కోట్లు ఎఫ్.ఆర్.బి.ఎమ్‌లో ఉన్నా మేం అవసరాలకు ఉపయోగించుకోకుండా రిస్క్ మేనేజ్‌మెంట్ ఫండ్ కింద ఉంచాం.

మా ప్రభుత్వానికి కొన్ని కొత్త కష్టాలు పడ్డాయి. ఆ కష్టాలు ఎటువంటివనేది ఇక్కడున్న సభ్యులందరికీ తెలుసు. గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు. రూ.1500 కోట్లు వారసత్వంగా వచ్చాయి. వీటి గురించి చాలా కన్‌ఫ్యూజన్ క్రియేట్ చేస్తే గత్యంతరం లేక తెలంగాణ రాష్ట్ర ఖజానా నుంచే రూ.1500 కోట్ల నిధులు విడుదల చేస్తామని ఒప్పుకొని రూ.500 కోట్లు ఇప్పటికే విడుదల చేశాం. ఇంకా రూ.1000 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటు చెల్లించాల్సి ఉన్నది. దానిని రెండు వాయిదాల కింద చెల్లిస్తామని చెప్పాం.

రైతుల ఇన్‌పుట్ సబ్సిడీకి సంబంధించి నాలుగు సంవత్సరాల నుంచి రూ.480 కోట్లు బకాయిలున్నాయి. ఆర్మూర్‌లో ఎర్రజొన్న రైతులు కలెక్టర్ చేసిన ఒప్పందం తారుమారు అయిందని వారు ధర్నా చేస్తే అప్పటి ప్రభుత్వం వారి మీద కాల్పులు జరిపింది. అప్పుడు నేను వారిని పరామర్శించడానికి వెళ్లి టి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంబంధిత బకాయిలను మాఫీ చేస్తానని చెప్పాను. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలనే ఉద్దేశంతో మేం ఆ బకాయిలను కూడా చెల్లించడం జరిగింది. గత ప్రభుత్వం నుంచి వచ్చిన వారసత్వపు బకాయిలు రూ.1600 కోట్లు మేం చెల్లించాల్సి వచ్చింది. వారసత్వపు బకాయిలు చెల్లించమని అంటే కోర్టులలో కూడా కంటెంప్ట్ వేసే పరిస్థితి ఉన్నది కాబట్టి అవి చెల్లించాము. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పాము. ఒక్క జి.ఓతో రూ.4,250 కోట్లు విడుదల చేసి రైతుల రుణమాఫీ చేస్తామని చెప్పిన హామీని టి.ఆర్.ఎస్ ప్రభుత్వం నిలబెట్టుకున్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

**2.00 మ.** తప్పకుండా మేము ఇచ్చిన హామి ప్రకారంగా మాట నిలబెట్టుకున్నాము. 12 వేల కోట్ల రూపాయలు వున్నాయి. మూడు వాయిదాలలో చెల్లిస్తామని చెప్పాము. వడ్డీతోపాటు, రైతుల సమస్యలు తీర్చుతామని హామీ ఇస్తున్నాము. అది కూడా, ఎక్కువ భారం , ప్రణాళికా వ్యయం కాకుండా అప్పులు, వడ్డీ కమిట్‌మెంటు ఇచ్చాము, కాబట్టి ఆ ప్రకారంగా బేర్ చేయాలి. రైతులకు ఒక శుభవార్త చెప్పుతున్నాను. ఎక్స్‌పెండీచర్ ఉన్న ఫలంగా, మీద పడుతుంది. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వాలని చాలా మంది మిత్రులు మాట్లాడారు. మేము నిర్లక్ష్యం చేయలేదు. గత చరిత్రలో ఏ రోజూ లేనిది , మేము అర్థం చేసుకున్నాము. రైతుల మీద ప్రేమ వుంది అందుకు తెలంగాణ రైతులకు చేస్తున్నాము . సమైఖ్య రాష్ట్రంలో అన్యాయం జరిగింది. మీకందరికి తెలుసు. తెలంగాణ లో బ్రహ్మాండమైన భూములు వున్నాయి. నాలుగు రకాల నేలలు వున్నాయి. నల్లనేలు, ఎర్రనేలలు, ఇసుక నేలలు తేలిక నేలలు వున్నాయి. ఇక్రిసాట్ మన దగ్గర పెట్టారు. లేకుంటె, గుంటూరు, విజయవాడకు పోయేది. ఇక్కడ భూములున్నాయి, కాబట్టే, పెట్టారు.

తెలంగాణాలో డ్రిప్ ఇరిగేషన్ చరిత్రలో పెట్టలేదు. లిమిటేషన్ పెట్టారు. కొంత మందికి ఇవ్వలేదు.. మొదటిసారిగా రైతు పక్షపాతిగా 250 కోట్లు డ్రిప్ ఇరిగేషన్‌కు పెట్టాము. ఇందులో దళితులకు, గిరిజనుల రైతులకు లిమిట్ లేకుండా, టార్గెట్స్ పెట్టడం జరిగింది. 100 శాతం సబ్సిడి డ్రిప్ ఇరిగేషన్‌కు ఇస్తున్నాము. బిసిలకు 80 శాతం సబ్సిడి, అందిస్తున్నాము. మిగతా వారికి 75 శాతం సబ్సిడితో అన్‌లిమిటెడ్‌గా ఇస్తున్నాము. పెద్ద పెద్ద రైతులకు, సుక్ష్మ సేద్యం కొరకు, సూక్ష్మ సేద్యం అంటె, వాటర్ మేనేజ్‌మెంటు – తక్కువ వాటర్‌తో ఎక్కువ పంటలు పండించే ఒక టెక్నికల్ అంశం. మాములుగా పంటలు పండించడం చాలా తేడా వుంది. ప్రాఫిట్ పెరుగుతుంది. చాలా ప్రత్యేకమైన రిజల్ట్సు వస్తాయి. వేరే రైతులకు లిమిట్ లేకుండా 80 శాతం సబ్సిడి, 90 శాతం బిసిలకు, 100 శాతం ఎస్‌సి, ఎస్‌టిలకు, మిగతా రైతులకు , ఏ కులమైనా 80 శాతం సబ్సిడితో ఇవ్వబోతున్నాము. TRS ప్రభుత్వం రైతులకు అందించే కానుక. గౌరవసభ్యులు తమ తమ నియోజకవర్గాలలో ఇవ్వబోతున్నారు. అధ్యక్షా, శ్రీ దయాకరరావుగారు, మాట్లాడారు. వారు టివిలో చూస్తున్నారేమా. నా ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి రూపాయలు వస్తాయని చెప్పారు. విషయం ఏమిటంటె, నేను వస్తుందని చెప్పలేదు. తిమ్మిని బమ్మి చేస్తున్నారు . నేను వాస్తవాన్ని మనవి చేస్తున్నా . facts on record తెలివిగల ప్రభుత్వాలు, వారి వారి వాతావరణ పరిస్థితులను అనుసరించి, చేస్తున్నారు. గ్రీన్ హౌసు, గుజరాత్‌లో వుంది. మోడిగారు అక్కడ ముఖ్యమంత్రిగా వున్న రోజుల్లో రైతాంగానికి చాలా ఎక్కువగా , దేశంలోనే హయ్యెస్టు గ్రీన్ హౌసు పంటలు పండించారు. మేము ప్రణాళికను తయారు చేశాము. రెండు, మూడు క్రాప్స్ తీస్తారు. దానికి ఎక్సుపోర్టు క్వాలిటి కూడా వుంటుంది. ఒకకోటి 80 వేలు వచ్చే అవకాశం వుంది డబ్బులు కూడా చిల్లర తీసుకోరు. బై చెక్ తీసుకుంటారు. కలర్ క్యాప్సికం రూ.80 నుంచి రూ.90 వుంటుంది. Pest free వుంటుంది. ఖచ్చితంగా పంట వస్తుంది. అటువంటివి పండిస్తున్నారు. రైతులు వేలాది మంది పండిస్తున్నారు. మహారాష్ట్రలో వుంది, హర్యానాలో వుంది. గుజరాత్‌లో వుంది, పంజాబ్, హర్యానాలో మొదలు పెట్టారు. 85 శాతం సబ్సిడి ఇస్తున్నాము. గత ప్రభుత్వం ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. National Horticultural Mission చేసింది. దాని ద్వారా సబ్సిడీ తీసుకుని–కేవలం వెయ్యిమీటర్లు మాత్రమే, పాత ఆంధ్రప్రదేశ్‌లో చేశారు. అదికూడా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే హార్టీకల్చర్ బోర్డు ద్వారా తీసుకుని ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో కూడా ఒక్క రూపాయి పెట్టలేదు. వెయ్యి ఎకరాల పెడతాము. హైదరాబాదు, రంగారెడ్డి జిల్లాల్లో 100 కిలోమిటర్ల రేడియస్‌లో సాంగ్లి నుంచి, బెంగుళూరు నుంచి, రాయపూర్ నుంచి వస్తాయి. 10 శాతం మాత్రమే వెజిటెబుల్స్ బోయిన్‌పల్లి మార్కెటుకు వస్తాయి. 90 పర్సెంటు బయట నుంచి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు పడాల్సిన విషయం . హైదరాబాదులో కూరగాయల మార్కెట్ పెట్టాము. రైతులను ప్రోత్సహించే లాగా డైరెక్టు ఇంటర్‌వెన్షన్ అధునాతన పద్ధతిలో, టెక్నాలజి అందుబాటులోకి తేవాలి. రైతాంగాన్ని వంచించడం జరిగింది. ఆ వెలితిని తీర్చడానికి, 250 కోట్లు పెట్టాము. నేషనల్ హార్టికల్చర్ మిషన్, బోర్డుతో టై అప్ చేస్తున్నాము. కేంద్రం తో మాట్లాడాము. గౌరవనీయులు, కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగారు, రాదా మోహన్ సింగ్‌తో మట్లాడాము. వారు హార్టీకల్చర్ కింద శాంక్షన్ చేశారు. ఇది కూడా ప్రామిస్ చేశారు. వారిని చేయవలసిందిగా కూడా చెప్పుతున్నాము. దానిని దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ధీటుగా 75 శాతం సబ్సిడి రైతులకు సమకూర్చబోతున్నాము. హైదరాబాదు సమీపంలో వున్న రైతులు బ్రహ్మాండంగా ఆర్థికంగా బాగు పడతారని, నేను సంతోషంగా, సగర్వంగా మనవి చేస్తున్నాను. అధ్యక్షా, MSP గురించి వక్తలు అందరు చెప్పారు. అందరు రైతు బిడ్డలే. జెన్యూన్ డిమాండు వుంది . నేను కూడా అంగీకరిస్తున్నాను. ధరలు ఇప్పించడానికి అందరూ ప్రయత్నం చేయాలి. శత విధాలా ప్రయత్నం చేయాలి. మార్కెట్ ఇంటర్‌వెన్షన్, దళారులు, వ్యాపారులు రైతుల నోరు కొట్టకూడదు అంటె, ప్రభుత్వం కూడా స్ట్రాటెజిక్‌గా వుండాలి. మార్కెట్ ఇంట్రవెన్షన్ చేశారే తప్ప బడ్జెట్‌లో పెట్టలేదు. ఈ సంవత్సరం 400 కోట్లు పెట్టాము. ఎక్కడైనా, ఏదైనా, మార్కెట్‌లో గోల్‌మాల్ జరిగితే సెకండ్లలో మార్కెటింగు శాఖ ద్వారా ప్రభుత్వం డబ్బులు పెట్టి కొనే విధంగా వుండాలి . ఆడిట్ సమస్యలు రావద్దు. 400 కోట్లు రూపాయలు మార్కెట్ ఇంట్రవెన్షన్ పెట్టడం జరిగింది. పాల ఉత్పత్తి గురించి ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. విజయ డేరీ ప్రభుత్వం అధ్వర్యంలో జరుగుతున్నది. కొన్ని కుట్రలు జరుగుతున్నాయి. దెబ్బ తినే ప్రమాదం వుంది. ఉద్యోగస్థులకు భద్రత లేకుండా పోతున్నది. పాల ఉత్పత్తి పెంచాలి. రైతాంగాన్ని ప్రోత్సహించాలి. రూ.16.3 కోట్లు పెట్టడం జరిగింది. లీటరుకు 4 రూపాయలు పెట్టాము. పౌల్ట్రీ భారత దేశంలో 1/3 occupied by telangana state . ప్రపంచంలోనే పౌల్ట్రి ఉత్పత్తులు అద్భుతంగా పెరుగుతున్నాయి. ఏ ప్రభుత్వం ప్రోత్సహించలేదు. వారు బ్యాంకు లోన్లు తీసుకుని వారే

పైకి వచ్చారు తప్ప ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఏమీ లేవు. ఈరోజు కరెంటు ఛార్జీలు తగ్గించాము. 25 నుంచి 50 శాతం కట్ చేశాము. రైతులను ప్రోత్సహించండి సబ్సిడి గురించి 20 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము. Farm mechanization గురించి అందరికి తెలుసు. రోజురోజుకు గ్రామీణ ప్రాంతంలో లేబరు తగ్గుతున్నది. మనుష్యులు దొరకడం లేదు. రైతాంగానికి ఇబ్బంధిగా వుంది. Mechanization కావలి. ఇప్పటికే చాలా అధునాతనమైన పరికరాలు వాడుతున్నారు. నేను తెప్పించుకున్నాను. కోత, నాటు, ఇతర యంత్రాలు కావచ్చు. గౌరవ వ్యవసాయమంత్రిగారిని గుజరాత్‌కు ఒక టీం ను పంపించాలని కోరాము. మన దగ్గర కూడా అందుబాటులోకి తేవాలని బడ్జెట్‌లో రూ.100 కోట్లను ఞటురఝ ఝఛిధిజ్ఞుజీట్టజీ౩ కొరకు పెట్టాము. పెన్షన్స్ గురించి మాట్లాడారు. ఆరోపణలు కూడా చేశారు. కిషన్ రెడ్డిగారు కోతల గురించి చెప్పారు. ఎక్కడా కోతలు విధించలేదు . విధించే ఉద్దేశ్యం లేదు. మా ఉద్దేశ్యం కానేకాదు. కాని కొత్తగా 10 మందికి ఎక్కువగానే ఇస్తాము. తక్కువగా ఇవ్వము. వితంతువుల సంఖ్య వచ్చింది. ఇంకా పూర్తి లెక్కలు తేలాల్సి వుంది. 50,000 వేలు, ఒక లక్షకు వస్తుంది. పెన్షన్ లేదు. గతంలో చూస్తే చాలా మెరుగ్గా వుంది. ఇంకా 1900 కోట్లు బడ్జెట్‌లో పెట్టాము, ఇది సరిపోదు. 10 మంత్స్ బడ్జెట్ పెట్టాము. లెక్కల్లో సభ్యులకు కన్ఫ్యూజన్ వస్తున్నది. రెండు నెలలు ఆంధ్రప్రదేశ్‌లో పోయింది. కేవలం 10 నెలలకు మాత్రమే ప్రపోజ్ చేశాము. లెక్క ప్రకారం, ఎవరు అయితే, వితంతువులు, వృద్దులు వున్నారో, వారికి 1000, 1500 ఇచ్చి తీరుతాము. మాపై పడే భారం రూ.3600 కోట్లు నుంచి రూ.4000 కోట్లు పెరిగే అవకాశం వుంది. ఈరోజు, పేదల సంక్షేమం, ఆత్మగౌరవానికి సంబంధించింది కాబట్టి తప్పకుండా 3600 కోట్లు నుంచి 4000 కోట్లు పేదలకు అందచేస్తాము. ప్రతి సంవత్సరం ఆ ఫిగర్సు మేము పెడతాము. కొత్త పెన్షన్లకు 1900 కోట్లు పెట్టాము. అందరికి వెయ్యి రూపాయలు అందచేస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను. కన్ఫ్యూజన్ కావద్దు. కొన్ని కమిట్‌మెంట్సు ఇచ్చాము. ముందుకు పోతాము. కొన్ని డిమాండ్సు వున్నాయి. ఏ ప్రభుత్వమైనా, ఏ రాజకీయ పార్టీ అయినా, ధైర్యం, సాహసం కావాలి. ఈరోజు సాహసంతో, చాలా ధైర్యంతో, అత్యధిక వ్యయంతో, ప్రజల క్షేమాన్ని ఆకాంక్షించి, మా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. వాటర్ గ్రిడ్ నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తాము. తెలంగాణాలోని ప్రతి గుడిసెకు, ఇంటకి ట్యాప్ ఇస్తాము. నాలుగున్నర సంవత్సరాల గడువు తరువాత , తెలంగాణలో ఆడపిల్లలు బిందెలు పట్టుకుని బజారులో కనిపించకూడదు. నేను సంతోషంగా తెలియచేస్తున్నాను. నాకు రెస్పాన్సిబిలిటి వుంది. నాకు అనుభవం వుంది. సిద్దిపేటలో నేను ఎం ఎల్ఏ గా వున్నప్పుడు 145 గ్రామాలకు నీరు ఇవ్వడం జరిగింది. ప్రతి ఇంటికి ఇచ్చాము. ఇప్పటికే ఈ రంగంలో పెట్టిన పెట్టుబడులు , కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు గురించి ప్రధాన మంత్రిగారిని అడిగాను. తప్పకుండా పెట్టండని అన్నారు. రండి, మేము కూడా వంద్దతు ఇస్తామని చెప్పారు. ప్రధాన మంత్రిగారిని కలువబోతున్నాను. దీనికి, ఈ సంవత్సరం 2000 కోట్లు పెట్టాము. 3500 కోట్లు ఖర్చు అవుతాయని అంచనా వేశాము. కార్పొరేషన్ ప్రొవైడ్ చేశాము. లోను కూడా తీసుకుని, కేంద్ర ప్రభుత్వం సహాయం తీసుకుని, రాష్ట్రప్రభుత్వం ఎక్కువ ఖర్చు చేసి, ఖచ్చితంగా నాలుగు సంవత్సరాలలో పూర్తి అయ్యేవరకు తప్పకుండా treated మంచి నీరు అందించి తీరుతాము. ఒకవేళ నాలుగున్నర సంవత్సరాల నాటికి ప్రతి ఇంటికి నీరు ఇవ్వకుంటె, రాబోయె ఎన్నికలలో TRS పార్టీ ఓట్లు అడుగదు.

2.15 ప. అధ్యక్షా, ఈ అనుభవాలు చాలా మందికి కొత్త కానీ, కేసీఆర్‌కు కొత్త కాదు. 2001లో కారు చీకటిలో ఒక చిన్న లాంతరుతో తెలంగాణరాష్ట్రాన్ని తెస్తానని బయలుదేరాను. అప్పుడు ఇంత కన్నా ఎక్కువ మాట్లాడారు. ఈ దుకాణం ఎక్కడికి పోతదని చాలా మంది మాట్లాడారు. ఈ దుకాణానికి చిత్తశుద్ధి ఉండబట్టే 2001లో ప్రారంభమయిన తెలంగాణా మిషన్ ఈ రోజు తెలంగాణా రాష్ట్రాన్ని చేరుకుంది. దీనిని కూడా సాధించి తెలంగాణా ప్రజలకు అందించే చిత్తశుద్ధి మాకున్నది. మేము కష్టపడుతామనే నమ్మకం మాకున్నది, భగవంతుని దయ కూడా ఉండాలనుకుంటున్నాం, కేంద్ర ప్రభుత్వం సహకారం లభించే విధంగా అన్ని స్ట్రాటజీలు కూడా తీసుకుంటాం.

చెరువుల పునరుద్ధరణకు అంచనా ప్రకారం సుమారు రూ. 20-30వేల కోట్లు అవసరమవుతాయి. సంవత్సరానికి 9వేల చెరువులను పునరుద్ధరణకు పెట్టుకున్నాం. ఇప్పటివరకు గత ప్రభుత్వం ఐదారొందల చెరువులను పూర్తిగా పునరుద్ధరణ చేసింది. ఇంకా 44,500 చెరువులున్నాయి. ఈ సంవత్సరం వీటికోసం బడ్జెట్‌లో రూ.2,000కోట్లు పెట్టుకున్నాం . ప్రపంచ బ్యాంకు రుణాన్ని కూడా అడిగాం. వాళ్లు కూడా సిద్ధపడుతున్నారు. వాటర్‌షెడ్ అంటే ఏమిటో11వ శతాబ్ధంలోనే ప్రపంచానికి తెలియజేసిన ఘనత కాకతీయ రెడ్డిరాజులది. మన రాజుల పేరుండాలని గర్వంగా చెరువుల పునరుద్ధరణకు "మిషన్ కాకతీయ" అని పేరు పెట్టడం జరిగింది.

కాకతీయులు ఏ వైభవంతో అయితే చెరువులను మనకిచ్చారో ఆ వైభవంతో మరల చెరువులు కళకళాడే విధంగా ఉండటానికి కృషి చేస్తామని, శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాల్లో చెరువుల పునరుద్ధరణ పనులు చేయించుకోవాలని, ఆ విధంగా ముందుకు పోవాలని కోరుతున్నాను.

రాష్ట్రంలో రహదారుల చాలా దారుణస్థితిలో ఉన్నాయి. గత 10 సంవత్సరాల నుంచి రోడ్లకు తట్టెడు మట్టిని కూడా పోయలేదని దయాకర్ గారు చెప్పడం జరిగింది. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి పద్దుల కింద సుమారు రూ.15వేల కోట్లతో రోడ్లకు స్కీమ్స్‌ను తీసుకున్నాము. ఫైనాన్షియల్ ట్యాప్ కూడా చేసుకున్నాం. FRBM కూడా దాని కోసమే దాచిపెట్టుకున్నాము. పంచాయతీ రాజ్‌లో రోడ్లకు టెండర్లను పిలిస్తే కాంట్రాక్టర్స్ ఎవరు కూడా ముందుకు రావడం లేదు. వారికి చెల్లించాల్సిన బకాయిలు గత 4సవంత్సరాలుగా చెల్లించడం లేదు. ఈ స్కీమ్ ముందుకు పోవాలంటే గత్యంతరం లేని పరిస్థితుల్లో వారికి బకాయిలు రూ.700కోట్లు చెల్లించడానికి ముందుకు వచ్చాము. ఆవిధంగా చేసినట్లయితేనే మళ్లీ పంచాయతీ రాజ్‌కు ఆదరణ కలుగుతుంది. సుమారు రూ.15,16వేల కోట్ల పెట్టుబడితో 14,500 జుర్సు పంచాయతీ రాజ్ బీటి రోడ్స్ రెన్యువల్, 10,000జుర్సు ఆర్ అండ్ బి పరిధిలో బీటి రెన్యువల్స్. మొత్తంగా 25,000జుర్సు రెన్యువల్స్ తీసుకుంటున్నాము. దీనికి అంత సంసిద్ధం అయ్యింది. ఆర్డర్స్ ఇచ్చినాం. టెండర్లును కూడా పిలుస్తున్నారు. ఈ స్కీమ్‌లో రాజకీయాలను అవలంభించడం లేదు. పార్టీలు, శాసనసభ్యుల ఏ వర్గానికి చెందిన వారనే ఆలోచన లేకుండా ప్రతి నియోజకవర్గంలో కూడా ఎంత లెంగ్త్ ఉంటే అంత మొత్తం తీసుకోమని చెప్పడం జరిగింది. రవాణా బాగుంటేనే రూరల్ ఎకానమీ తొందరగా అభివృద్ధి చెందుతుంది. రోడ్లు అత్యవసరమయిన ఇన్‌పుట్‌గా ఉంటాయి. రోడ్లను బ్రహ్మాండంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ స్కీమ్‌ను తీసుకోవడం జరిగింది. అన్ని పక్షాల, ప్రతిపక్షాల శాసనసభ్యులను అందరూ కూడా తమ తమ నియోజకవర్గాల్లో రోడ్ల పనులను త్వరితగతిన చేయించుకోవాలని కోరుతున్నాను. ఆవిధంగా చేసినట్లయితే ప్రజలందరూ కూడా మనల్ని దీవిస్తారు.

గ్రామాల్లో గ్రామం నుంచి దళిత వాడకు, గ్రామం నుంచి తండాకు, గ్రామం నుంచి అధికమంది రైతులు పొలాలకు వెళ్లే రోడ్లన్నీ కూడా బీటి రోడ్లు కాకుండా మట్టి రోడ్లుగా ఉన్నాయి. గతంలో మట్టి రోడ్లకు కిలోమీటర్‌కు రూ.50వేలు, ఒక లక్ష రూపాయలు మాత్రమే కేటాయించేవారు. గుత్తేదారు అక్కడక్కడ నాలుగుతట్టలు మట్టి చల్లి పోయేవాడు. వాటిని కొత్తగా తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంటుంది. కాబట్టి, ఖచ్చితంగా 20,000 జుర్సు గ్రామీణ మట్టి రోడ్లను, గ్రావెల్ రోడ్స్, స్ట్రెంతెన్ చేయడానికి ప్రతి కిలోమీటర్‌కు కాన్సిలిడేటెడ్‌గా రూ.3లక్షలను నిర్ణయించడం జరిగింది. ఈ విధంగా ఈ మట్టి రోడ్ల అభివృద్ధికి రూ.600 కోట్లు కేటాయించడం జరిగింది. ఇలాంటి మట్టి రోడ్లపై తరువాత గిఆకలేదా బీటి పెట్టుకోవటానికి అనుకూలంగా ఉంటాయి. ప్రతి శాసనసభా నియోజకవర్గానికి 200జుర్సు రోడ్లను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉన్నది. కావున, శాసనసభ్యులందరూ కూడా తమతమ నియోజకవర్గాల్లో ఈ పనులను చేయించాలని కోరుతున్నాను.

149 మండల కేంద్రాల్లోని రహదారులు, జిల్లాలకు వచ్చే రహదారులు డబుల్‌లైన్ లేకుండా ఉన్నాయి. వీటన్నింటిని ఆర్ అండ్ బి ద్వారా డబుల్ లైన్ చేయడానికి తీసుకున్నాము. మరో 4వేల km కొత్త రోడ్లను కూడా తీసుకోమని ఆర్ అండ్ బి కి చెప్పడం జరిగింది. మేము డంభాచారాలకు పోవడం లేదు. ప్రతి నియోజకవర్గానికి పాత రోడ్లతో పాటుగా 40 km కొత్తరోడ్లు వస్తాయి. వాటి కొరకు కూడా ప్రతిపాదనలను పెట్టాలని గౌరవ సభ్యులను కోరుతున్నాను. పంచాయతీరాజ్‌లో సుమారు 14,476 km రెన్యువల్స్, మరో 4వేల km కొత్త రోడ్లకు అవకాశమివ్వడం జరిగింది. ఈ రోడ్లు కూడా నియోజకవర్గానికి ఇంచుమించుగా 50 km వరకు వచ్చే అవకాశం ఉన్నది.

గోదావరి, మానేరు, క్రిష్ణ, మంజీరా నదుల మీద గత శతాబ్దాలుగా bridges పెండింగ్‌లో ఉన్నాయి. 80km గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నటువంటి ఆంధ్రాలో 12,13బ్రిడ్జ్‌లు ఉన్నాయి. మన తెలంగాణాలోని 500 kmకు గోదావరి పారితే కేవలం ఆరేడు బ్రిడ్జ్‌లు మాత్రమే ఉన్నాయి. మనం వాటికోసం అనేకసార్లు ధరఖాస్తులు చేసుకోవడం,తిరగడం జరిగింది. కరీంనగర్‌లోని రివ్యూ మీటింగ్‌లో మిత్రులు జీవన్ రెడ్డి గారు కోరితే ఆదిలాబాద్ నుండి వారి నియోజకవర్గం రాజ్‌కల్ మండలానికి బ్రిడ్జ్‌ను మంజూరు చేయడం జరిగింది. ఆ బ్రిడ్జి శంఖుస్థాపనకు కూడా వారు నన్ను రమ్మని ఆహ్వానించడం జరిగింది. గోదావరి మీద ముధోలు నియోజకవర్గం నుండి ఆర్మూర్ నియోజకవర్గానికి వచ్చే బ్రిడ్జ్‌ను కూడా మంజూరు చేసుకోవడం జరిగింది. గౌరవశాసన సభ్యుల దగ్గరేమైనా ప్రతిపాదనలుంటే టేకప్ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవశాసన సభ్యులు ఏమైనా సూచనలు ఇచ్చినట్లయితే వాటిని కూడా

దాంట్లో ఇంప్లిమెంట్ చేసుకోని ముందుకు పోతామని తెలియజేస్తున్నాను.

మరొక విషయం వైద్యం, ఆరోగ్యానికి సంభంధించినది. గతంలో కూడా మంచి కార్యక్రమాలు జరిగాయి. అన్ని తప్పులనటానికి వీలు లేదు. అదే సమయంలో ప్రభుత్వ వైద్య వ్యవస్థ మొత్తం కూడా నిర్వీర్యం అయ్యింది, పూర్తి స్థాయి నిర్లక్ష్యానికి గురయింది. దీనిని పునరుద్ధరించాల్సిన అవసరమున్నది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు చాలా మంచి పనులు చేశారు. వారు ప్రవేశ పెట్టిన 108 చాలా అద్భుతుంగా పని చేసింది. ఉద్యమాల్లో ఉన్నప్పుడు ఒకరోజు వరంగల్ నుంచి పర్కాల్ సభుకు వెళ్తున్నప్పుడు యాక్సిడెంట్ జరిగి అప్పుడే రోడ్డు మీద ఒకవ్యక్తిపడిపోయాడు. అతడికేమైనా సహాయం చేద్దామని, బ్రతికించడానికి వాహనంలో వేసి పంపుదామని మేము ఆగాము. అక్కడ ఉన్నటువంటి పిల్లలు సార్ ఇక్కడికి షార్ట్ పీరియడ్‌లో 108 వాహనం వస్తదని చెప్పడం జరిగింది. 108పై ప్రజల్లో ఉన్నటువంటి విశ్వాసానికి మాకాశ్చర్యం కలిగింది. ఐదుపది నిమిషాలుండి చూద్దామని అక్కడ నిలబడితే ఖచ్చితంగా ఆరో నిమిషంలోనే 108 అంబులెన్స్ వచ్చి, ప్రమాదం జరిగిన వ్యక్తిని తీసుకెళ్లడం జరిగింది. 108 అంబులెన్స్‌లు బ్రహ్మాండమైన సర్వీస్ చేశాయి. ఎవరు మంచి పని చేసిన మంచే. కాంగ్రెస్ ప్రభుత్వం, వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు మంచి చేశారు. ఆవిధంగా ఒప్పుకునే సంస్కారం కూడా మాకున్నది.

104 వాహనాలు కూడా గ్రామాల్లోని నిరు పేద ప్రజలకు రెగ్యులర్‌గా బిపి, షుగర్, ఇతర ట్యాబ్లెట్స్‌ను అందించడం జరుగుతుంది. గర్భిణి స్త్రీలకు ముఖ్యమంగా టెస్ట్ చేసి నిమోనియా ఉన్నాదా, ఎనీమీయా ఉన్నాదా, ఏం ఆహారం తీసుకోవాలని సలహా ఇస్తారు. అది కూడా మంచి సర్వీస్‌గా పరిగణించబడుతుంది. వాటి సంఖ్య కూడా చాలా తక్కువగా ఉన్నది. ఇంతకు ముందు 108, 104 రెండు కలిపి 516 సర్వీస్ వెహికల్స్ ఉన్నాయి. వాటి ఆవశ్యకత వ్యక్తిగతంగా తెలియడం వలన, వైద్యఆరోగ్య మంత్రి ఉపముఖ్యమంత్రి రాజయ్యగారు స్వయానా డాక్టర్ కావడం వలన వీటిపై చర్చించి ఉన్నటువంటి 411 వాహనాలను 927కు తీసుకపోతున్నాము. 927 వాహనాల కోసం బడ్జెట్‌ను కూడా కేటాయించడం జరిగింది. రెండు రెండున్నర నెలల్లో కొత్త వాహనాలను కంపెనీ డెలివరీ చేయగానే సరిగా పనిచేయని వాహనాల స్థానంలో కొత్త వాటిని కూడా తీసుకోవడం జరుగుతుంది. 104, 108 కొత్తవాహనాలు రోడ్ల మీద తిరుగుతుంటే చూస్తాం, ప్రజలందరూ కూడా సంతోషపడుతారు. పేదల దీవెనలు కూడా ఈ ప్రభుత్వానికి వస్తాయని మనవి చేస్తున్నాను.

హాస్పటల్‌వారిగా బడ్జెట్‌ను కేటాయించే కల్చర్ గతంలో లేదు. హాస్పటల్ వారిగా బడ్జెట్‌ను కేటాయిస్తే పనులు చేయించడానికి వీలవుతుంది. పూర్తి నిర్లక్ష్యానికి గురైన ఉస్మానియా హాస్పటల్‌కు రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. గాంధీ హాస్పటల్‌కు రూ.100కోట్లు, నిలోఫర్ హాస్పటల్‌కు రూ.30కోట్లు కేటాయించడం జరిగింది. సుల్తాన్ బజార్, పేట్లాగుర్జులోని మెటర్నిటి హోమ్స్‌కు రూ.25కోట్ల చొప్పున కేటాయించడం జరిగింది. తాలుకాలో ఉండే ఏరియా హాస్పటల్‌కు ఫేస్ లిఫ్ట్ ఇవ్వడానికి రూ.1కోటి చొప్పున 42కోట్లు కేటాయించడం జరిగింది. ఇతర హాస్పటల్స్‌కు రూ.74కోట్లు కేటాయించడం జరిగింది. ఈ పద్దు కింద ఆరోగ్య శ్రీ రెగ్యులర్ expenditure కింద రూ.323కోట్లు కేటాయించడం జరిగింది.

గతంలో భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విప్లవాత్మకంగా తెలంగాణా ప్రభుత్వంలో, తెలంగాణా ఉద్యమంలో ప్రపంచంలో ఎక్కడా కూడా లేని విధంగా సకలజనుల సమ్మె చేయడం జరిగింది. తెలంగాణా ఉద్యోగులు అనేక పోరాటాలు, త్యాగాలు చేశారు. తెలంగాణా ఉద్యమంలో వారి పాత్ర మరువలేనిది. వాళ్లను గౌరవించాలనే ఉద్ధేశంతో వైద్యం కోసం డబ్బుల లిమిట్ లేకుండా, ముందే డబ్బులు జమ చేసే పని లేకుండా రూ.323కోట్లతో హెల్త్‌కార్డులిచ్చిన ఘనత ఈ తెలంగాణా ప్రభుత్వానికే దక్కుతుందని తెలియజేస్తున్నాను. కేంద్రప్రభుత్వంలో కూడా ఇలాంటి స్కీమ్స్ లేవు. ఆ గౌరవం కూడా మన రాష్ట్రానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను.

విద్యుత్ గురించి పెద్దలు ఉత్తమ్ కుమార్ గారు మరియు ఇతర పెద్దలు కూడా మాట్లాడటం జరిగింది. జానారెడ్డిగారు కూడా బడ్జెట్ సమయంలో అద్భుతాలు జరుగుతాయని చెప్పారు. ఈ రోజు ఉత్తమ్ కుమార్ గారు కూడా మేము మూడు రకాల స్టేట్‌మెంట్స్ ఇచ్చామని చెప్పారు. మేము మూడు రకాల స్టేట్‌మెంట్స్ ఇవ్వలేదని వారికి చెబుతున్నాను. టార్గెట్ 20వేల మెగావాట్లను దాటబోతున్నామని చెప్పడం జరిగింది. ఆసందర్భంలో సభ్యులు కొత్తవి 20వేలా, పాతది కలిపి 20వేలా? అని అడగడం జరిగింది. నేను అప్పుడు చెప్పాను. ఇప్పుడు మనకున్న సిజీఎస్, మనకొచ్చే షేర్, ఇన్‌స్టాల్డ్ కెపాసిటీలో భాగంగా మనకొచ్చే థర్మల్‌పవర్ 6వేల మెగావాట్లు, హైడల్ పవర్ సుమారు 2,600మెగావాట్లు.

గత ప్రభుత్వాలు చేసుకొన్న పిపిఏల వల్ల, 25 సంవత్సరాలకు చేసుకొన్న ఒప్పందాల వలన రాని కరెంటుకు కూడా డబ్బులు చెల్లిస్తున్నాం. 1,600మెగావాట్ల కరెంట్ లైన్ మీద ఉంటది కానీ,

మనకు రాదు, లిట్రల్‌గా మనకు వచ్చేది 4200-4300 మెగావాట్లు మాత్రమే.. థర్మల్ పవర్ రోజు ఎంత షెడ్యూలు చేశారు, ఎంత వచ్చిందని రోజు భగవద్గీతను ఏవిధంగా చూస్తామో ఆవిధంగా ప్రతి రోజు ఆన్‌లైన్‌లో చూస్తుంటాను. విద్యుత్ బోర్డు చూస్తది, నోటీస్ బోర్డులో కూడా ఉంటది. లిట్రల్‌గా మనం షెడ్యూలు చేసేది 4,200-4,400మెగావాట్లు ఉంటుంది. నిజంగా ఉండేది 4,150 నుంచి 4,300 మెగావాట్ల మధ్యన ఉంటుంది. ఇందులో మనకు NPDCL ద్వారా 1,000-1,500 మెగావాట్లు ఉంటుంది. ఉత్తర తెలంగాణాలోని 5 జిల్లాలకు, దక్షిణ తెలంగాణాలోని 4 జిల్లాలకు, హైదరాబాద్‌కు కలిపితే 3వేల మెగావాట్ల కన్నా ఎక్కువ consumption ఉంటుంది. ఈ సిటీ చాలా పెద్దది. ఇంచుమించుగా కోటి మంది జనాభా ఉంటారు. ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రిగారిని హైదరాబాద్‌కు 2,300మెగావాట్ల విద్యుత్ కావాలని అడిగితే వారు అంతపెద్ద నగరమా అని ఆశ్చర్యపోయారు. హైదరాబాద్ చుట్టూ చిన్నాపెద్ద పరిశ్రమలు చాలా ఉన్నాయి. వాటికి చాలా విద్యుత్ అవసరమవుతుంది. ఈ రోజున మనకు నిజంగా సప్లై అవుతున్న విద్యుత్ 4200-4300 మాత్రమే. ఇది స్టెబిలైజ్ కావాలి. గౌరవసభ్యులు నా మాటను మన్నిస్తారని ఒక మాట చెబుతున్నాను, రాజకీయాలకు పోవడం లేదు. ఇతర రాష్ట్రాల మీద ఏడ్వొద్దని దయాకర్ గారన్నారు. ఏడిచే ఖర్మకు నాకు లేదు. ప్రజలకు వాస్తవాలు తెలవాలి. మనందరం కూడా యునానిమస్‌గా ఫైట్ చేయాల్సిన అవసరమ్నుది.

డబ్బుల వాటా తక్కువ ఇచ్చినా, కరెంట్‌వాటా మా కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం ఎక్కువగా ఇచ్చిందని ఉత్తమ్ కుమార్ గారు చెప్పారు. అది వాస్తవం, ధర్మం. రాష్ట్రవిభజన సమయంలో మనందరం కూడా కలిసి పనిచేశాం. ఢిల్లీలో ఉన్నాం. అవసరాలను చూసి ఇవ్వమంటే గత కాంగ్రెస్ ప్రభుత్వం దయతలిచి 54శాతం మనకు, 46శాతం ఆంధ్రకు ఇవ్వడం జరిగింది. దాంట్లో ఒకవారం మాత్రమే వచ్చింది. వారం తరువాత నుంచి తొండి మొదలైంది. ఈరోజు వరకు కూడా ఏ ఒక్క రోజు కూడా సీలేరు నుంచి వచ్చే విద్యుత్‌ని ఆంధ్రప్రదేశ్ షెడ్యూలు చేయడం లేదు. నిన్న రాత్రి కృష్ణపట్నంలో ఆర్థిక శాఖ కార్యదర్శి గారు , మన సలహాదారు జి.ఆర్.రెడ్డి గారు ఇంకో సలహాదారు రామకృష్ణగారు, నేను రాత్రి 11 గంటల సమయంలో ఆన్‌లైన్‌లో చూశాము. కృష్ణపట్నం 650 మెగావాట్లను right now ఉత్పత్తి చేస్తున్నది. ఆరు మెగావాట్లు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మనకు ఇవ్వడం లేదు. ఇది ఫ్యాక్ట్. ఈ నిమిషంలో కూడా ఎవరైనా చూడవచ్చు. బయట విజ్ఞులు వింటున్నారు. ఇది అబద్ధాలు చెప్పడానికి ఆస్కారం లేని సబ్జెక్ట్. ఈ విషయమై కేంద్రానికి నివేదించాం. దయాకర్ గారు మేము కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్లలేదంటున్నారు. మేము కేంద్ర మంత్రితో 20సార్లు ఈ విషయం గురించి మాట్లాడినం. నేను రెండు సార్లు కేంద్రమంత్రిని కలవాడానికి వెళ్లడం జరిగింది. ఒకసారి వారు లేరూ. రెండోసారి వెళ్లినప్పుడు కలిసి వారికి చెప్పడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నీరజ మాథుర్ కమిటిని వేశారు. ఆ కమిటి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని తప్పు పట్టింది.

2.30 మ. ఇది తప్పు, పద్ధతి కాదని చెప్పింది. ఇవ్వడం లేదు, గోదావరి ట్రిబ్యునల్ ఆర్డర్ ఇచ్చింది, అయినా ఇవ్వడం లేదు, సౌత్ ఇండియా లోడ్ డిస్పాచ్ సెంటర్ చెప్పింది, ఇవ్వడం లేదు. ఈ విధమైన ఇబ్బంది ఉంది. ఇది మనందరం కలిసి ఎదుర్కోవలసిన సమస్య. సభ్యులకు ఒక చిన్న మాట చెప్పాలి. పవర్‌లో యాజిటీజ్‌గా 6,000 థర్మల్ పవర్ ఉన్నా, గ్యాస్ లభ్యత లేదు కాబట్టి వారు ప్రొడ్యూస్ చేయడం లేదు. పిపిఎలు కాబట్టి జీరో అయినా మనం వారికిమనం డబ్బులు పే చేస్తున్నాము. 4,000 మెగావాట్లు మనకు వస్తుంది. 600 x 2 = 1200 మెగావాట్ల సామర్థ్యం కలిగిన జనరేటింగ్ స్టేషన్ మన సింగరేణి కంపెనీ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో నిర్మాణంలో ఉంది. వచ్చే ఆగస్టు నెలకు ఒక యూనిట్ వస్తుంది. వచ్చే సంవత్సరం 2015 చివరి నాటికి ఇంకో యూనిట్ వస్తుంది. దానితోపాటు భూపాలపల్లిలో కాంగ్రెస్ ప్రభుత్వం మొదలు పెట్టింది. అది కూడా పూర్తి కావచ్చింది. అక్టోబర్‌లో 600 మెగావాట్లు రాబోతుంది. మొత్తం 1800 మెగావాట్లు వస్తుంది. కేంద్రప్రభుత్వం నుండి వచ్చే షేర్ 300 మెగావాట్లు పై చిలుకు వస్తుంది. అంటే, 2,100 మెగావాట్లు మనకు వచ్చే అవకాశం ఉంది.

కేంద్రప్రభుత్వం రాష్ట్రపునర్విభజన చట్టంలో చెప్పిన విధంగా పంచుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆర్‌టిపిపి-3, కృష్ణపట్నం, హిందూజా కలిపి 3,000 మెగావాట్లు పై చిలుకు వస్తుంది. అందులో మనకు 54 మెగావాట్లు రావాలి. మనకు వచ్చే 1800 మెగావాట్లలో వాళ్లకు 46 మెగావాట్లు పోతుంది. ఇదే జరిగితే మనకు 2,700 మెగావాట్లు వచ్చే సంవత్సరం చివరి నాటికి వస్తుంది. లేదంటే, ముఖ్యమంత్రిగా నేను చెప్పకూడదు కాని గతి లేక చెబుతున్నాను. కేంద్రప్రభుత్వానికి చెబుతాము. గతంలో ప్రధానమంత్రిగారిని అడిగాను. ఇంటర్వ్యూ దొరకలేదు. మరల సమయం తీసుకుని అఖిల పక్షంతో వెళ్లి రిక్వెస్ట్ చేద్దాము. వారికి వెళ్ళి చెబుదాము. ఇస్తే

సంతోషం. ఇప్పించే బాధ్యత కేంద్రానిది. పార్లమెంట్ యాక్ట్‌ను అమలు చేయించవలసిన బాధ్యత కేంద్రానిది. లేదంటే అప్పుడు ఏమి వైఖరి అవలంబించాలో అప్పుడు చూద్దాము. కేంద్ర ప్రభుత్వం నుండి 2,000 మెగావాట్లు మనకు వస్తే మనం కూడా ఇవ్వము. ఆ ప్రకారం మనకు 2,000 మెగావాట్లు అందుబాటులోకి వస్తుంది. వారు ఇస్తే 2,700 మెగావాట్లు లేదంటే 2,000 మెగావాట్లు వస్తుంది. మనం పవర్‌లో కొట్లాడవలసిన అవసరం ఉంది. 4,000 మెగావాట్లు యుపిఎ పెట్టిన నిబంధన ప్రకారం ప్రొడక్షన్ స్టార్ట్ చేశారు. రామగుండంలో 1,600 మెగావాట్లకు సంబంధించి పనులు ప్రారంభమయ్యాయి. వారు స్థలం అడిగారు, చూపిస్తున్నాము. బిపిఎల్ వాళ్లు కోర్టుకు వెళ్లి స్టే తెచ్చారు. అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి వెకేట్ చేయిస్తాము. 4,000 మెగావాట్లు మూడు సంవత్సరాలలో గ్యారంటీగా వస్తుంది. స్థలాన్ని వారికి ఇస్తాము. 6,000 మెగావాట్లు జెన్‌కో వారు గవర్నమెంట్‌దని బిహెచ్ఇఎల్‌కి అప్పగించాము. ఉదయం ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు దీని గురించి మాట్లాడారు. 270 మెగావాట్లకు పోవాలన్నారు. వారు చెప్పింది వ ఆస్తవం. కాని ప్రస్తుతం తెలంగాణాలో ఉన్న క్రిటికల్ పరిస్థితులలో బిహెచ్ఇఎల్ దగ్గర ఇతరత్రా తయారు చేసిన 270 యూనిట్లు రెడీగా ఉన్నాయి. అంటే, 1080 మెగావాట్లు వస్తుంది. రెండు సంవత్సరాల లోపల రావాలి. లేదంటే, ఇటీజ్ ఇంపాజిబుల్. అలాగే, ఇంకో రెండు మెషీన్లు ఉన్నాయి. 600 x 2 =1200 మెగావాట్లు మొత్తం కలిపి 1380 మెగావాట్లు రెండు లేదా రెండుంపావు సంవత్సరాలలో వస్తుంది. బిహెచ్ఇఎల్‌కి కూడా ఉంది. ప్రసాదరావుగారు మన దగ్గర పనిచేశారు. ఆయన మెదక్ జిల్లాలో ఉంటారు, ఆయన నాకు తెలుసు. ఆయనతో పర్సనల్‌గా మాట్లాడి ఇచ్చాము, ఇచ్చేటప్పుడు ఈ కండీషన్ పెట్టాము. మాకు 2,250 మెగావాట్లు రెండు సంవత్సరాలలో ఇవ్వాలి లేదంటే పెనాల్టీ వేస్తామని చెప్పాము, అందుకే ఇవ్వవలసి వచ్చింది.

ఉత్తమ్ కుమార్ రెడ్డిగారికి తెలియ చేస్తున్నాను. తెలంగాణాలాంటి రాష్ట్రానికి మనకు ఉండాలి. సూపర్ క్రిటికల్‌కు పోతే చాలా కష్టాలు వస్తాయి. స్ట్రాటజిక్‌గా ఉంటే మంచిది. కొన్ని యూనిట్లు పోయినా కొన్ని యూనిట్లు ఉంటే మంచిదని వాళ్లు చెప్పారు.

మైనారిటీ సంక్షేమానికి సంబంధించి రూ.1030కోట్లు పెట్టుకున్నాము. స్కాలర్‌షిప్పులకు, రెసిడెన్షియల్ స్కూళ్ళకు, వక్ఫ్‌బోర్డుకు రూ.53కోట్లు, షాదీ ముబారక్‌కు రూ.100కోట్లు పెట్టుకున్నాము. అందరికీ ఇవ్వడం జరుగుతుంది. వక్ఫ్‌ల్యాండ్స్ అన్యాక్రాంతం కాకుండా వక్ఫ్ భూములకు సంబంధించి ఒక జడ్జిని పెట్టాము. వక్ఫ్‌బోర్డుకు సంబంధించి నిన్న శాసనసభ కమిటీ వేశాము. That Committee will look into the matter and ultimately, let the Committee give its report then the Government will take serious action and we will try to restore the Wakf properties to the Wakf Board. ఇంకో మాట కూడా మాట్లాడారు. టివిలో విన్నాను. హిందువుల పండగలకు మూడు లేక నాలుగు రోజులు సెలవులున్నాయి. కాని క్రిష్టియన్ల, ముస్లింల పండుగలకు ఒక్కరోజు మాత్రమే సెలవు ఉండడం వల్ల వేరే ప్రాంతం నుండి వచ్చిన వారికి ఇబ్బంది అవుతుందని అక్బర్‌గారు అన్నారు. పండుగ తరువాత రోజు సెలవు ఇచ్చి, దానిని కంపెన్సేట్ చేయడానికి శనివారం పని చేసే విధంగా పెట్టమన్నారు. తప్పకుండా తెలంగాణా రాష్ట్రంలో రంజాన్, క్రిస్మస్ పండుగ తరువాత రోజు సెలవు ఇస్తాము. రెండవ శనివారం కంపెన్సేట్ చేస్తే బక్రీద్ తరువాత రోజు కూడా సెలవు ఇస్తాము, అభ్యంతరం లేదు. కల్యాణలక్ష్మి మంచి పథకం, లక్ష్మణ్‌గారు బిసిలకు వర్తింపచేయమని అన్నారు. రెండు, మూడు నెలల్లో పెండ్లిళ్ల సీజన్‌లో ఎంత ఖర్చు అవుతుందో చూసుకుని ఈసారి బడ్జెట్‌లో బిసిలకు కూడా చూద్దాము.

(ఈ దశలో చిన్నారెడ్డిగారు ఇబిసిలకు పెట్టాలి అని అన్నారు.)

అప్పుడే ఇబిసిలకు కూడా అడుగుతున్నారు తప్పకుండా మంచి కార్యక్రమానికి శ్రీకారం చేద్దాము. ఎస్సీలకు ల్యాండ్ పర్చేజ్ స్కీమ్‌కు సంబంధించి చాలామంది సభ్యులు మాట్లాడారు. 9 మందికి 27 ఎకరాలైతే, 24 ఎకరాలే ఇచ్చారని అన్నారు. 3 ఎకరాలు ఒక దళితునికి ఇచ్చి, నీటి వసతి కల్పించిన తరువాత అతను బ్రతుకగలుగుతాడు, అప్పుడు ఒక యూనిట్ అవుతుంది. 12 లక్షల దళిత కుటుంబాలకు ఎలా భూమి ఇస్తారని అన్నారు. అందరూ వ్యవసాయం మీదనే బ్రతకరు. కొంతమంది ఉద్యోగం చేసి రిటైర్ అయినవారు ఉంటారు, కొంతమంది వ్యాపారం చేసుకుంటారు. కొంతమంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారు. దళితులు మొత్తం భూమి లేకుండా లేరు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన భూములు ఉన్నాయి, కొంతమందికి వాళ్ల తాత, ముత్తాతలు ఇచ్చిన భూములున్నాయి. ఒక ఎకరం ఉన్న వారికి, రెండు ఎకరాలు, రెండు ఎకరాలు ఉన్న వారికి ఒక ఎకరం, అసలు భూమి లేని వారికి మూడు ఎకరాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. మొత్తం మూడు ఎకరాలు ఒక కమతంగా ఇచ్చి నీటి సదుపాయం కల్పిస్తే ఆ కుటుంబం బ్రతుకుతుంది. రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా బదలాయింపు చేస్తాము.

వారు బ్రతకడానికి ఒక సిన్సియర్ ఎఫర్ట్ తప్ప ఇంకొకటి కాదు. ఈ సంవత్సరం రూ.1000 కోట్లు పెట్టుకున్నాము.

గత ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టిల ఫండ్సు దుర్వినియోగం చేస్తున్నారని, దానికి సంబంధించి చట్టబద్ధత తెచ్చారు. మేము దానికి ఒక సవరణ చేశాము. అన్ని శాఖలకి నిధులు ఇచ్చి ఖర్చు పెట్టమనకుండా దళితులు ఎంత శాతం ఉన్నారో, ఆ ప్రకారం మొదటే బడ్జెట్‌లో ఆ డబ్బు తీసి ప్రక్కకు పెట్టమని అన్నాము. ఎస్‌సి డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ అని పేరు పెట్టుకున్నాము. ఆ డబ్బులు ఖచ్చితంగా బడ్జెట్ నుండి కట్ అయి ఇక్కడకు రావాలి. దళితులకు సంబంధించిన స్కీమ్స్ అన్నీ దళిత శాఖ నిర్ణయిస్తుంది. ఇంకొక శాఖకు నిర్ణయించే అధికారం లేదు. త్వరలో ఎస్‌సి, ఎస్‌టి ఎమ్మెల్యేలతో సమావేశం పెడతానని చెప్పాను. వారినందరినీ సమావేశానికి ఆహ్వానిస్తాను. ఆ రోజంతా వారి గురించి చర్చిస్తాము. వనరులను బట్టి ఏ, ఏ కార్యక్రమాలు చేయాలో నిర్ణయిస్తాము. అందుకే వారిని అభివృద్ధి చేయాలని ఎలక్షన్ మ్యానిఫెస్టోలో పెట్టుకున్నాము. రూ.1000 కోట్లు ప్రతిపాదించాము. సవరణలుంటే చెప్పండి, స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాము. మహిళలకు, గర్భిణీ స్త్రీలకు ఇచ్చే గ్రుడ్లు, పాలు, న్యూట్రీషన్ ఫుడ్ పెంచాము. గతంలో రూ.70కోట్లు పెడితే మేము దానిని రూ.221కోట్లకు పెంచడం జరిగింది. మహిళల భద్రత కోసం సిటీలో స్ట్రీట్ టీమ్స్ పని చేస్తున్నాయి. మహిళల గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మనకు ఉంది. వారికి సమాజంలో రక్షణ ఉండాలి. మనం కూడా అక్క, బిడ్డలను కలిగి ఉన్న వాళ్లమే. హైదరాబాదులో మొత్తం సిసి కెమెరాలు పెడుతున్నారు. మహిళల ఆత్మగౌరవం పెరిగే విధంగా పోలీసు శాఖ ద్వారా స్ట్రీట్ టీమ్స్ పని చేస్తున్నాయి. మంచి ఫలితాలు వస్తున్నాయి. ఆడపిల్ల వైపు ఎవరైనా చెడు దృష్టితో చూస్తే కన్ను పీకేస్తామని మాట్లాడాను అంటే అంత కఠినంగా ఉంటామని అర్థం. పోలీసుల గురించి చాలామంది సభ్యులు చెప్పారు. పోలీసు శాఖలో ఉన్న వాహనాలు చాలా పాతవి వారికి కొత్త వాహనాలు సమకూర్చాము. రూ.150కోట్లతో పోలీస్ కంట్రోల్ కమాండ్ హైదరాబాదులో నిర్మించబోతున్నాము. వారి శాఖను ఆధునీకరించే చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

అమరుల కుటుంబాల గురించి చర్చ జరిగింది. ఉదయం క్లారిఫై చేశాను. సంఖ్య ఇంతేనా అన్నారు. మేము అనలేదు. దానికి సంఖ్య ఇంత అని పరిమితి ఏమి లేదు. శాసనసభ మొదలు కాబోతుందని ఇప్పటి వరకు నిర్ధారించబడి, ఎన్ని అందాయో అన్ని అందించండని చెప్పాము. ఆ డబ్బు వెళ్లిపోయింది. వారికి అందచేసే కార్యక్రమం జరుగుతుంది. మిగిలిన వాళ్లవి వస్తున్నాయి. వెయ్యి మందికి పైచిలుకు ఉన్నారని జేసి మీటింగులో, బహిరంగ సభల్లో నేను ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. అమరులను గౌరవించలేనంత కుసంస్కారులం కాదు.

వాతావరణ సమతౌల్యం దెబ్బతిని కరువుకాటకాలకు గురి అవుతున్నాయి. కంపల్‌సరి ఎఫారెస్టేషన్ ప్రోగ్రామ్ అని ఉంటుంది. మన రాష్ట్రప్రభుత్వం ప్రాజెక్టులు కట్టినా, రోడ్లు వేసినా ఇతరత్రా సంస్థలు పెట్టినా ఎంత ఫారెస్ట్ ల్యాండు లాస్ అవుతుందో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అంత డబ్బులు సుప్రీంకోర్టు ప్రాధికార సంస్థ వద్ద డబ్బులు జమ చేయాలి. ఆ డబ్బులు రూ.2500కోట్లు ఉన్నాయి. మన వాటా పంపిణీ చేస్తే రూ.1100 కోట్లు తెలంగాణాకు రావాలి. ప్రధానమంత్రి మోడిగారిని కలిసినప్పుడు దాని గురించి అడిగాను. తమరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పోరాటం చేశారు. ఇప్పుడు మీరు ప్రధాని అయ్యారు కాబట్టి అది రిలీజ్ చేయమని అడిగాము.

**2.45 ప.** వారు ఆదేశాలిచ్చారు. ప్రకాశ్ జవదేకర్ గారు కూడా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ఒకేసారి డబ్బు ఇస్తామంటే నేనే వద్దన్నాను. మూడు, నాలుగు ఇన్‌స్టాల్‌మెంట్లలో ఇవ్వమని చెప్పాను. ఈ సంవత్సరం రూ.300 కోట్లు రాబోతున్నాయి. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రతి శాసన సభ నియోజకవర్గంలో సంవత్సరానికి నలభై లక్షల మొక్కలు మనం నాటాలి. గ్రామానికి నలభై వేల మొక్కలు నాటాలి. అన్నీ రెడీ అవుతున్నాయి. మొత్తం 4500 నర్సరీలు పెట్టించాము. రెండు సంవత్సరాలకు కావలసిన మొక్కలు పెట్టమని చెప్పాము. అవన్నీ రెడీ అవుతున్నాయి. టైం టు టైం నేనే రెవ్యూ చేస్తున్నాను. తెలంగాణా రాష్ట్రం పచ్చదనంతో కళకళలాడాలి. మళ్లీ వానలు వాపసు రావాలి. శాసనసభ్యులందరూ దయచేసి ఈ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని నేను కోరుతున్నాను.

అధ్యక్షా, ఇంకా చాలా విషయాలున్నాయి. రేషన్ కార్డులు వెనక్కి తీసుకుంటున్నామని అన్నారు. మేము ఆ విధంగా తీసుకోము. చెప్పిన మాటను నిలబెట్టుకున్నాము. ఆటోరిక్షాలకు సంబంధించిన పన్నును రద్దు చేస్తామన్నాము. అందుకు సంబంధించి ప్రభుత్వంపై రూ.76 కోట్లు భారం పడింది. అయినా చేసాము. వ్యవసాయ ట్రాక్టర్లకు, ట్రాలీలకు సంబంధించి పన్ను మాఫీ చేస్తామని చెప్పాము. అందుకు సంబంధించి ప్రభుత్వంపై రూ.56.85 కోట్లు భారం పడింది. చేసి మేము మాటను నిలబెట్టుకున్నాము. పేదలకు అన్నం పెట్టలేని ప్రభుత్వం కాదు మాది. గతంలో నాలుగు కేజీల బియ్యం

ఇచ్చారు. అదే రూపాయికి ఇప్పుడు ఆరు కేజీల బియ్యం ఇవ్వాలని ప్రతిపాదించాము ఆ విధంగా ఆరు కేజీల బియ్యం అందిస్తాము. శాసనసభ్యులుగా మీరు కూడా సంతోషిస్తారు. గతంలో తెలంగాణా ప్రాంతంలో రూ. 900 కోట్లు ఖర్చు పెడితే ఈరోజు రూ. 2000 కోట్లు ఖర్చుపెట్టాలని నిర్ణయించి, బడ్జెట్‌లో ప్రతిపాదించాము. తప్పకుండా ఆరు కేజీల బియ్యాన్ని అందిస్తాము. హాస్టల్స్‌లో చదువుతున్న దళిత, బిసి, గిరిజన పేద విద్యార్థులకు ఎంత ఖర్చైనా సరే, ఖచ్చితంగా బిపిటి బియ్యాన్ని సరఫరా చేయమని చెప్పాము. నేటి విద్యార్థులే రేపటి పౌరలు అధ్యక్షా. అన్నింటికంటే ముఖ్యమైనది ఏమిటంటే, తెలంగాణా సంస్కృతి మీద దాడి జరిగింది. భాష, యాస మీద దాడి జరిగింది. తెలంగాణాలో సాంస్కృతిక పునరుజ్జీవనం జరగాలి. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమైక్య రాష్ట్రంలో పి.వి. నరసింహారావు గారి వర్ధంతిని అధికారికంగా జరపలేకపోయారు. కాని మేము జరిపాము. తెలంగాణా ముద్దుబిడ్డ కాబట్టి, దేశానికి ప్రధాని అయ్యారు కాబట్టి ఆఫీషియల్‌గా బాజాప్తా జరిపాము. యూనివర్శిటీకి కూడా గౌరవసూచికంగా పి.వి. నరసింహారావు గారి పేరు పెట్టాము. అందుకు గర్వపడుతున్నాము. కొమరం భీం గిరిజన బిడ్డ జల్, జంగల్, జమీన్‌కిసంబంధించి పోరాటం చేశారు. ఆయన్ని సమైక్య రాష్ట్రంలో ఎవరూ పట్టించుకోలేదు. ఎక్కడా ఆయన విగ్రహం పెట్టలేదు. ఆయన నేలకొరిగిన ప్రాంతంలో కొమరం భీం స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని, అందుకు రూ.25 కోట్లు మంజూరు చేయడం జరిగింది. కళోజి కళాక్షేత్రాన్ని వరంగల్‌లో రూ.15 కోట్లతో నిర్మించబోతున్నాము. అందుకు మూడెకరాలు భూమిని కేటాయించాము. బతుకమ్మ, బోనాల పండుగలను గతంలో పట్టించుకోలేదు. వాటిని రాష్ట్రపండుగలుగా డిక్లేర్ చేసాము. వాటికోసం పది కోట్ల రూపాయలు రిలీజ్ చేసాము. గోదావరి పుష్కరాల కోసం రూ. 100 కోట్లు రిలీజ్ చేసాము. ఇతర డిపార్ట్‌మెంట్లతో కోఆర్డినేట్ చేసి, వచ్చే బడ్జెట్‌తో టైఅప్ చేసి, ప్రపంచమే నివ్వెరపోయే విధంగా గోదావరి పుష్కరాలను నిర్వహిస్తాము. ఇక యాదగిరిగుట్ట గురించి అధ్యక్షా. దూరదర్శన్ కేంద్రం వాళ్లు నాకు ఫోన్ చేశారు. దీన్ని విభజిస్తున్నాము, ఆంధ్రా వాళ్లు సప్తగిరి అని పేరు పెట్టుకున్నారు, తెలంగాణాలో ఏమి పేరు పెట్టాలనంటే, వెంటనే యాదగిరి అని చెప్పాను. తెలంగాణాలో ఉన్న పెద్ద పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టను అద్భుతమైన పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దడానికి రెండు వేల ఎకరాల భూమిని సేకరించబోతున్నాము. అక్కడ వేద పాఠశాల, కళ్యాణమండపాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నాము. అద్భుతమైన పద్ధతిలో దానిని తీర్చిదిద్దడానికి, అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉన్న 400 ఎకరాల భూమిని యాదగిరి గుట్ట అభయారణ్యంగా ఏర్పాటుచేయాలని ముందుకెళ్తున్నాము. అదే విధంగా సమ్మక్క,సారక్క, కొత్తకొండ, మహబూబ్‌నగర్ కురుమూర్తి జాతరలకు గతంలో అరకొర ఏర్పాట్లు ఉండేవి. అన్ని జాతరలకు మంచి ఏర్పాట్లు చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాము. దీవించే వారు దీవిస్తారు, శపించే వారు శపిస్తారు. మేము చిన్నబుచ్చుకోము. ఏదైనా చెప్పాలంటే, ఆత్మవిశ్వాసం కావాలి, ధైర్యం కావాలి. I am going from Andhra Pradesh State and I will come back to Telangana State అని ఆత్మవిశ్వాసంతో చెప్పాను. ఢిల్లీకి వెళ్లాను. నెలా పదిహేను రోజులలో తెలంగాణా రాష్ట్రంలో అడుగుపెట్టాను. ఎవరు అవునన్నా, ఎవరు కాదన్నా ఖచ్చితంగా నాలుగు సంవత్సరాల తరువాత ప్రతి ఇంట్లో పరిశుభ్రమైన మంచినీరు ఇచ్చి తీరుతాను. మూడు సంవత్సరాల తరువాత, నేను సభ ద్వారా రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు, 24 గంటలూ కరెంట్ సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటాము. దరిద్రపుగొట్టు రోడ్లు లేకుండా బ్యూటిఫుల్ రోడ్లే ఉంటాయని మనవిచేస్తున్నాను. చెరువులు కళకళలాడతాయి. ఆకు పచ్చ తెలంగాణాని అందిస్తాము. ఇరిగేషన్ రంగానికి సంబంధించి కృష్ణానీటిని పంచుకోవాలి. సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయి. కూలగొట్టడానికి అయ్యప్ప సొసైటీలోని ఇళ్లే దొరుకుతాయా అన్నారు. ఆక్రమ నిర్మాణాలున్న ఇళ్లు అయ్యప్ప సొసైటీలో ఉన్నా, ఏ అప్ప సొసైటీలో ఉన్నా, తెలంగాణా ప్రభుత్వం అరాచక వ్యవస్థను సహించబోదని మనవిచేస్తున్నాను. ఎట్టి పరిస్థితులలో అనుమతించబోము. వాళ్లకు వెసులుబాటు కల్పిస్తాము. ప్రభుత్వం వద్దకు వచ్చి రెగ్యులరైజ్ చేసుకోవాలి. అక్బరుద్దీన్ గారు చెప్పారు. జంట నగరాలలోని ఏ మతం పేదలైనా సరే యాభై, డబ్బై, వంద గజాల లోపు నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలిచ్చి, రిజిస్ట్రేషన్ చేయిస్తామని చెబుతున్నాను. ఈ పద్ధతిలో ముందుకు వెళ్తాము. హైదరాబాద్ తోబాటు కరీంనగర్, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, గోదావరికని వంటి అయిదు కార్పొరేషన్లు ఉన్నాయి. అక్కడ కూడా రింగ్ రోడ్లును నిర్మించి అద్భుతంగా తీర్చిదిద్దుతామని మనవి చేస్తున్నాను.

తెలంగాణా రాష్ట్రం ఏర్పడింది, ప్రయాణం మొదలయ్యింది. చాలా సంతోషంగా ఉంది నాకు. అన్ని పార్టీల సభ్యులకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయి. నిన్న రాత్రి నేను 11.55 గంటలకు టీవీ పెడితే జీవన్‌రెడ్డి

గారు మాట్లాడుతున్నారు. నేను ఫైనాన్స్ సెక్రటరీ గారితో అప్రాప్రియేషన్ బిల్ గురించి మాట్లాడి ఇంటికి అప్పుడే వచ్చాను. జీవన్‌రెడ్డి గారు కొన్ని మంచి సూచనలు చేశారు. అర్ధరాత్రి 12.30 గంటల వరకూ చర్చ జరిగింది. చాలా మంది సభ్యులు పార్టిసిపేట్ చేశారు. కొత్త రాష్ట్రంలో మంచి సాంప్రదాయం వచ్చింది. ఆ విధంగా శాసనసభను కాపాడుకున్నాము. కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ విమర్శలు వస్తుంటాయి, ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు సంయమనం పాటించాలని అన్నారు. సహనం ఉండాలని అన్నారు. డెఫినెట్‌గా పాటిస్తాము అధ్యక్షా. కాని మేము కూడా ఉప్పు, కారం తింటున్నాము. బియాండ్ ది లిమిట్ వెళ్తే కష్టం అవుతుంది. సంస్కారం మాకుంది, మీరు చెప్పింది మంచి సూచన. అందరికీ నేను అపీల్ చేస్తున్నాను, మంచి బిగినింగ్ కోసం యాకగ్రీవంగా అప్రాప్రియేషన్ బిల్‌ని పాస్ చేద్దామని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. నేను ఒకటి,రెండు మాటలు చెప్పదలుచుకున్నాను. మేము ఎక్కువ అభివృద్ధి చేసామా లేక వారు ఎక్కువ చేశారా అన్న వాదప్రతివాదనలు వద్దు. మిత్రులు దయాకర్ రావు గారు అన్నారు. నేను ఏమి చేసానో తెలుసు, హరీష్‌రావు గారు ఏమి చేశారో ఆయనకు తెలుసు. వాటి జోలికి నేను వెళ్లదలుచుకోలేదు. నూతన సాంప్రదాయాన్ని, సంస్కృతిని సృష్టించుకుంటూ ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. మీరు లెక్కలు చెప్పకపోతే నేను గుర్తుచేసే వాడిని కాను. నేను పుస్తకాలన్నీ బయట పడేసి వచ్చాను. ఈ ప్రభుత్వం పది నెలల కోసం రూ. 48,000 కోట్లు ప్లాన్డ్ బడ్జెట్‌ను ఏర్పాటు చేశారు. 201314 బడ్జెట్‌లో ఉమ్మడి రాష్ట్రంలో, ప్రభుత్వం ఖర్చుపెట్టింది రూ. 42,000 కోట్లు. విడిపోయిన రాష్ట్రమైన తెలంగాణా, పది నెలలకు రూ. 48,000 కోట్లని చెబుతున్నారు. మంచిది, సంతోషిస్తాను, గౌరవిస్తాను, అభినందిస్తాను.

**3.00 ప.** మాకున్న అనుభవాన్ని మేం చెప్పకుండా మీరు చెబుతున్నదంతా విని సంతోషంగా ఉన్నదంటే మాకున్న అనుభవమెందుకు, మా ఆలోచన ఎందుకు? మాకు పరిపాలన సాగించిన అనుభవమున్నప్పటికీ ప్రభుత్వం చెప్పింది విని ఊరుకున్నారని ప్రజలు అనుకుంటే ఎలా? కొత్తగా వచ్చిన శాసనసభ్యులకు కనీసం సూచన కూడా ఇవ్వలేదని అంటే ఎలా? అంతే కాకుండా కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అందరం కలిసి అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచనలో ఉన్నాం. అందువల్ల మేం అభివృద్ధికి ఆటంకం కాదు. మాకు ఈ ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం లేదు. రూ.42,000 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే రూ.48,000/ ఎలా పెడతారు? అసలు నిధులేవి?

రెండవది రూ.6,500/ కోట్లు భూములు విక్రయించడం ద్వారా వస్తాయని చెప్పారు కానీ అవి రావు అని మేం అంటున్నాం. ఒకవేళ మీరు చెప్పినట్లుగా వస్తే మంచిదే. FRBM చట్టం ద్వారా రూ.17,000/ కోట్లు లోటు బడ్జెట్ ఉన్నదన్నారు. 4.79 శాతం అప్పు తెచ్చుకోవాలన్నారు కానీ 3 శాతం మాత్రమే అప్పు తెచ్చుకుంటారు కాబట్టి రూ.6,500/ కోట్లు అంటే మొత్తం రూ.21,000 కోట్లు సెంట్రల్ అసిస్టెన్స్ వస్తుందన్నారు. కానీ గతంలో చూసిన లెక్కల ప్రకారం సుమారు రూ.18,000 కోట్లు కూడా వస్తుందా రాదా అనే అనుమానం ఉన్నది. ఈ ప్లాన్‌లో రూ.48,000 కోట్లలో రూ.28,000 కోట్లు రావడం మహా కష్టం. అంతే కాకుండా రైతులకు కట్టడానికి సరిపడా ఓపెనింగ్ బ్యాలెన్స్ మిగులుతుంది. ఇప్పుడున్న రూ.28,000 కోట్లు కూడా ఖర్చు కావు. చెరువుల పునరుద్ధరణ కార్యక్రమాన్ని ఇప్పుడు మొదలు పెడితే మార్చి నెల వరకు రూ.500 కోట్లు ఖర్చు కావడమే మహాగగనం. కేటాయించిన రూ.2000 కోట్లలో రూ.1500 ఖర్చు కాకుండా మిగిలిపోతాయి.

వచ్చే ఆదాయంలో కూడా ప్లానింగ్ నిధులు ఖర్చు చేయడానికి సమయం లేదు కాబట్టి ఖర్చు కాకుండా మిగిలిన నిధులను మరలా వచ్చే సంవత్సరానికి కలిపితే సరిపోయే అవకాశమున్నదని గుర్తు చేస్తున్నాను. అందువల్ల మరొక్కసారి రాబోయే రెండు నెలల్లో లెక్క చూసుకొని మీరిచ్చిన హామీలన్నింటిని మరొకసారి అధ్యయనం చేసుకొని హామీలను ఏ విధంగా నెరవేరుస్తారని ప్రజలకు చెప్పడానికి అవకాశముంటుంది. ఒకవేళ మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చినట్లైతే మీ ప్రభుత్వాన్ని అభినందించేందుకు రెండు నెలల తరువాత వచ్చే బడ్జెట్ సమావేశాలలో అవకాశముంటుంది. ఏది ఏమైనా వచ్చిన నూతన రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధి జరగాలి. మా యాంగ్జైటీ అంతా కొత్తగా ఏర్పడిన నూతన రాష్ట్రానికి సహకరిస్తూ అభివృద్ధిని సాధ్యమైనంత త్వరగా సాధించడానికి మేం కృతనిశ్చయంతో ఉన్నామనే మా చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి, మాకున్న కన్‌సర్న్‌ను అర్థం చేయడానికి వీలుగా మేం మా పార్టీ తరఫున కొన్ని విషయాల మీద విభేదించినా, మా మిత్రుడు కొన్ని విషయాల గురించి మాట్లాడేటప్పుడు చేసిన సంస్కృతి సరైంది కాదని చెబుతూ ఈ అప్రాప్రియేషన్ బిల్లును వ్యతిరేకించాలని మొదటగా మా పార్టీ పరంగా నిర్ణయం తీసుకున్నా, ఆ తరువాత ప్రభుత్వ విజ్ఞప్తిని మన్నించి, ఈ రాష్ట్రం ఐకమత్యంగా ఉండి అభివృద్ధిని సాధించాలని మేం

సహకరించదల్చుకున్నామని ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. అందువల్ల మేం ఇచ్చిన విప్‌ను పక్కకుబెట్టి ముఖ్యమంత్రి గారి విజ్ఞప్తి మేరకు అప్రాప్రియేషన్ బిల్లును బలపరుస్తున్నాను. అప్రాప్రియేషన్ బిల్లును బలపరిచినంత మాత్రాన నేను లేవనెత్తిన అంశాలు భవిష్యత్‌కు చాలా ఉపయోగకరమైనవని తెలియజేస్తూ మిగతా మిత్రులందరు కూడా వారి అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: దయాకర్‌రావు గారూ.

శ్రీ ఏ. రేవంత్‌రెడ్డి (మైకు లేకుండా ): అధ్యక్షా.....

(అధికారపక్ష సభ్యులు లేచి రేవంత్‌రెడ్డి గారు క్షమాపణ చెప్పిన అనంతరం సభలో మాట్లాడాలని అంతరాయం కల్గించసాగారు)

మిస్టర్ స్పీకర్: రేవంత్‌రెడ్డి గారూ, ఫ్లోర్ లీడర్‌కి మాత్రమే అవకాశమిచ్చాను.

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, నేను ముఖ్యమంత్రి గారిని, మంత్రులను, టి.ఆర్.ఎస్ పార్టీ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను ఇది మంచి సంప్రదాయం కాదు. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. మేం అప్రాప్రియేషన్ బిల్లును వ్యతిరేకించడం లేదు కాబట్టి దయచేసి మా సభ్యుడిని మాట్లాడనివ్వండి.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: దయాకర్ రావు గారూ మీరు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడకపోతే లక్ష్మణ్ గారికి అవకాశమివ్వాల్సి వస్తుంది.

(శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారి నుంచి అంతరాయం )

మిస్టర్ స్పీకర్: కేవలం ఫ్లోర్ లీడర్లకు మాత్రమే అవకాశమిస్తాం. దయచేసి కూర్చోండి.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: దయాకర్‌రావు గారూ! మీరు మాట్లాడతానంటే మీకు అవకాశమిస్తాం.

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ అందరినీ కలుపుకొని పోతామని చెబితే మేం కూడా వారి మాటలను నమ్ముతున్నాం కానీ మరలా అధికారపక్ష పార్టీ సభ్యులు మా పార్టీ సభ్యుడు మాట్లాడేటప్పుడు అడ్డుపడుతున్నారు. దీని గురించి ప్రభుత్వంలో కూడా చాలా విషయాలు చెప్పడం జరిగింది. కానీ నేటి మీద కూడా అనుకున్న రీతిలో ..........

శ్రీ కె. చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, సభలో ఈ విధంగా జరగడం మంచి పద్ధతి కాదు. ఎవరికి కూడా ఈ విధంగా జరగాలని ఇష్టం లేదు. కానీ తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు ఒక దళిత శాసనసభ్యుడిని ఉద్దేశించి బూట్లు నాకు అని అన్నారు, అది అఫీషియల్ రికార్డులలో కూడా ఉన్నది కాబట్టి సంబంధిత సభ్యుడిని అపాలజీ చెప్పాలని అడిగాం. రెండువైపులా సంయమనం ఉండాలి కదా?

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, రేవంత్ రెడ్డి గారు ఏమైనా అనరాని మాటలు అన్నట్లుగా మీ దృష్టికొస్తే మీరు ఎటువంటి నిర్ణయం తీసుకున్నా దానికి మేం కట్టుబడి ఉంటామని చాలా సార్లు చెప్పాం కానీ మీరు ఎప్పుడూ చెప్పలేదు. విత్‌డ్రా చేసుకోవడానికి కూడా మాకెలాంటి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్: దయాకర్‌రావు గారూ రికార్డులో బూట్లు నాకమని ఉన్న మాట వాస్తవం.

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, అందరు ఫ్లోర్ లీడర్లను పిలిచి సంబంధిత సభ్యుడి మీద ఈ రకమైన ఆరోపణ వచ్చింది కాబట్టి ఫలానా నిర్ణయం తీసుకుంటున్నానని చెబితే మేం దానికి కట్టుబడి ఉంటాం.

మిస్టర్ స్పీకర్: దయాకర్‌రావు గారూ, శిక్షించడానికి నేను ఇక్కడ లేను. ఇది సభ్యుల విజ్ఞతకు సంబంధించిన అంశం.

శ్రీ ఇ. దయాకర్‌రావు: అధ్యక్షా, మేం కోరిన విధంగా ముఖ్యమంత్రి గారు కొంత సానుకూలంగా స్పందించారు కానీ కొన్నింటి గురించి సరైన సమాధానాలు చెప్పలేదు. అంగన్‌వాడీ వర్కర్లు, ఐకెపి గ్రూపులు, గృహ నిర్మాణం, రైతుల విషయం వంటివి మాట్లాడేందుకు మా సభ్యుడికి అవకాశమివ్వనందుకు నిరసనగా మేం వాకౌట్ చేస్తున్నాం.

(ఈ దశలో టి.డి.పి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేస్తుండగా అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అని అనసాగారు)

MR.SPEAKER: Please silence. Yes, Laxman Garu.

డా. కె. లక్ష్మణ్: అధ్యక్షా, ఈ అంశం మీద మాట్లాడే ముందు ఇంతకుముందు తోటి సభ్యుని యొక్క ఆవేదన గురించి మాట్లాడాల్సి ఉంది. వాస్తవంగా ముఖ్యమంత్రి గారు చెప్పిన పదాలు ఆ సభ్యుడు మాట్లాడి ఉంటే సభాపతిగా మీరు ఎటువంటి నిర్ణయం తీసుకోవడానికైనా పూర్తి హక్కు ఉన్నది.

3.15 మ.

(అంతరాయం)

తెలంగాణా రాష్ట్ర సాధన విషయంలో అందరం కలిసి పోరాడి సాధించుకున్న రాష్ట్రం. ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు

ప్రస్తావించారు . మా సభ్యులు చెప్పినట్లుగా తెలంగాణా రాష్ట్రసాధన విషయంలో బిజెపి ఎన్నడు కూడా మనో భావాలను ముడి పెట్టకుండా తెలంగాణా కావాలని, సదుద్దేశంతో, ఆ రోజు రాజకీయంగా ఎన్ని అంశాలు తెర మీదికి వచ్చినా, రేపు జరుగబోయే ఎన్నికల్లో 25 ఎంపి సీట్లు ఇస్తామని చెప్పినా విశ్వసనీయతతో తెలంగాణాకు ఏ మేరకు చెప్పామో, దానికి కట్టుబడి వుందో, అధికారం కోసం కాకుండా మేము ఖచ్చితంగా తెలంగాణాకు ఇచ్చిన మాటకు కట్టుబడి వున్నాము. పార్లమెంటులో సమర్థించడం జరిగింది. రాయల తెలంగాణా అంశం తెర మీదికి వచ్చినప్పటికి.....

(అంతరాయం)

రాయల తెలంగాణా అంశం తెరమీదికి వస్తే కూడా, రాజీ పడకుండా, చాలా స్పష్టంగా చెప్పాము. Nothing short of Telangana with Hyderabad and 10 districts. 10 జిల్లాలకు కట్టుబడి వుంది. తెలంగాణా సాధించడం జరిగింది. ఇటువంటి తెలంగాణా అభివృద్ధి కోసం వారు చెప్పినట్లు ప్రపంచం అంతా కొత్తగా ఏర్పాటు అయిన రాష్ట్రం మన వైపు చూస్తున్నది. ఈ రాష్ట్రాన్ని పాలించాలని అవకాశం ప్రజలు ఇచ్చారు . కాబట్టి, ఆ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు, వాగ్దానాలు అమలు జరుగాలని కోరుచున్నాము . ఏమాత్రం కూడా హామీలు, వాగ్దానాలు తప్పు , వెనుకబడాలని, రాజకీయంగా లబ్ది చేకూరాలని, కించిత్తు ఆలోచన మాకు లేదు. మొదటి నుంచి చెప్పుతున్నాము. ఒక నిర్మాణాత్మకమైన, పాత్ర నిర్వహిస్తామని, సభలో సభ్యులు తక్కువ వుండవచ్చు. ప్రజలు మీకు, ఈ ఉద్యమ పార్టీకి స్పష్టముగా తీర్పు ఇచ్చారు. మమ్మల్ని కూడా ప్రజలు గెలిపించారు. సెంటిమెంటుకు భిన్నంగా గెలిచారు, ప్రజలకు సంబంధించిన సమస్యలు లేవనెత్తడానికి మా గొంతుగా మీరు వుండాలని మమ్మల్ని ఇక్కడకు పంపించారు. ఆ రకంగా ప్రభుత్వానికి, ఎప్పటికప్పుడు మా సమ్యలు వినిపించేందుకు దాంట్లో వుండాలని మమ్మల్ని గెలిపించారు. మా పార్టీకి వెన్ను దన్నులు వుంటాయి. రాజీపడే పరిస్థితి లేదు. గౌరవసభ్యులు స్పష్టంగా చెప్పారు . ఈ రోజు ముఖ్యమంత్రిగారు చెప్పిన బంగారు తెలంగాణ, వారు ప్రకటించిన కార్యక్రమాలు అన్ని కూడా ఆచరణలో అమలు కావాలని, దళితులు, రైతులు సమస్యల విషయంలోగాని, విద్యుత్ సంక్షోభం నివారించే విషయంలోగానీ, విద్యార్థుల ఫీజు రియింబర్సుమెంటుగాని, గత ప్రభుత్వాల వారసత్వంగా వచ్చిన అప్పులు తీర్చడానికి , బంగారు తెలంగాణా నిర్మాణం చేసుకున్నప్పటికి చర్యలు సాకారం కావాలని ఆశిస్తున్నాము . పేద ప్రజలకు , పల్లెల్లో, పట్టణాల్లో, టూ బెడ్ రూం ఇళ్లకోసం కళ్లకు వత్తులు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు . ఆసరా, పేరు మీద పెన్షన్ పథకం, కేజి టు పీజి, నిర్బంధ విద్య సాకారం కావాలి. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలు సాగులోకి తేసుకువస్తామని వాగ్దానం చేశారు. SC.ST. BC లకు వారికి రావలసిన వాటాలు సాకారం కావాలి. లోటుపాట్లు, బడ్జెట్‌లో ఉన్నప్పటికి, అంకెల్లో ఆశించినంత ఆదాయం వస్తుందా లేదా? ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా రావలసిన సహాయం సహకారాలను గురించి అడిగి, సాధించుకోవచ్చు. మీరు ఇస్తున్న, వాటర్ గ్రిడ్ ఆత్మస్థైర్యంతో, సాహసంతో, ప్రకటించి, నాలుగు సంవత్సరాలో ప్రతి ఇంటికి రక్షిత నీరు ఇస్తమన్నారు. చేయకపోతే, ఓట్లు అడుగను అన్నారు . మీ సాహసానికి, ఆత్మస్థైర్యానికి అభినంధిస్తున్నాను. ఖచ్చితంగా ఓట్లు అడిగే పరిస్థితి రావాలి. ఈ రోజు మీరు చెప్పినట్లు కొత్త రాష్ట్రం మొదటి బడ్జెట్, ఖచ్చితంగా అందరికి కూడా ఇవన్ని సంకేతాలు ఇవ్వాలి. కాబట్టి, ప్రపంచవ్యాప్తంగా ప్రజలు చాస్తున్నారు . అందుకు అనుగుణంగా బడ్జెట్ ఖరీఫ్ సీజన్‌కు ఆత్మ స్థయిర్యాన్ని కల్పించే విధంగా రూపొందించాలి . లోటుపాట్లను సర్దుబాటు చేసుకుని ముందుకు పోవాలి. బిజెపి ఈ Appropriation Bill ను సమర్థిస్తున్నది. సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Hon'ble Speaker Sir, I had said what I had to, not only on the Appropriation Bill but also when I was speaking on the budget. At that time also, I had made it very clear as to where the finances of the State are standing and how the financial position of the State is there. I have given all the facts and figures and the details. The Hon'ble Chief Minister in his reply had mentioned many things but most of my questions were unanswered. Fine, I would not insist upon the reply. I would only say that



An appeal was made by the Leader of the House asking all the political parties to lend the support for this Appropriation Bill as this is the first budget of the State of Telangana. Let me come on record and say that before the Hon'ble Chief Minister could make the appeal, on behalf of my party, I have come on record and said that with all the criticisms, with all the suggestions, advices and facts and figures, whatever it is, my party will support, if the Division also happens. It is also the responsibility of all of us to give time to the Government,

Every Government should be given ample time to fulfill their promises and to do something. In 5 months time, we cannot expect major changes to happen and as far as Telangana is concerned, the people of Telangana has faced more than 50 years of injustice. So, justice cannot be given in 5 months. We all know this very well and at the same time, I thank the Hon'ble Chief Minister for accepting the demand made by MIM party, on regularization of small and slum development houses and the notarized documents to be made as registered documents. It would be a very historical day, I would say as far as the poor muslims, hindus and Christians of this city are concerned, when the Government would be regularizing this. At the same time, my party has made a request to the Hon'ble Chief Minister to waive the electricity arrears and water bills of the slum people. The Hon'ble Chief Minister has promised when a delegation met with my party President Barrister Assaduddin Owaisi saab, Member of Parliament that he would look into it. So I would like to once again remind the Hon'ble Chief Minister

One more request which I want to make to the Government is, we have many illegal buildings which do not have permission in Hyderabad and if the Government can regularize these unauthorized buildings, by imposing some fine,

They have 7000 sq yards of land. I request that if 1000 or 1500 sq.yards of land is given we can construct an orphanage.

Only one orphanage is there. I hope that the Government would look into this.

About the 10th PRC to be implemented, the report has been sent to the State Government by the Governor.



Our criticism is for a healthy construction. It is not that we are going to criticize for everything and anything. Sir, I thank you very much for this opportunity. I wish the best of luck to the TRS Government to fulfill all the promises made to the people of Telangana.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): అధ్యక్షా, మన బంగారు తెలంగాణా నూతనంగా ఏర్పడింది. నూతన ముఖ్యమంత్రిగారు, నూతన మంత్రులు, నూతన శాసనసభ్యులు , మొట్టమొదటి బడ్జెట్ ప్రవేశపెట్టడం , ఈ శాసనసభలో నేను కూడా శాసనసభ్యుడిగా వుండడం నా అదృష్టం గా భావిస్తున్నాను. ఈరోజు కూడా అనేక సమస్యలు చాలా చక్కగా, గౌరవనీయులు, పెద్దలు ముఖ్యమంత్రిగారు గ్రామీణ ప్రాంతాలలో చూపించిన చొరవకు అభినందిస్తున్నాను. YSR పార్టీ తరపున మేము వారిని అభినందిస్తున్నాను . ఈ Appropriation Bill ను సమర్థిస్తూ , ఒక సూచన చేస్తున్నాను. మేడారం జాతర గిరిజనులకు సంబంధించింది. గిరిజనుల సాంప్రదాయానికి సంబంధించిన జాతర . అలాగే, కొమరం భీమ్ వర్థంతి రోజున సెలవు ప్రకటించాలని కోరుచున్నాను. మా గిరిజనుల జాతిలో చర్చనీయాంశంగా వుంది. ఇది నేను వారికి సూచిస్తూ, నాకు అవకాశం ఇచ్చిన మీకు అందరికి కూడా అభినందిస్తున్నాను.

3.30 మ. శ్రీ సున్నం రాజయ్య: అధ్యక్షా, ఈ రోజు ద్రవ్య వినిమయ బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు వివరణ ఇచ్చారు. మేము అనేక సూచనలు, ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చాం, ప్రభుత్వం వాటన్నింటిని సావధానంగా పరిష్కరించాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా ఐకెపి, ఆశా వర్కర్లకి సంబంధించిన అంశం. ఆశ వర్కర్లు కేంద్రం నుంచి వస్తారు, ఐకెపిలను గత ప్రభుత్వాలు చేశాయి, ఈ రెండింటిని పరిగణలోకి తీసుకోని చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లును సిపిఎమ్ పార్టి సమర్థిస్తుంది.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్షనాయకులు జానారెడ్డి గారికి, బిజెపి నాయకులు లక్ష్మణ్ గారికి, మజ్లిస్ పార్టి శాసన సభ పక్ష నాయకులు అక్బరుద్దీన్ ఓవైసి గారికి, సున్నం రాజయ్య గారికి, తాటి వెంకటేశ్వర్లు గారికి, అందరికి కూడా ధన్యవాదములు. వారందరూ ఏకగ్రీవంగా ఒప్పుకొని బిల్లును పాస్ చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి అమూల్యమైన సూచనలను ఇచ్చారు, వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుంటాం. రాబోవు రోజులలో మనందరం కూడా కలిసి పనిచేసేవాళ్లం, పరస్పరం కలుస్తూనే ఉంటాం, ఎప్పటికప్పుడు ఎక్స్ఛేంజ్ చేసుకుంటు ముందుకుపోదామని వారు నైతికమద్ధతిచ్చినందుకు ధన్యవాదములు. అధ్యక్షా, 2014 తెలంగాణా ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించవల్సిందిగా నేను ప్రతిపాదిస్తున్నాను.

MR. SPEAKER: The question is:

"That the Telangana Appropriation Bill, 2014 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1 – Enacting Formula and Long Title and they are before the House.

The question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1 – Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1 – Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER: The question is:

"That the Telangana Appropriation Bill, 2014 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

SRI K. CHANDRASEKHAR RAO (CHIEF MINISTER): Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2014 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

MR. SPEAKER: The House is adjourned to meet again at 10.00 AM tomorrow.

(The House then adjourned at 3.35 PM to meet again at 10.00 AM on Saturday, the 29th November, 2014.)

* * *

"Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."